UNIVERSAL
LIBRARY
OU_204722
UNIVERSAL
LIBRARY

Sultana Chand Bi

OR

THE LAST DAYS

OF

AHMEDNAGAR

AN HISTORICAL DRAMA

BY

KOLACHELLAM SREENIVASA RAO

Pleader, Bellary.

SECOND EDITION.

PUBLISHED BY

K. SATHRUGHNA RAO

BELLARY.

PRINTED AT THE ANDHRA PRESS, BELLRAY.

1926.

(All rights reserved for Publishing, Translating and Staging.)

[Price Re. 1—0—0.]

శ్రీ

సుల్తానా ఛాందుబీ నాటకము.

ఇది

బళ్ళారిలో వకీలుగానుండి

కీ. శే. బ్రహ్మశ్రీ॥ కోలాచలం శ్రీనివాసరావుగారిచే

రచియింపఁబడినది.

వారి జ్యేష్ఠపుత్రుఁడగు కె. శత్రుఘ్నరావుచేఁ

ప్రకటింపఁబడియె.

రెండవకూర్పు.

బళ్ళారి.

ఆంధ్రముద్రాక్షరశాలయందు

ముద్రితము.

1926.

Registered Copy-Right.

వెల రు. 1—0—0

శ్రీనివాససుకవి జీవిత చరిత్ర.

ఎవ్వానివదన రాజీవరంగస్థలంబున నలువరాణి నిచ్చలును నట్టువలుసలుపుచుండునో! ఎవ్వాఁడు కువ్యాఖ్యావిషమూర్ఛితయగు కాళిదాస కవితాసుకన్యకను దనదు సంజీవినిచేఁ దెప్పిఱిల్లఁజేసి, వెజ్జులమిన్నయని వన్నెకెక్కెనో! ఏమహామహు దివ్యనామామృతమును వీనులారఁ గ్రోలని యక్షరాస్యులొక్కఁడైన నీభువిని గానంబడఁడో! ఏమహితచారిత్రుని యశఃకుసుమంబులధరియించి దివాకరనిశాకరులు పుష్పవంతులను సార్థకనామమును బడసిరో! ఏవిద్వదవతంసుఁడు అనన్యజనసామాన్యమగు మహామహోపాధ్యాయ బిరుదమునకు మార్గదర్శియయ్యెనో! అట్టి పురస్కృత సకలశాస్త్రజలధియగు కోలచల శ్రీమల్లినాథసూరి వంశమున మన శ్రీనివాస కవిముఖ్యమణి విరూపాక్షక్షేత్రమునకు సమీపముననుండు కామలాపురము గ్రామమునఁ గ్రీస్తుశకము 13-3-1854 తేదిలకు సరియగు ప్రమాదీచ సంవత్సర ఫాల్గుణాసిత చతుర్దశినాఁడుద్భవించె. ఇతఁడు బాల్యముననే సంస్కృతభాషను జక్కఁగ నభ్యసించి, పిదప నాంగ్లేయభాషయందసమానవైదుష్యమును గడించి, కొంతకాలము రాజకీయోద్యోగిగనుండి, తర్వాత న్యాయవాదిపరీక్షలయందుత్తీర్ణుఁడై, బళ్ళారిపురవరమున న్యాయవాదిగ వఱలుచుండె. ఇతనికి నొక కూఁతురును నలుగురు కుమారులును గలరు. మఱియు నితఁడు 1917 సం॥ ఏప్రెల్ 7-వ తేది దేహళీపురమున జరిగిన విద్వత్సభయని ప్రసిద్ధిఁగాంచి యాంధ్రసాహిత్యపరిషత్సభ కగ్రాసనాధిపుఁడుగ నియమింపఁబడియుండె. ఇట్టుండ నేతత్కవిచంద్రుఁడు రాజవ్రణపీడితుఁడై యాంధ్రకువలయంబు వసివాడఁ గుకవిచక్రంబు లుల్లసిల్ల 1919 సం॥రం జూ॥ 23-వ తేదియస్తమించె.

ఇట్లువిన్నవించు సుధీజనవిధేయుఁడు.

రావాడ వెంకటరామశాస్త్రి

తెలుఁగు పండితుఁడు,

మునిసిపల్ హైస్కూలు, బళ్ళారి.

నాటకమునందలి పాత్రలు.

స్త్రీలు.

సుల్తానాచాందుబీ - బీజాపూరురాణి

జోరియా - దర్వేషుకూఁతురు

మేరి - ఆల్మేడా చెల్లెలు

భీమక్క - తమలపాకులమ్మునది

లతీఫ - అహ్మద్ బేగు లంజ

పురుషులు.

అబిస్సుఖాన్ - సేనాధిపతి

అహ్మద్ బేగు - జలదుర్గము నబాబు

ఆల్మేడ - పోర్చుగీసు పాదరి

ఇస్మాలుముల్క్ - మంత్రి

ఐక్లాజుఖాన్ - సేనాధిపతి

యాఖూట్ - ఉపసేనాధిపతి

హైయాతుఖాన్ - కొత్వాలు

హమ్మీదుఖాన్ - సేనాధిపతి

రంగానాయక్ - పాళేగాడు

భర్మానాయక - పాళేగాడు

తుల్లునాయక్ - దొంగలదొర

పీనార్ఖు - ముల్ల

రఘునాథ - విప్రవినోది

వెంకోబాపండిత - వ్రాతఁగాడు

మీరుకాశీమల్లి - నవాబు

డాన్ డియాగో - పోర్చుగీసు పాదరి

డానియల్ మిర్జా - అక్బరు కొమారుడు

సుల్తానుబేగు - అహ్మద్ బేగు తండ్రి

ఖాన్ ఖాన్ ఈ మొదలగు ఢిల్లీసేనాధిపతులు.

దొంగలగుంపు, భటులు.

శ్రీ

చాందబీచరిత్రము.

(భామినీరాజ్య నాశనము.)

ప్రథమాంకము.

నాంది. సూత్రధారుఁడు.

శా. శ్రీరాజిల్లఁగ నేసతీమణి ధరిత్రీభారముం దింప నా
ఘోరాజిన్ ఖలకూహకారివితతిన్ గూల్చెన్ మహాధీరయై
వీరావేశముఁ బూని శక్తియని పృథ్వీమాత కొండాడఁగా
నారామామణి నిల్చుఁగాత జనచిత్తాబ్జంబునన్ నిత్యమున్.

కం. ద్వైతాద్వైతవిశిష్టా
ద్వైతాభేదతకు నిక్కువంబగు బ్రహ్మం
బేతలఁపి నైకమత్యత
భూతలవాసులకుఁగలిపి పుణ్యమొసఁగుతన్

సీ. ధీరులై వేదవిచారులై మంగళాకారులైమను పాపదూరులార!
మాన్యులై సౌజన్యధన్యులై సకలమూర్ధన్యులై వెలయు రాజన్యులార!
నిష్ఠులై శీలగరిష్ఠులై సుగుణభూయిష్ఠులై రాజిల్లుశ్రేష్ఠులార!
భద్రులై దానకల్పద్రులై సుగుణసముద్రులై రంజిలు శూద్రులార!
శ్రీగులై సౌఖ్యసంయోగులై సద్యశోభాగులై విలసిల్లు భోగులార!

తే. గీ. నందనందను, నాశ్రితానందు, శ్రితస
నందు, ముచికుందముఖభక్తబృందు, హరి, ము
కుందు, గోవిందు, నందితనందు, స్వాంత
మందునిడి సేమమందుఁడీ యిందునందు.

(అనుచు సభకునమస్కరించి నలుదిక్కులంజూచి.)

ఏమి! నటిరాదయ్యెను? పనిబలమారయఁగాఁబోలు! పనిలేనిపనికిఁ బ్రొద్దుచాల దనుట నిజము. సకాలమునకుఁ బ్రారంభింతుమనిన నేదోయొక యంతరాయమువచ్చును.

(విదూషకుఁడు ప్రవేశించును.)

విదూ:— (సూత్రధారునైగాదిగఁజూచి) అయ్యా! నీవెవఁడవు? ఏవ్యాపారమునకై వచ్చినాఁడవు
ఓడమీదవచ్చితివియా? గుఱ్ఱముపైన వచ్చితివియా?

సూత్ర:— ఏమోయి! పరిచయములేని వానింబలెనడిగెదవు? నీమిత్రుఁడను సూత్రధారుఁడనుగాదా

విదూ:— (మరల నెగాదిగా జూచి) కాదు కాదు. నాముందున్న దుస్తులెచ్చటివి? ఈపువ్వులు ఎచ్చటివి? ఈ వస్త్రములగుడ్డ యెచ్చటిది?

సూత్ర:— మిత్రమా! ఇవియన్నియు నాటక వ్యాపారములకై సంగ్రహించితిని.

విదూ:— (నవ్వుచు) నేను నమ్మను. కష్టపడి ప్రయాసముతో సంపాదించు సొమ్ము వెంబడిచారి వేసుకువేయునా?

సూత్ర.— (కనుసన్న చే) ఏమోయీ! నను దొంగనగ నుంటివా?

విదూ:— ఏమంటివి? "గుమ్మడికాయ దొంగ యనిన భుజము ముట్టికొని చూచికొనెనే" ననుసామెతరీతిగ నీకునీవే దండించుకొనుచున్నావు.

సూత్ర:— నీయర్థమేమి మఱి?

విదూ:— ఏమియులేదు ఇప్పటివారి పద్ధతిరీతిం జూచి కలిగెడు వగపు కొంటిని

సూత్ర.— అట్లుగాంచినను గొప్ప గుణంగనను.

విదూ:— అట్లయిన నాకు తెలియని. "స్వామీ! ముందు ఏవ్యాపారమునకిటు వచ్చితివి?

సూత్ర:— వ్యాపారమేమనుచుంటివా? నాటకముల బ్రదర్శించి నాటక వైభవమును జూపవచ్చితిని.

విదూ:— బూటకము ప్రదర్శించి ఎగనామపు నైపుణ్యముం జూప వచ్చితిననరాదా?

సూత్ర:— ఏమయీ? నాటకమును సేవసిన బూటకమని నీవు పలికెదవు?

విదూ:— నాటకములు బూటకములు కావా? జరిగినవి జరిగినట్లనక ప్రదర్శింతురా?

సూత్ర:— అదటనచిన్న గొంతెత్తిపాపమునకు చేసినను నీతిమాహాత్మ్యములో నాకళంకమడగి పోవును "ఏకోహిదోషోగుణసన్నిపాతే నిమజ్జతి" యను కవిరాజవాక్యంబు వినవా?

విదూ:— విన్నాను. ఆవాక్యము తప్పని స్వానుభవమునఁ గన్నాను.

సూత్ర:— అదియెట్లయా? కవిరాజవాక్యము తప్పగునా?

విదూ:— తప్పు తప్పు. దారిద్ర్యదోషమొకటి యుండినచోఁ గోటిసుగుణములను నాశనము చేయును. ఇది నిజముగదా?

సూత్ర:— నిజమయా? నీమాట నిజము.

విదూ:— నాటకములు సహజచర్యలు గావనునది నిజము. దోషాన్వితములు గాన దూషణీయములు.

సూత్ర:— అటుపలుకకుము. నాటకములు జనులనడవడికలను సంస్కరించును. దేశాభివృద్ధియు సంఘ సంస్కరణమును గోరువారు నాటకములు స్వపక్షపరపక్ష దాక్షిణ్యబుద్ధులుగాక ప్రదర్శించు చుండవలెను. అందునఁగొన్ని నీతియుతమగు ప్రహసనములు ప్రదర్శించినట్లైన నవి చౌడప్పశతకమువలె దుష్టులచర్యలు తిట్టుచు నీతులుబోధించును.

విదూ:— నిజము. అయినను నాటకప్రదర్శనమందుఁ గొన్నిదోషములు సైతమున్నవి.

సూత్ర:— అవి మనము పాటింపఁదగినవి కావు. "ఏకోగుణః ఖలునిహంతి సమస్తదోషాన్" అనునది వినవా? ఆదోషములు దుష్టనైజములు. నాటకములు వదలిన దుష్టులకా నైజస్వభావము నశించి పోవునా? దుష్టులు చెడుదురని సకలసుగుణాలవాలమైన నాటకములను దూషింపనగునా? దుర్వ్యభిచారియగు గొప్పయధికారి యొకప్రహసనమునుగని సంసారియైనది నేఁగన్నులారఁ

చున్నాను. కావున నాటకములన్నియును బూటకములని దూషింపకుము.

విదూ:— ఓహో! జనులకు నీతులుగఱపుటకా నాటకములు? నీపొట్టకూటికే గాదా? ఇప్పుడుగూడ సభాస్తారులందఱు ద్రవ్యమివ్వకనినుఁ జూచివచ్చినారా?

సూత్ర:— (ఇంచుకతెలివంది) విదూషకా! నీపలికిన దారిద్ర్యదోషవాక్యమిదు సార్థకమైనది. మేము ధనికులము గాము. నాటకప్రదర్శనమునకు ద్రవ్యసాహాయ్య మవశ్యము. వారొసఁగిన ద్రవ్యము తోయి నాటకముఁ జూడవచ్చువారలకు కావున యథాశక్తి న్యాయమనుసరించినాఁడను. మంచిది విదూషకా! ఓడ నెవరు వచ్చితివియని యేల ప్రశ్నించితివి?

విదూ:— సముద్రమునతలనుండు విదేశీయులు సమయము సాధించుచున్నారు. నీవను గడియారము జూచికొనుచుఁ గాలముమీఱెనని కలవరించుచుంటివి కాన నేనా ప్రశ్న జేసితిని.

సూత్ర:— గుఱ్ఱమెక్కి వచ్చితివియా యని యేల యడిగితివి?

విదూ:— ఏమియునుగాదు. నిక్కుడువీలు నీవిచ్చిన బొంబాయివలెనే గుఱ్ఱము మున్నది కావున నీ గుఱ్ఱమెక్కి వచ్చితివియా యని యడిగితిని.

సూత్ర:— (విదూషకుని చెంపపైవేయఁబోవును.)

విదూ:— (దూరముననిలిచి) హెచ్చరిక హెచ్చరిక. శిక్షాస్మృతియున్నది దండనాధికారులు చూచుచున్నారు.

(నటి ప్రవేశము)

సూత్ర:— నటీ! కాలము మీఱింపక నీవే కార్యమును చేయవుగదా?

విదూ:— (నటినిఁజూచి) ఏమమ్మా! మీవారిపుడే యోడదిగివచ్చినారు.

నటి:— నాథా! కాలముమీఱించిన తప్పెవరిది? కావలయునన్ని సొమ్ములింటిలోనుంచినఁ బరుల బతిమాలి యెరవడుగను నేఁబోవుచుంటినా?

విదూ:— ఓహో! ఈయమ్మవారివి సైతము యెరవులసొమ్ములేనా? అటులయిన బరువులచేటు.

సూత్ర:— (స్వ॥ గ॥) ప్రశ్నించినట్లెల్ల నాగుట్టుబయల్వెట్టి రట్టుసేయును. తప్పునాపైనుండును. "నాకిబలము నాలుక" గదా? (ప్రకాశముగా.) నటీ! నాటకమునకుపక్రమింతమా?

నటి:— ఏనాటకమునకు?

సూత్ర:— మనము క్రొత్తగనేర్చిన మహారాణి "సుల్తానాచాందుబీ" నాటకమునకు.

విదూ:— ఏమీ! తురకనాటకమా! అందులకే తెల్లగుఱ్ఱమెక్కితిరాయని నేనడిగితిని.

నటి:— నాథా! ఆనాటకము మనపూర్వాచారపరులయెదుటఁ బ్రదర్శింప నేనించుక సందియించుచున్నాను.

సూత్ర:— సందేహమునకు గతమేమి?

నటి:— ఉ. నాయకుఁడెవ్వఁ డీకథకు నాయిక యెవ్వతె యంచు నాటక
న్యాయవిదుల్ విధుల్గనుచు నవ్వుదురంచని భీతిఁజెందెదన్

సూత్ర:— జాయ! భయమ్మదేల? మనశాస్త్రనిబంధన లార్యపాలితం
బై యొసలారుచున్న సమయమ్మున నష్టమ్ములైన ధర్మముల్.

విదూ:— సరి. బ్రదుకుతెల్లవారెను (నటినింజూచి) అమ్మా! ఇపుడు మీవారితీరొకతీరుగనున్నయది. ఇంతకిపుడుదిగినవారు ముందెంతకుదిగుదురో? "తొంటమునిదిరియూసరవెల్లి" యనునది నిజమయ్యె. పూర్వీకుల నిబంధనలు పూర్వపక్షముచేసిరి. మనశాస్త్రములే వీరికివలదట ఇఁక నీదారికి నీవారురారు.

సూత్ర:— ఓరీమూర్ఖా! ఈనారదాంశ యేలపూనితివి? అనునదియొకటైన నష్టమొకటి చేయఁదగునా? "కాలముకొలఁదిమార్పు తాలిమికొలఁదినేర్పు" అనునదియెఱుంగవే? పూర్వముండిన మహనీయులు శాస్త్రకర్తలిపుడుండినఁ గాలానుగుణ్యముగ వారువిధులవశ్యకముగ నేర్పఱచుచుండిరి. మనదురదృష్టమున నట్టివారనేకులికాలంబున లేరైరి. (నటినిఁజూచి) నటీ! అట్టి సందేహము నీకువలదు. మనోజయము మంగళము కావున మనము నాటకమునకుఁ బ్రారంభింతము.

నటి:— అటులైనఁ గర్తవ్యాంశంబిపుడెద్ది?

సూత్ర:— గానయుతమైన ఋతువర్ణన. నటీ! నేఁబోయి రాఁదగినపాత్రలను సిద్ధపఱచుచుండెద. మనవిదూషకుఁడు నీకుసాహాయ్యముగ నిచటనుండును.

నటి:— మంచిసహవాసము కుదిర్చితిరి. "ఇంగలముసంగతి బంగరకువన్నె. మంగలము సంగతి మడుగుకుమసి" యను సామ్యంబయ్యె.

విదూ:— నటీ! అందున నేనెద్ది?

నటి:— స్పష్టమగ్రేభవిష్యతి. నేఁజెప్పనేల?

(సూత్రధారుఁడు నిష్క్రమించును.)

విదూ:— (స్వగ॥) ఇపుడిచట నాథుఁడ నేనైతిని (నటినిఁజూచి) నటీ! ఇటురా. ఏదీనీగానప్రవీణత?

నటి:— మంచిది.

కం. మల్లికలననలు రాజిలె
నల్లన భృంగములు వానినానుచు మదిరం
జిల్లఁగ గానము సేయఁగ
నిల్లాండ్రను వెదక సాగి రిలనువిరాగుల్.

విదూ:— హా! హా! ఎంతటిదీకాలమహిమ! విరాగులుసైతము సరాగులైవనితానురాగము గోరిరికదా? నేనెంతటివాఁడను?

బురుహ త్తము. } కామిని! యీమహిమాస్పదషట్పదగాన నైపుణికిన్ రహిన్
నీ మృదులస్వనగీతముచేరెచు నేరఁదాళఁగనింక నేఁ
గామునిబాఱికిఁ గందెదనేలవె కాఁకియల్పడనీక యో
రామరో! "కంనవశీకురుతేభువిరామ" యన్నుడిచిత్రమే!

మల్లికానుసక్తమైన షట్పదతతిగానంబువిని విరాగులుసంసారులైరన ద్విరేఫగానంబునకుఁ జేరికగ నీకలకంఠరవంబు వినిననాకు మనోధైర్యంబుచెదరెనని పలుకవలయునా! "నారీతినామమంత్రేణ కాష్ఠంనమతినిష్ఠురం" అని యుండెఁదన్నారీసాన్నిధ్యంబు బమ్మకైనను రిమ్మ తెవులుపుట్టింపదా? నామనోతాప మార్ప సరసివగు నీవే నేర్పరివి. హెచ్చులాడఁజాల "నిజముకురుచ బొంకుపాము" గనునదివినవా? కావున నీపసంజేసితి. నీళ్ళముంచెదవో పాలముంచెదవో నీభారము.

నటి:— ఓరీభ్రష్టా! నీనడక "నష్టస్యకాన్యాగతిః" యనులాగున్నది. ఈ దుష్యకుదుర్గరసన్యాయమునువదలి సుఖముగనుండుము. నీసరసనిఁక నేనుండఁజాలదు.

(నిష్క్రమించును.)

విదూష:—అయ్యో! ఇఁకనాగతియేమి? ఎంతవిశ్వాసఘాతకుఁడనైతిని. ఇపుడాలోచించినఁ బ్రయోజనమేమి? "జాతిపడి నేలదూరనేల"? "జానెడు పోనేల మూరెడుతగ్గనేల?" ఏమి సేయుదు? ముందిద్దేశమునకైన నేనున్నదికన్న సూత్రధారుఁడు ననుఁబట్టిచంపును. కావునఁ గాళ్లకుబుద్ధిచెప్పుటయె కార్యంబు. ఇపుడు బీజాపురమువారికి నహమ్మదునగరువారికి యుద్ధము జరుగుచున్నదఁట. వారిలోనొకరివద్దఁజేరెద.

(నిష్క్రమము.)

*

శ్రీ

చాందుబీచరిత్రము.

(ప్రథమాంకము - ప్రథమరంగము.)

బిజాపురము.

సుల్తానాచాందుబీ - యిబ్రహీంఆదిల్షా - హుసేన్నిజాముల్ముల్క్.

అబిస్ఖాన్ - సేనానాయకుడు - ఇనాంఖాన్.

సుల్తానా:—మిత్రులారా! అహమ్మన్నగరు వారికిని మనవారికిని గలవైరము మీకెల్లరకుఁ దెల్లముగదా? వారు నాపుట్టినింటివారైనను నాపైపక్షముంపక తమరాజ్యముపైఁ గలక్రోధాగ్నిని యీ రాజ్యనాశనకారణంబునఁ జల్లార్ప యత్నించుచున్నారు. వేగులవాండ్రు మనదిక్కుకారి వారికిలోనై యహమ్మన్నగరు సేనలు గూర్చి మనతో యుద్ధమొనర్ప సమకట్టి కృష్ణాతీరమునఁ గలపల్లెలు కొల్లలు కొట్టుచున్నవాఁడని నాకుం దెలిపినది. మానవశ్యవర్గమునఁ జేరినజను లీరీతిఁ గష్టపడుట కనులారఁ జూచుచుండుట న్యాయము కాదు. కావునఁ గర్తవ్యంబు మానము విచారింపవలెను.

ఇబ్రహీం:- తల్లీ! రాజగు నేను బాలుఁడనియును రాజ్యమేలు సీవబలవనియును వైరులు తెలిసినారు. వారిగర్వంబెల్ల నిర్మూలంబు గావించినఁ దప్ప వారికిఁ దెలివిరాదు. యుద్ధంబున వారిరూపుమాపి రాజ్యము నిష్కంటకముగ నేలమేని జనులు రాజులమని మమ్మాదరింతురా? ఎవనిపై శత్రువులనిడికొని సుఖముగనుండనగునా? తల్లీ! ఎట్టులనయినను మనసేనతో వైరులఁ దాఁకి యుద్ధమొనర్పవలెనని నాయభిప్రాయంబు.

అబిస్ఖా:—తల్లీ! మనరాజుగారి మాట శూరజనసమ్మతము. కావున యుద్ధమే కర్తవ్యమని నాకుఁ దోఁచెడు.

ఇనాంఖా:—తల్లీ! సందియమేల? ఈ బాలుఁడు వచించినరీతి యుద్ధము కర్తవ్యమని నాయభిప్రాయము. భీకరవైరివారప్రాణసమీరము గ్రోలఁ జూచుమన దాక్షిణాత్యసేనయుండ, నరివీరమదాంధకారపరిహారకభాస్కరులై మనయాబిసీనియన్ సేనలుండ మనకు వచ్చినభయమేమి? జయము మనదనుటకు సందియమేమి.

ఇబ్రహీం:—తల్లీ! ఈతూరియుద్ధమునకు నేనునుంబోయెద. జయమార్జించి తెచ్చెద.

సుల్తానా:—తనయా! నీవింకను బాలుఁడవు. యుద్ధనైపుణ్యముఁగవు. వైరులు తమప్రాణములకు రోసి పైఁ బడుదురు. యుద్ధమున రాజుండినచో వానిని జంపయత్నింతురు. కావున నీవు రణమునకుఁ బోవుట తగదు.

ఇబ్రహీం:—తల్లీ! బాలుఁడగు నేను నిన్నెదిరించి మాటలాడితినని తప్పెన్నకు. యుద్ధమున రాజున్నచోఁ దమరాజు మన్ననఁబడయవలెనని సేనచక్కఁగ యుద్ధమొనర్చును కావున నేను యుద్ధమునకుఁ బోవుటయే మేలు.

ఇమ్నాలు:—తల్లీ! మనరాజుగారిమాట సర్వజనసమ్మతముగ నున్నది. మీ కాబాలునిపైఁ గలయనురాగముచే యుద్ధమున నే యపాయముగలుగునోయని భీతిల్లుచున్నవారు. రాజుయుద్ధమునందారి తేయుట శ్రేయస్కరము కాదా!

సుల్తానా:—[రాజునుంజూచి] అసీలు! నీయిష్టానుసారంబొనర్పుము యుద్ధమున శరీరమెల్లఁ గన్నులుంచుకొని యుండుము. (మంత్రినిఁజూచి) ఇమ్నాలుముల్కు మనసేనను రెండుశాఖలుగ విభజించి దక్కన్ సేనయంతయును రాజుగారివెంటనుండనిమ్ము. అబిసీనియన్ సేనయు రంగానాయకుని భటులును మన అఫిస్సుఖాన్ క్రిందయుండనిమ్ము. ఈ రెండుసేనలు వేఱువేఱు మార్గములుగఁబోయి శత్రురాజులను నిరుపక్కలనుండి ముట్టడించి యుద్ధమొనర్పనిమ్ము. ఆలస్యమునకుఁ గాలంబులేదు. శైశమ్మె సేనసెల్లను యుద్ధమునకుఁ బంపుము.

ఇమ్నాలు:—తల్లీ! మీయాజ్ఞశిరసావహించి యొనర్చెద. అటులైన నేఁటికార్యములింతకు ముగించివెళ్లెదము. కార్యములు మెండుగనున్నవి.

సుల్తానా:—అటులైననిశ్చితము. (నిష్క్రమము.)

ద్వితీయాంకము

బీజాపురము.

ఇమ్నాలుముల్కు [మంత్రి.] ఇల్లాజుఖాన్ [సేనాధిపతి.]

యాకూత్‌ఖాన్ [ఉపసేనాధిపతి.]

ఇమ్నాలుముల్కు స్వగతము }

ఉ. ఎన్ని యుపాయబుద్ధిఁ దెలిసి నింతికిలోఁగుచుండునక్కటా
మన్ననసేయునట్టి యహామన్నగరీశున కేమిదెల్పుదున్
బన్ని నయుక్తులన్నియును బమ్మెరవోయెను పార్చుగీసువా
రున్న తెఱంగుఁజూడ మది యొప్పదు వారిజలంబుఁ గోరఁగన్.

(ఆలోచన నభినయించి) హా! ఏమిసేయుదును? ఆనారి నమలరాని వారికేళమై యున్నయది. నేనెన్ని మాయోపాయములు పన్నినను నాకేయవి యపాయావహములై పరిణమించుచున్నయవి. (ఆలోచించుచుండును.)

ఇల్లాజుఖాన్ ప్రవేశము.

ఇల్లాజు:—[ఇమ్నాలుముల్కుఁజూచి] సఖా! నీముఖభావంబు మనోవ్యాకులతను దీర్ఘాలోచనతయును సూచించుచున్నది. కారణంబేమి?

ఇమ్నా:—మిత్రమా! ప్రబలుఁ డబలాపాలితుఁడగుట పన్నగమునకుఁ బక్షిరాజు దొరకుటకాదే? ఇది యనపేక్షణీయము గదా? మన యుద్యమంబంతయు నదేమోయుక్తమై యూసరక్షేత్రంబున మంచినబీజంబుమాడ్కి ఫలింపకున్నయది. గోవాధీశుల సాహాయ్యంబు గగనారవిందంబయ్యె. పురలవారినివేఁడుట కొఱవినిఁదలఁగోఁకికొన్నట్టుగఁగదా? రెంటఁజెడిన

శేవణరీతి రెండర్థాలా మనము చెతుదుము. ఇది యకర్తవ్యము. చంద్రాగమనంబు చకోరం బాశించి వీక్షించు భంగి మనమాటలునమ్మి యహమనగరాధీశుండు బీజాపూరు రాష్ట్రంబు డనవశ మెపుడగునోయని యెదురుచూచుచున్నవాఁడు. ఆదిచందమామ గుటికలుగ విరమించునేమోయని చింతించెన. మనకు దీర్ఘద్వేషియైన “ అబిస్సీఖాన్ ” తనసేనతో నహిమూషికన్యాయమున జలదుర్గప్రాంతమందుఁ గాచినాఁడఁట. మనపరమమిత్రుఁడు “ అష్మన్ బేగు ” వానిసేనమండి యనేకభటుల విడఁదీయు ప్రయత్నంబున సఫలమనోరథుఁడనైతనని లిఖించెను. అంతటితోఁ గార్యమగునా? ఒకకలతోఁ జెల్లవాఉనా? ఇఁకమన మెవ్విధంబుననైన సమయసందుకట్టు కనిపెట్టి అబిస్సీఖానునుబట్టి తుదిముట్టించినచో మిగత కార్యంబెల్ల మనము తలఁచినట్టుగఁగదా? మిత్రమా! ఇట్టియాలోచనా జలధింబడి మునిఁగి తేలుచున్నాను.

ఇ॥ఖాన్:—మిత్రమా! అబిస్సీఖాన్ పనితుదముట్టింపనెంతటిపని? సివంగిముందట నిట్టియా? ఆ యాలోచనవలదు. డాన్ డియాగో వద్దకుంబోయిన మనయాఖూట్ ఖాన్ రానిమ్ము.

(యాఖూట్ ప్రవేశము)

యాఖూబ్:-మిత్రులారా! వందనంబులు.

ఇ॥ముల్క్:-మిత్రమా! వచ్చితివే? కూర్చుండుము. అలసటఁదీర్చికొనుము. స్వాతివానకుముత్తెపుఁజిప్ప వేచినటుల నీరాకకుమేమెదురు చూచుచుంటిమి.

యాఖూబ్:-సఖా! నిద్రాభోజనాది సుఖదూరులై యహరహమాహవకేళిన్ దుర్గమాటవులంజొచ్చి విష మోపలస్థలంబులం ద్రొక్కి క్రూరారిశరవార ఘోరంబులకుంజిక్కి స్రుక్కక, యుక్కుమీఱి, పరభటుల ప్రాణంబులఁజక్కొరగా మెక్కి నిక్కి మాబోటియుక్కుగుండెయుల కెక్కుడి యలసట?

ఇల్లాజ్:— ఔరా! శూరుల పౌరుషమిటులుండవలదా? మిత్రమా! నీవుపోయినపని యేమయ్యెను? పండా? కాయదా?

యాఖూబ్:-ఫలముఖముగనున్నయది. ఇదిగో డాన్ డియాగోగారిజాబు.

ఇ॥ముల్క్:-(జాబంది చూచుకొనుచుండును.)

ఇల్లాజ్:— నేనునువినియెద. చదువుము.

ఇ॥ముల్క్:-మంచిది చదివెద. (జాబుచదువనారంభించును.)

మిత్రులారా! వందనంబులు. మీయభీష్టంబతిప్రయాసలభ్యంబు. మదీప్సితప్రతిఫలంబున కంగీకరింతురేని మీతలఁచిన కార్యలాభంబంద నేనందియుంబును లేదు. ధార్వాడరాష్ట్రంబు ధారాదత్తముగ నావశపఱచవలెను. నాలుగు లక్షలదీనారములిచ్చుట కొడంబడవలెను. లక్షదీనారము లిప్పుడందింపవలెను. యుద్ధభటుల వ్యయముమీయది. ధనాగార సంపూర్ణాధికారంబు మీరువహించినపుడు మిగత మూఁడులక్షల దీనారములిచ్చుటకుబద్ధులై యుండవలయును. సంగ్రహలేఖయని నందియింపకుఁడి, వివరములు మామిత్రుఁడుదెలుపును.

ముదగల్లు. డాన్ డియాగో.

ఇల్లాజా:— ఏమి! ఏమీ! ఒకటి రెండు పల్లెలుగావు ధార్వాడ రాష్ట్రంబంట! అంతయంత ధనంబు గాదు నాలుగైదు పదివారములంట! పైపెచ్చు భటులవ్యయమంట! ద్రవ్యనష్టము దేశనష్టము. ఔరా! దురాశకు మేరలేదుగదా?

ఇస్మాలు:—(ఆలోచనమగ్నుడయి) మిత్రమా! అనాలోచితాభిప్రాయం బవధీరితంబుగావున నెద్ది యైన జక్కఁగవిచారింపవలెను. రాష్ట్రధనాగారంబు మనవశమైనప్పుడు నాలుగులక్షలదీనారములిచ్చుటహెచ్చా? సమయమునకుఁగాని యర్థము సహస్రముండనీ వ్యర్థముగదా? అహమ్మదనగరుతో బీజాపురము కలసినపుడు ధార్వాడరాష్ట్రంబెంత? గోష్పదముగదా? భటులవ్యయము గణియింపమా ఇఁకలాభము విచారింతము. పాశ్చాత్యభటుఁడొకండు స్వదేశభటసహస్రమునకు భుజబలంబున సమంబని చెప్పనొప్పు. బుద్ధిబలతారతమ్యంబన్ననో హస్తిమశకాంతరంబు. పాశ్చాత్యభటవర్గంబు పరభటవర్గోత్సాహభంగకరంబుగదా? "సర్వై రుపాయైః ఫలమేవ సాధ్యం" అనునది మఱచితివియా? స్వాతంత్ర్యము స్వర్గలోకమనునది యెఱుఁగవా?

ఇల్లాజా:— మిత్రమా! నీసిద్ధాంతంబు దీర్ఘాలోచనాజనితంబుగావున నవశ్యానుసరణీయంబు. ఐనను రహస్యంబు సుల్తానా చాందుబీబికిఁ దెలిసిన నేమోయని సంశయింతును. గోడకుఁజెవులు వాకిలికిఁగన్నులునని పెద్దలు పలుకరా? వీనులలోనిమాట వేయియామడ వినఁబడు నని నుడువరా?

కం. మనరాణి దీని వినినన్
గనలుచుఁగాలాగ్ని మాడ్కిఁ గ్రమ్ముచు మనపై
వినవే యాంగ్లమహీశుం
బన సింహస్వప్నమవ్వ నరికరితతికిన్?

మిత్రమా! మనవార్తయింత వెలువడిన మనగొంతెమ్మకోరికలన్నియును వంతలగునుగదా! ఏకాంతమంతయు లోకాంతమగును.

ఇస్మాలు:—నిజము నిజము. మున్ను కన్నమిన్నగ నామెయందు గౌరవబుద్ధియున్నట్టు నటించి పయోముఖవిషకుంభప్రాయులుగనుండవలెను. మనసేనను రెండు భాగములుగ విభజించి యందొకభాగమునుగొని నేను మనరాజయిన ఇబ్రహాంఆదీలును గలసికొనియెద. రాజాగారివద్ద వక్రవినయములు పచరించి నమ్మిక హెచ్చించి యహమ్మద్నగరాధీశుండెదిరినతఱి నడియుద్ధమున నాసేనతో నతనిం జేరి నట్టేటఁబుట్టి ముంచినరీతి రాజును ఱట్టిదంపెద. మఱియొక భాగపుసేనతో నీవు అలిఖానును జేరి జంబుకన్యాయమున మైత్రింబెంచి తఱివేచి వానిఁ సమయింపుము. పిదప డాండియాగో తెచ్చినభటులను బురస్కరించికొని బీజాపూరు కోటను ముట్టడింతము. లోనున్నజనులకు ధనధాన్యజలంబులందనటు లొనరించినచోఁ క్షుత్పిపాసాయత్తతచే వారు వ్యగ్రముగఁ క్షీణింతురు. కోటకు సురంగముంచి మందునించి కాల్చిన

లోకమునెల్లను మృత్యుదేవతకు నేకాహుతినియ్యెదరు. నిక పూవాడక ధనాధికారంబులు మనకుసమకూరు.

ఇల్లాజ్:— అప్రతిహతముగదా నీమంత్రాలోచన. యుక్తికిశక్తియొగ్గు. సంతసించితి. వైరశుద్ధియెంపరికిం దీపుగాదు? సంతసము పగముబలముగదా?

ఇస్మాయిలు:—మిత్రమా! మనమంత్రాలోచన తెలిసిన శంకాకలంకకలితుండై యహమన్నగరాధీశుండే మియుం దోపకయుంమును ఇప్పుడేవానికి మనయుద్దంతయును దెలిపెద. మనమింక వేయి కాళ్ళకొట్టులబలె నిలిచినచోట నిలువక "యేనకేన" న్యాయమునం గార్యము సాధింపవలెను.

యాఖూబ్:—మిత్రులారా! ధనాధికారార్జనమునకు నిది మంచియెత్తుగడ. అబిస్సుఖానును జంపువఱకు నే నొప్పులో నొప్పవేయను

ఇల్లాజ్:— మిత్రమా! డాక్టరు యగో గారికి బదులువ్రాయుదువుగదా?

ఇస్మాయిలు:—అదినముంగూడినపని, అటులనే ఆస్పిక్ బేగునకు వ్రాయుదును. మనమిపుడు వెళ్లుదము.

౬౦. తలంచినపని తలంచినయటు
ఫలియించినదది భాగ్యఫలమునకేద
యులసౌమ్య! మంకను రాణిగం
దలయెత్తిన నెలంతనడంచి ధన్యుండనగుదుౘ.

(విషగ్రమము.)

శ్రీ

చాందుబీ చరిత్రము

ద్వితీయాంకము - ప్రథమరంగము.

మునగిల్లు.

పాదిరిడాక్డియాగో (స్వగతము)

సీ. అలసుధాంశువిలాస కలితాననవికాస
చంపకసుమనాస చారుహాస
అంచితనిటల భాకుంచితకుంతల
యపరాష్టమీశశాంకాభనిటల
చామీకరోపమ చంచలాసమదేహ
నవకోమల మృణాళనాళబాహ
మదమత్తహంసావమానరంజితయాన
చకితచారుకురంగ శాబనయన

తే. గీ. బాల, శైవాలసమరుచినీలకేశ
జాల, లవలీదళకపోల, లీలనవల
మేలువిలుకాని కేళినిఁ దేలకున్న
నేలనామేను? జాలినేఁజాలఁదాళ.

నాచిత్తము చిత్తజాయత్తమై యమ్మత్తకాశినియగు మేరి యందుహత్తినది ఆబంగరుబొమ్మ నవతారుణ్య లావణ్య శృంగారంబసదృశముగదా? ఆ గాంగేయాంగ భోగాభోగ సంయోగసుఖంబుల ధిక్కరించి యోగినిఁబలె రంగారు చెంగావివలువలన్ధరించి తన శృంగారప్రాయంబు జాబులుమంగలమ్మున వేఁచినరీతి నింగలమ్ము పాలుసేయుచున్నయది. యౌవనవిభవమ్ము వనమ్మునఁ గాచినవెన్నెలంబలె వమ్ముసేయుచున్నయది. అలరులవిలుకాని కఱకుటలుగులఁజిక్కి విరాళినైఁపనోపక యాయరాళకచనుఁగాంచి వాల్యాపుల నేఁ జాపుసన్నలయిన నాచిన్నెలాడి చూడదు. నాయుదంతం బాఘననితంబినికిముఖాముఖిఁ దెలిపెదనన్ననో యాశాతోదరి సోదరుండు సదాదాని నెడఁబాయకుండు. ఏమిసేయనగును?

(ఆలోచననభినయించి.)

క. సరి సరి కర్తవ్యంబిది
దరిఁగంటిని వరదఁబోవుదారిని నిఁకఁ బా
దరిసోదరునింబంపెద
సరసిజముఖి నెట్లులనైన సాధింతువెసన్.

గోవాయధికారులనేకులు నామాయావాగురకుఁ జిక్కినవారుకారా? ఇష్టార్థసిద్ధికి నసత్యంబు వచింపనివారెవరు? సోదరునియెడ భాటున నాజడజాక్షి నాకొడఁబడదేని జడుపేల ? బలాత్కారమున్నదిగదా? నావిలాసినిజాబిప్పుడే వ్రాసెద.

(జాబువ్రాసి చదువును)

భాగ్యవరులారా !

తమయానతి శిరసావహించి మనజాతిమతముఖ్యాధికారతఁబూని యాఱునెలలయ్యెనుగదా ? ఇచ్చటియధికారి యుచితానుచిత జ్ఞానవిహీనుఁడై గౌరవాగౌరవములపై దృష్టియుంపక స్వేచ్ఛానువృత్తి ననుసరించియున్నవాఁడు. వానిచర్య మనమతగౌరవ విపర్యయముగ నున్నయది. పారసీకులు పాఱులు వానిపరమమిత్రులు. మనమూలపురుషులచే విదేశములందుఁ జిరకాలాని ప్రయాసస్థాపితములగు పీఠములకు నమాన్యతయు, మతమునకుఁ గళంకంబునుఁ దెచ్చుటకు గట్టిదుష్టుఁడొక్కఁడుండినంజాలు. వానిసోదరి పాదరిగనటించినను, జారత్వకులం జేరి పెఱదారిపట్టినదను గాలివార్తగొన్నాఁడను. నిజమునిలుకడమీదనెఱుంగనగు. ఇట్టిమిథ్యనని యిప్పుడునిర్ధారించుటకుఁ గారణంబు లేవు. అందముపసింపకుఁ గారణంబునురీతి నుండిన నుండ నగును. ప్రస్తుతమీయాత్మోడాను గోవాకురప్పించికొని విచారణాధ్యక్షులయెదుట వీని నుంచినచోఁ దగినసాక్ష్యము సిద్ధముగనుండును. మేరియా విషయమిఁకఁ గొన్నిదినంబులు దూచి వ్రాసికొనియెద.

తమవిధేయుఁడు

ముదగల్లు. డాక్ డియాగో.

(మరలనాలోచించి) ఇందేదోషమ్మునులేదు. ఇదితరంబెనధికంబు సందేహాస్పదంబు. (జాబుమడచి) ఇఁక బీజాపూరు విషయమాలోచించెద. ఇన్నాళులుములుకు నాయిష్టార్థంబు నెఱవేర్పసిద్ధపడెను. ప్రస్తుతస్థితిగతులు దూచిన బీజాపూరు నశించునని తోఁచెడు. కాకతాళీయన్యాయముగ నా సాహాయ్యమువలనఁదన్నాశము సిద్ధించినచో ధార్వాడరాష్ట్రంబు నకు నేనురాజానగుదు. గోవాకారాధికారి మద్బంధువుగదా? వానిచేఁజెఱనుండు మద్దేశీయులనుగొందఱిని విడిపించి వారింగూడి నామిత్రులకు సాహాయ్యపడెద. సాహసముచేసెద నిప్పుడీ జాబునంపెద.

(నిష్క్రమము.)

ద్వి తీ య రం గ ము.

ముదగల్లు పాదరీలగుడి.

ఆల్మేడా (పాదరి). మేరి (ఆల్మేడా చెల్లెలు) డాక్ డియాగో (పాదరి)
టీకు—బాలికలు—సేవకులు—భటుఁడు.

ఆల్మేడా:—(పీఠముననిలిచి)

ఆ. వె. తెలివితేటలుండి తెలియఁజాలరు భూరి
మాయయనెడిపొరను మాయఁబడుచు

దేవ! నీదుదివ్య భావంబు నెఱుఁగరు
కానఁ బ్రోవుమయ్య జ్ఞానమొసఁగి.

భ్రాతృవరులారా! అజ్ఞానాంధకారమునంబడి దారితప్పి యంధులంబలెఁ దిరుగు శరీరధారులకు జ్ఞానంబను జగద్దేదీప్యమానంబగు దీపంబుఁజూపి పాపాత్ములనుమరక్షించెనుగదా యాగరిష్ఠదైవంబు. కలుషాంబునిధినిమగ్నులైన యీభూలోకజనాళిఁ దెప్పయై వారిముప్పుఁదప్పించిన పరమపురుషుం డాగరిష్ఠదైవంబుగదా? ఈసృష్టిలో విశిష్టజనులు దుష్టచేష్టాప్రవిష్టులై జరామయాదికష్టములచే నికృష్టులైయుండ నట్టివారికి సర్వోత్కృష్ట పదవినిచ్చుటకైయిష్టమిత్రునింబలె జన్మించి వారికష్టములఁదొలఁగించి ముక్తిమార్గ ప్రవిష్టులంజేసెను గదా యాగరిష్ఠదైవంబు? ఇట్టిదైవంబును శేలుంబవట్లు నయవినయభయభక్తుల భజించుట కన్న నితరంబేమున్నది?

(అనుచు నిమీలితనేత్రుఁడై నిలిచియుండును.)

(భటుఁడొకఁడు ప్రవేశించి యొకజాబు డా॥ డియాగోకిచ్చును.)

డా॥ డి॥:—(జాబునందిచదివి తలయూఁచి విషాదమభినయించి ఆల్మేడానుజూచి) సోదరా! దైవగతి విచిత్రము. తగ్గుముగ్గు లేరికిఁదప్పవు. తానొకటితలఁచిన దైవమొకటితలఁచుననునది నిజమయ్యె! అకటా! వాతాంబువర్ణాశనులంబోలు పునీతులకేనా యిట్టికష్టంబులు?

ఆల్మేడ:— భ్రాతృవరా! ఏమియీవ్యసనము? ఆజాబునందు విషాదోదంతంబెద్దియైన నున్నదియా?

డా॥ డి॥:—మిత్రమా! ఉన్నది. ఈపాపినినేనే యవ్వార్తనీకుం దెలుపునది విధాయకముగనున్నది. నీయుపన్యాసంబిఁక నుపసంహరింపుము. "నచదైవాత్పరంబలం" అనునదినీ వెఱుఁగని దియా? రానున్నది రాకనిలుచునా?

ఆల్మేడా:—సోదరా! సందేహవార్ధిలో నన్నుఁద్రోయకు. అంతటివిచారకరమైనవార్తయేమి?

డా॥ డి॥:—(స్వగ॥ తెలిపెదను యత్నములేదు) సోదరా! నిన్నీయధికారమునుండి పైయధికారులు తప్పించినారు.

ఆల్మేడ:— నాయం దేనిందనారోపించినారు?

డా॥ డి॥:—మిత్రమా! వివరములధికారులు వ్రాయమరా? జాబందిన తక్షణముననే నిన్నుగోవాకుఁ బంపునటుల వారియాజ్ఞ.

గీ. లెమ్ము లెమ్ము పొమ్ము వమ్ముగాదిది సమ్మ
తమ్ముగాదు; నీవు తడసితేని
యమ్మహాధికారు లతిక్రూరులగువారు
రమ్ముపయనమగుచుఁ బొమ్ము మిత్ర!

మిత్రమా! అధికారులెంతటి దయాళువులో నీకుఁదెలియునుగదా?

ఆల్మేద:— (స్వగతము) దైవసంకల్పమిది. కానికాలంబున నందఱుగాలివాతే! అధికారులంతటి క్రూరులైన నేనేమిసేయఁగలను ? మంచిది. నిష్క్రమణమునకు నిందలభయమా ? (డాక్‌డియాగోనుఁజూచి) ఈమహాధికారముద్ర నిదిగో కొనుము. (అనుచుముద్రనిచ్చును.) మిత్రమా! ఈదినమున నేప్రయాణమగుటసాధ్యమా? లేచికి లేదినదే ప్రయాణమనియున్నది గాని మానవునకు నదిశక్యమా ?

డాక్‌డి॥:— అధికారులు గడిగడియ యెన్నుచుందురు. ఆతప్పుపోయి యీతప్పుపైఁగప్పినముప్పగు. (మేరియానుజూచి) మేరీ! ఆయాధికారులకేల నీపైనింతక్రౌర్యము ? హా! అయో! ఈప్రకారంబుమీఁకి నీవుపోఁజనదని నిర్బంధించినారు. ఆకటా! ఎంతటికాఠిన్యమిది ? ఉండనిమ్ము అంతటి కరుణావిహీనుఁడనా నేను? వలయునపుడు నాయనుమతిఁ బొందుము. వెలివెడలుటకు నేసమ్మతించెద. అధికారులు నను దండింపనిమ్ము.

మేరి:— సోదరా! ఇదినీయనుగ్రహమని యెంచెద.

డాక్‌డి॥:— (ఆల్మేడానుఁ జూచి) సోదరా! నీవుసైతమ్మెప్పయనమ్మగమ్ము (మిగతవారినందఱినిఁ జూచి) భక్తులారా ! ప్రొద్దైనది. మీమీమందిరములకువెళ్ళుఁడు. నేనును నాకార్యనిర్వాహక స్థానమునకువెళ్ళెదను.

(ఆల్మేడా మేరీతప్ప మిగతవారు నిష్క్రమింతురు)

మేరియా:—

శా. అన్నా! నిన్నెడఁబాసియుండఁగలనే? యాపన్ను నన్నున్ నీ
వెన్నండేనివియోగవార్ధినిఁ బడన్ వేయన్నలావంచు నే
నెన్నంగాదె! దురాత్ముఁడాఖలుఁడు నన్నేకాలమున్గాంచిక
న్నన్నల్పేయుచునుండుఁగాదె! యిఁక నేకన్నీరుగారించునో!

(కన్నీరుఁగార్చును.)

అన్నా! గోపుచ్ఛన్యాయమునఁ జన్ననాఁటినుండి యెన్నఁడునిన్నెడఁబాయని నాకీనాఁడీయెడఁబాటు కలిగెనే? ఏమిసేయుదు? నేనొంటరిగనెటులుందును ? ఈడాక్‌డియాగో యెపుడును ఘూకాక్షీన్యాయమునఁ గీడుచూపునన్నుఁ జూచుచుండును. నీ ప్రాపున నాకేయాపదరాదను మోదమునమంటిని. నాముదంబునకుం దుదికలిగె.

ఆల్మేద:— చెల్లెలా! బాష్పములురాల్పకు. వచ్చినకర్మము వలదనినఁబోవునా? పయనమునిలుపనగునా? ఆజ్ఞోల్లంఘన చేయఁదగునా? సోదరీ! మేరీ! నామారుగ నినుఁ గాపాడుచుండునటు మన టీహూగారిని యడిగికొనియెద. వలదీదుఃఖము. వలదు. ఇప్పుడేనేఁబోయి టీహూను బిలిచికొనివచ్చెద.

(ఆల్మేడా నిష్క్రమము.)

మేరి:— హా! చింతటింబుధిలో మునిఁగితిని? నాపాలిటితల్లి వర్జిన్ మేరి నాపైదయతప్పెను తల్లీ! వర్జిన్ మేరీ!

ఉ. నిన్ను వలంచి నిందుముఖి నీపదపద్మములన్ భజింతునో
యన్నులమిన్న! నీవిటుల నాదరతన్ ననుఁ జూచెదేల? నా
కెన్నఁడు నెట్టికష్టమున నేయడఁ బాటును గాని లేని నా
యన్నకు నిట్టిఖిన్నతను నంవహిలంగను జేయనేలొకో!

హా! మాతా? వీనాపనదీక్షఁ బూనిన దేవివి నీవు గాదా? ననుఁ బ్రోవ దిక్కీవుగాక మఱెవు

డాII డి:--(మఱుఁగున దాఁగికొని) స్వగతము.

ఔరా! దీనియంగసౌందర్యంబు త్రిలోకమోహనకరంబు. గానవిజ్ఞానంబన్ననో యనూనంబు. ఈ త్రిలోకమోహిని సరసముండు తఱి సూనశరుని కేళినిఁ గూడక మానినమానవుని జన్మంబు హేయంబు. విటదృష్టికంటకముగదా యీవధూటి చూపు. (ముందువచ్చి మరల వెనుకకుం బోయి యించుక యాలోచన నభినయించి) మతాచార్యుండనైననేమి? విషయాధీనుఁడను గానా? ఆ వారిజాక్షి హృదయం బెవరెఱుఁగుదురు? అతరుణి ననుఁ గరుణించెనేని నీధరణిని నాకంటె ధన్యుఁ డితరుఁ డెవఁడు? కావున ప్రారంభమున దియ్యనినెయ్యంపుఁ బలుకుల నయ్యువిదనియ్యకొలిపి ప్రద్యుమ్నక్రీడకుం బ్రార్థించెద. ఆదరింపదేని సోదరుని నధికారులచేఁ జంపించెదనని వాలివాఁడితనంబుఁ జూపి భీతిఁ గల్పించెద. అదియును ఫలింపదేని బలవంతమ్మున్నదికదా? వెలివెట్టెదేని ద్వేషకారణము నారక్షణగనుండును. ఈ లేనిపోని యాలోచనలిపుడేల? హృదయమా! బెదరకుము. ఈదినంబుననే నిన్నానందవార్ధిం దేల్చెద.

ఉ. సుందరి మేరినింగనుచుఁ జొక్కెడు మానసమా! మఱుందు నిన్
జిందరవందరన్ బఱపి చేయువికారము సైఁచి ధైర్యమున్
బొందుము, యిప్పుడేను జని పొంకపుమాటల బోటిఁ గూడి యా
నందరసాబ్ధిఁ దేల్తునిఁక నమ్ముమ నానుడి పోడిమిన్గదన్.

(మేరి సరసకుం బోవును. మేరి వడఁకుచు లేచినిల్చును.)

మేరీ! లేవనేల? భీతిలనేల? నేనన్యుఁడనా? కూర్చుండుము. నేఁడుగదా నా వీనుల తనివిదీఱ నీ యసమానగానంబు వింటిని.

మేరి:— సోదరా! నీకు నాయందుఁ గల ప్రేమాతిశయంబట్టిది కాని నిజముగ గానమునందు నేనంతటి నేర్పరిని గాను.

డాIIడి:— (అII గII మోహాతిశయంబనిన బాగుగనుండెను.) (ప్రకాశముగ) మేరీ! నీపైనాకుంగల ప్రేమాతిశయంబునకుం గారణంబు నీసౌందర్య గుణాతిశయంబు.

మేరి:— సోదరా! నా సౌందర్యంబననెంత? నా గుణగణంబుననెంత? సర్వంబునకు వర్జిష మేరికదా కారణంబు? అన్నా! గోహాయధికారులు మత్సోదరునిఁ బనినుండి తప్పించిరేల? ప్రాణంబున్ మరలివచ్చునుగదా?

డా॥డి:— మేరీ! నీయన్ననిరపరాధియని మృత్యువుబారినుండి తప్పించికొనివచ్చుభారంబు నీపైనున్నది.

మేరి:— అన్నా! అదియెటుల?

డా॥డి:— అడుగనేల? అదికరతలామలకముగనున్నది.

మేరి:— (స్వగతము॥ ఇదియేమోదురాలోచన.) (ప్రకాశముగ) అన్నా! నీమాట లనర్థములుగనున్నవి.

డా॥డి॥:—అనర్థకములుగావు. సార్థకములే.

మేరి:— ఏలాగు?

డా॥డి॥:--(నగుచు) లలనా! లావణ్యతారుణ్య శ్రీసహితవు నీవుగావా?

మేరి:— ఉండనగు. దానికేమి?

డా॥డి॥:-- యౌవనధనసంపన్నుఁడను నేఁగానా?

మేరి:— (తలయూఁచి) అయిననేమి?

డా॥డి॥:—సుందరీ! మరల విచ్చి చెప్పవలెనా? నీకుఁదెలియదా? మాయిరువురకు శరీరసంబంధంబు గలిగినచోఁగుందనంబు బంగరునందుఁ బొందించిన యందమగునుగదా? చంద్రచంద్రికాన్యాయమున నుండనగుఁగదా! కన్నులున్నపుడేకాటుక, జవ్వనమపుడే సుఖము.

మేరి:— అన్నా! ఏమిమాటలివి? సర్వసంగపరిత్యాగినై దైవసేవక దీక్షవహించిన యాచార్యురాలను నేనుగానా?

డా॥డి॥:—(నగుచు) నేనునట్టి యాచార్యుఁడన. కావుననే సంబంధము చక్కఁగఁగుదురును.

మేరి:— (కినుకతో) అన్నా! నన్నంతచులకనఁజూడకు. ఇట్టిమాటలాడకు.

డా॥డి॥:—అలికులవేణీ! అలుకవలదు. ఆలోచనలేక పలుకవలదు.

డా॥డి॥:-సీ. అలరులవిలుకాని చిలుకులకునుజిక్కి—
వెలఁది నీకలయిక వలచినాఁడ

మేరి:- యమదమాదులమించు విమలాత్ముఁడవునీవు
సుమనాశుగాళికి స్రుక్కనగునె?

డా॥డి॥:- తరమటే తరుణి! యీతనుతాపమోర్వఁగ?
శరణనువాఁడను కరుణఁగనుమ!

మేరి:- వలదురా యీకోలఁదలపకురాయన్న!
కలకాలమిలుఁగాల్చు కలుషమిదిర

డా॥డి॥:- తాళఁజాలనుబాల! జాలమేలోకోచాల!
లాలింపవేనను లోలనేత్ర!

మేరి:- సరసముగాదిది సరసకురాకురా దురితాత్మ!
యణుగుమా దూరమనుచు

డా ॥డి॥:- వాదములను బెంచి కాదనఁబోదునే!
యాదవ్రతను తాపమానరిచంప

మేరి:- అసగతమతి! యిది యసమతియగును గాం
యసలంపమ్ములనాడ నఘముగనవ

డా ॥డి॥:-గీ. బాల! నీకేల? వదలుమా గోలతనము

మేరి:— కూళ! నీకేల? యీలీల నాలితనము

డా॥ డి॥:--- లోలలోచన! యాలములేల చాలు?

మేరి:— మేల? యోఖల! కలుషాలవాల మిదిప.

డా ॥డి॥:—మత్తేభయానా! ఇట్టిమాటలఁ బ్రయోజనమ్ములేదు. ఇది సుఖానుభవసమయము. నీజవ్వనమట చంద్రికాన్యాయమనుటఁగనుట నాబోటి యావనాఢ్యునకు సంకటకరము.

మేరి:— సోదరా! మతాచారగతులను మతకరించి యిట్టివెతల సుగములఁగోరుటతగునా?

డా ॥డి॥:-- సుందరీ! సతతము నీసంగతియె నాగతియని మతిఁబూనిననాకు మతమేల? మాన్యతయేల? వేదండయానా! ఎందఱు మతాచార్యులు పరిసిజాత్ములతో సంబంధముగల్పించికొని పదేశములందు వేదాంతోపదేశకులుగ సంచరింపరు? జనసామాన్యమునకు వేదాంతోపదేశకుఁడగువాఁడు తనవలచినవనితకుఁ గామశాస్త్రోపదేశకుఁడు గాఁగూడదను విధియున్నదియా?

మేరి:— ఓరీదురాత్మా! నీమతము "భ్రష్టస్యకావాగతి" యనువానిమతమనుసరించినది. ఇదియధర్మము. "ధర్మహీనేకుతస్సుఖం" యనునదివినవా?

డా ॥డి॥:-- సుందరీ! మేరమీఱు మారుసుఖంబులు చూఱుఁగొనుతఱి నీవిపరీతపరిభాషలేల?

మేరి:— మానవాధమా!

కం. మానావమానములఁగతి
కానక కామాంధ! నీవు కరిసామ్యుఁడవై
స్నానముచేసియు దూళిఁ
మేనెల్లనుజల్లికొనుచు మెలఁగుటమేలా?

దురాత్మా! స్మరాపస్మారుండవై విహితావిహితములు వివేచింపక చిరకాలమాచరితంబగు మతనిబంధనల మతకరించు నీమాయలుమానుము. ధీరత్వమూనుము. "పేరుగొప్ప ఊరుదిబ్బ" యను లోకోక్తికిలక్ష్యభూతుఁడవు కావలదు. కడవపాలును విషకణమొకటి చెఱచినట్లు కడలేనికీర్తికిఁగళంకము తేకు. మతాచార్యుఁడవని పేరునొంది. యావిగతవివేకాచార్యుండవను కుందునఁగుందవలదు. నీరీతి "చేసేదిశివపూజ దూరేదిదొమ్మరగుడిసె" యనువానిరీతి ననుసరించినది. ఇఁక నీమశ్శీలతాశ్లీల వాక్యంబులువలదు.

డా ॥డి॥:-- వేదండయానా! వేదాంతహితబోధనలకిది వేళకాదు. నీమధురవచనములే ప్రమాణములు

లగ్నోన్నతేని «ఊర్ధ్వము ప్రాణము ఆచార్యాధీన» మను నానుడి కేల ప్రాశస్త్యంబు గలుగరాదు? కలిగెనేని నీయూర్ధ్వప్రాణంబులు మదధీనంబులు గదా? మదగజయానా! మమ్మునిరోధుటు పదును ములుకులచే నానుదికుమనుచెదరెను. జాగు సైపఁజాల.

మేరి:— ఓరీ కష్టాత్మా! నీయుచ్ఛృంఖల వాక్యంబు వినఁజాల. నీచర్య «నభూతో నభవిష్యతి» యనునటులైనది. పంచశరుభూతావేశత నీవు ప్రపంచమే మఱచితివి. ఛీ! మలినాశయా! ఇందుండి వెడలుము.

డా॥డి॥:—కం. లాలనగను వాక్సాలము
హాలాహలలీల నీకు నగునెటులుచె?

మేరి:— ఛీ! కాలానలమున్ బాలిక!
మేలగునే గ్రోల? నేల మేలములింకన్?

డా॥డి॥:--లలనాలలామా! లాలనవచనజాలంబు నీకు రుచింపదు. ఇఁకవాలాయమ మేపని. (అనుచు సమీపించును.)

మేరి:—కం. మేలా యీవాలాయము?
కూలా! యింపగునె కాలకూటము గ్రోలన్?

డా॥డి॥:— బాలా! బలవంతమ్మునఁ
గోలని నినుఁగూడి మరునిగీటడఁగింతున్.

(అనుచు సరసకుఁజని కేల్పట్టియీడ్చును)

మేరి:— హా! పాతకా! దురాత్మా! నన్నంటకు. అకటకటా! (యఱచి నేలపైమూర్ఛిల్లును).
(దూరంబున గోడమఱుఁగున నిద్రించు సేవకుఁడు లేచి యటునిటులుఁగని)

సేవకుఁడు:-[స్వగతము] ఏమియిది నాతల్లి మేరీధ్వనిగనున్నది? ... ...
తల్లీ! మేరీ! ఎచటనున్నావు? ఏలయఱచితివి? [అనుచు సమీపించును]

డా॥డి॥:--[స్వగ॥] ఈశనైశ్వరుఁడు సుఖకంటకుఁడుగా నెచటనుండి వచ్చెను? (అనుచుఁ బరుగిడును)

[ఆల్మేడా టీకూల ప్రవేశము]

ఆల్మేడ:—[నేలఁబడిన చెల్లెలినిఁజూచి సేవకునిపైఁ గనులెఱ్ఱచేసికొని.] ఓరీ! నాచెల్లెలేలయఱచి నేల వ్రాలినది? చెప్పెదవా? నిను శిక్షింతునా?

సేవకుఁడు:-[వడఁకుచు] తండ్రీ! కారణము నాకును దెలియదు. మఱుఁగున మైమఱచి నిద్రించియుంటిని. ఈతల్లియఱచెను. ఆధ్వనిని నేవచ్చునంతలో మీరునువచ్చితిరి. ఇచటమఱెవరును లేరు.

ఆల్మేడా:-[చింతించి మేరికిగాలి విసరుచుండును. మేరీ లేచి తనసోదరునిఁజూచి కన్నీరుఁగార్చును]
మేరీ! కన్నీరుగార్చెదవేల? నేలపైవ్రాలితివేల?

మేరి:—అన్నా! నాపాలిదైవంబుటలె సాక్షాత్కరించితివి. హా!

కం. హతభాగ్యను మననేలా?
క్షితికిఁ బరువుగను వలదు జీవమిఁకను; దు
ర్గతికిని నను గురిఁ జేసిన
మతిహీనుని మొగముఁ జూడ మానితమగునే?

ఆల్మేడ:— సోదరీ! ఏలయీవిచారము?

మ. విపరీతంబగు నీవిచారకరమౌ వృత్తాంతమేమమ్మ? నీ
కృప నాపైఁ గలదేనిఁ జెప్పవుగదా? కీడేమియుం లేదుగా?
యిపుడీమిత్రునిఁ దోడి తెచ్చుటకు నే నేగన్ నిరీక్షించి యే
యుపచారంబొనరించె నీకితఁడాహా! యింతగాఁ జెల్గెలా!

మేరి:— సోదరా! నాదురదృష్టమునకు నీవు పరితపింపవలదు. ఆ పంచమాధముండు, ఆయవాచ్యుండు, ఆపాపి డాన్ డియాగో యుచితానుచితంబులెఱుంగక కేలుడంబులాడి "కామాతురాణాం న భయం న లజ్జా" యనురీతి నటించి కల్లుద్రాగిన కపిబలె, కళ్లెములేని గుఱ్ఱము బలె, విడిబడి నామానభంగమొనర్ప సమకట్టెను. ఆఖలుఁడు నాకేలంటినవెంటనే గోవ్యాఘ్రన్యాయమురీతిఁ, గటికచేతిగొఱ్ఱెయుబలె, యూపగతపశువుభంగిఁ గడగడవడఁకి సోలి నేలవ్రాలితి.

ఆల్మేడ:— హా! హా! హతకా! దురాత్మా! హంతవ్యుఁడవు నీవు. ఈదినంబున నా చే నీవు హతుఁడవు. మానబలికి రక్తబలి [అనుచుఁ డీకూ చేతనున్న దుడ్డుకఱ్ఱ గుంజుకొని వెళ్లును]

మేరి:— ప్రియసోదరా! శాంతము. శాంతము కోపము పాపమూలము. [టీకూనుఁ జూచి] అన్నా! నాయన్న వలదన్నను వెళ్లెను. కుటిలత్వము గూడుగఁ గుడుచు నాదురాత్ముఁడు డాన్ డియాగో మఱియేవిపద్ధినిమము ముంప నెనరుపెట్టునో? అయ్యో! నాసోదరునెటులైన నూఱడించి యిటుపిలిచికొనిరమ్ము.

టీకూ:— తల్లీ! భీతిలవలదు. నీయన్నకుఁ దోడుగ నేవెళ్ళెద.

[నిష్క్రమము.]

(ఆల్మేడా, టీకూ మరలప్రవేశింతురు.)

ఆల్మేడ:—(హా! హా! యని యసురువిడుచుచుఁ గఱ్ఱపారవైచి) హా! హా! ఆకులనావకుఁడు దొరకఁ డయ్యెనే? వానిప్రాణానిలంబు గ్రోలునంతవఱకు దవదావంబు బలె దందహ్యమానమగు నాదేహంబున నూఱట కలుగదు. ఏమిసేయుదు?

మేరి:— సోదరా! ఆగ్రహవశుఁడవుగా నేల? ఇందుకనెమ్మదించి యాలోచింపుము. ఖలునకు నిలువెల్ల విషముగదా? కల్లకానిసొమ్ముకదా? కల్లవసిఁడికీర్తిఁ గాంతులు మెందుగావా? తనినుండి తప్పించిన కోపమునఁ దన్నుఁ జంపవచ్చెనని యధికారులకుఁ దెలిపిన మనగతియేమి? అధికారులో రొమ్ద్దీనై నన్ఁ గొట్టంబునఁ గట్టు మనువారు, మనమా విధిహతులము. ఇదియాలోచింప వలదా? అకటకటా! "ఇనుమునుఁ గూర్చి యగ్గికి సమ్మెటపెట్టు" యనురీతి నానుండి కదా

నీకిన్నికష్టంబులు? వేదనకులోఁబడనేని నినుఁజంపించెదనని యాక్రూరుఁడాడెను. అంతటికి నోపినవాఁడే యాకతీనుఁడు. ఖలులకు వివేకము గలుగునా?

ఆల్మేడ:—చెల్లెలా! అటులైనఁ బ్రపంచమే మునిఁగిపోవును " నిజము నీటిలో మునుఁగదు. నిప్పునఁగరగదు " అనునది వినవా? వానిమాటయ వేదవాక్యమా? వానినోసటనే ప్రొద్దుపుట్టెనా?

మేరి:— అన్నా! అనుభవరహితునివలె మాటలాడెదవుగదా? విచారణాధికారి పక్షపాతమూనెనేనిఁ బదివేలుగురు ప్రత్యక్షసాక్షులు ప్రమాణము చేసి రేకవాక్యతగఁ బలికినను వారియందఱియందు నొక్కొక దోషమారోపించును. భటునిమాట బూటకము.

ఆల్మేడ:—(ఆలోచన నభినయించి) చెల్లెలా! నీవు నిజమాడితివి కర్తవ్యమిపుడెద్ది? ప్రాతఃకాల ప్రయాణము నాకుఁదప్పదు. నీవా యబలవు. ఒంటరిగ నిచటనిలుతువు. వాఁడా యక్కటికములేని కటిక. ముదిరినమూఢుఁడు. అధికారులా వానిమాయావాగురకుంజిక్కినవారు. అయ్యో! పరుల నొకహెచ్చుమాట పలుకరించి రోయుంగనిమనకెట్టిబాధ లొదవెను? హా! దైవమా! సజ్జనులకేనా యిట్టిసంకటములు?

శ్లో. మృగమీనసజ్జనానాం। తృణజలసంతోష విహితవృత్తీనాం॥
లుబ్ధకధీవరపిశునా। నిష్కారణమేవవైరిణో జగతి॥

టీకూ:— స్వామీ! మీరేలచింతించెదరు? మన నవాబుగారి వద్దకు మీరుపోయి యిచటజరిగిన వృత్తాంతమంతయును చెప్పుఁడి. వారుదీర్ఘాలోచనపరులు. కర్తవ్యంబు మీకుఁదెలుపుదురు. నేనిచట నేయుండెద.

మేరి:— అన్నా! మనయన్నయ్య వచన మవశ్యానుసరణీయంబని నాకునుదోఁచెడు.

ఆల్మేడ:—నిజము. మీరు భద్రముగనుండుఁడి. మననవాబుగారి వద్దకు నేఁబోయివచ్చెద. ఆలస్యమునకుఁ గాలంబులేదు.

(నిష్క్రమణము.)

తృతీయరంగము.

డిల్వారుఖాన్—గణేశపంతులు—దర్బారుసింగు—ఆల్మేడా.

(డిల్వారుఖాన్, గణేశపంతులతోఁ జతురంగమాడుచు)

డిల్వా:— (గణేశపంతులనుఁజూచి) గణేశపంతులు! ఇఁకనాల్గాటలలో మీరాజాకట్టఁబడునుగదా!

గణేశ:— నవాబుగారు! మాటలతోనగునది కాదది. రాజానునంతటి యవలీలగాఁ గట్టుటకష్టము. మీకు మంత్రియే లేదు. లొటపిటగుఱ్ఱములా రాజాను నిర్బంధించునవి?

డిల్వారు:—అటులయినఁ గానిండు. లొటపిటమాట, ఎచ్చటికిఁబోదురు?

గణేశ:— మూలయింటికి వత్తునండి.

డిల్వారు:—ఇదిగో గుఱ్ఱపుమాట, ఇపుడేమిసేయుదురు?

గణేశ:— రాజాను ముందటింటికి జరుపుదును.

డిల్వారు:- నారాజా నొకయింటికి ముందటికి జరుపుదును. ఇప్పుడేమందురండీ?

గణేశ:— (ఆలోచన నభినయించి) నిజమండీ! నిజము. రాజా నిర్బంధింపఁబడెను.

(దర్బారుసింగు ప్రవేశము.)

ద॥ సింగు:- స్వామీ! పాదరీ ఆల్మేడా దొరగారువచ్చి ద్వారంబునఁ గాచియున్నారు.

డిల్వారు:- రానిమ్ము! (దర్బారుసింగు నిష్క్రమించును) (గణేశపంతునుఁజూచి) పంతులవారూ! తమకుఁ బ్రొద్దైనది. సెలవుతీసికొనుఁడు.

గణేశ!— అవునండీ! కాలము మీఱినది. పోయివచ్చెదను. (నిష్క్రమించును)

(ఆల్మేడా ప్రవేశము.)

డిల్వారు:-- ఓ హల్లో హల్లో పాదరిగారు! రండి. (అనుచు నిరువురు పాణిపీడనంబొనరించి) ఏమిటి యచ్చెరువు? అకాలంబున వచ్చితిరి? మీ ముఖభావంబు వ్యసనసూచకంబు గానున్నది.

ఆల్మేడ:—నవాబుగారూ! ఖలసమీపవర్తులు సుఖదూరులనుట మీరెఱుంగనిదియా? పన్నగముండిన మందిరములోఁ బరుండిన నిద్రపట్టునా? మానమే ప్రాణమనువారి కీయవనియందునికి తగదుగదా?

క. మానంబే ధన మెప్పుడు
ప్రాణంబుగఁ జూచువాఁడు పరిభవమొందున్
మానావమానములఁ దృణ
మానంబుగఁ గాంచువాఁడు మనును సుఖముగన్.

డిల్వారు:- ఏమండీ! మానహానికరంబయినపని యిప్పుడేమి తటస్థించెను?

ఆల్మేడ:—చెప్పుట సిగ్గులచేటు. చెప్పకుంట ప్రాణముచేటు.

డిల్వారు:- అయ్యో! ఏపాపమెఱుంగని మిముఁబోలు శుద్ధాత్ముల కెవరేమిచేసిరి?

ఆల్మేడ.-- నవాబుగారు! నవీనముగా నేతెంచిన డాక్ డియాగోయను పాదరికిని నాకును నంతరంగ శుద్ధిలేనిది మీరెఱుంగుదురుగదా?

దిల్వారు-- నిజము. మాటలసందర్భమున మీ రప్పుడప్పుడు వారిచర్యను దెలుపుచుంటిరి.

ఆల్మేడ:-- అతఁడేమియేమియో నాపై దోషారోపణ మొనరించి యధికారులకు వ్రాసియుండవలెను. కానిచో వారేల యిన్ని దినంబులు లేక యిప్పుడు నన్నుఁ బనినుండి తప్పించి విచారణకు గోవాకు రమ్మని వ్రాయుదురు? ఆ క్రూరాత్ముఁడు డాక్ డియాగో యధికారుల యాజ్ఞయని నన్నుఁ బనినుండి తప్పించి తత్క్షణమే గోవాకుఁ బ్రయాణముగమ్మని గృహంబునకుఁ బంపి నాసోదరి మేరి యొంటరిగానుండునపుడు మానభంగ మొనర్ప కిరాతకన్యాయముగ బలాత్కరించెనట. నాచెల్లెలు గుండెలు చెదరి యఱచి పేలవ్రాల నందు నిద్రించినభటుండు లేచి యచటకుఁ బోయెనట. వానింజూచి వాఁడు పరుగిడెనట.

డిల్వారు:—(కోపముతో) ఏమండీ! మానినీమానహానికి సమకట్టిన మానవుని ప్రాణంబులుదీయక యూరకుండునట్టి మీ జాతివారి యోర్పు హెచ్చండీ! కుక్కకాటుకుఁ జెప్పుదెబ్బ సరి యన్నట్టు మాలో నిట్టికృత్యంబునకుఁ బ్రతిపక్షయే శిక్ష, వనితలవిషయమందు మీ జాతివారి బొత్తిగా నింద్యమని నిర్ధరించెద! ఔరా! ఎంతటిదైర్యంబిది? ఎంతటిదౌష్ట్యము! ఎక్కడికిఁ బోయిన మానము రొక్కమిచ్చినను వచ్చునా? సజ్జనసంతాపకృత్యము కులక్షయమని యీ కులనాశకుఁడు దెలియఁడాయెఁగా?

ఆల్మేదా:—ఏమిసేయుదునండి? ప్రాణంబుఁబోసి వానిప్రాణంబుఁదీయ సమకట్టియెంత వెదకినను వాఁడు దొరకఁడయ్యె. నేను రేపు ప్రాంతఃకాలంబున గోవాకుఁ బ్రయాణంబు గావలెను. అచటి విచారణాధ్యక్షులు వీనిబంధువులు. వారచట నన్నేమి సేయుదురో? ఇచట యీ కలుషాత్ముఁడు నా చెల్లెల నేబాధపెట్టునో? నాగతి సందంశినీ న్యాయమును సరించినది. అటు కొత్తునఁజిక్కిన పక్కిబలె నామనము చిక్కినది. కర్తవ్యాంశంబెద్దియు నాకుఁ దోఁపక యున్నది.

డిల్వారు:—(దీర్ఘాలోచన నభినయించి) ఇప్పటిస్థితిలో మీరు గోవాకుఁ బోవుట కర్తవ్యము కాదు. ఈ యబల నొంటరిగా నిచటయుంట యపాయము. ఈ రెంటిని సమపఱచు నుపాయం బొకటి నాకుం దోఁచినది.

ఆల్మేద:— అదియేమి?

డిల్వారు:—పాదరిగారూ! స్వజాతిద్వైరంబు సమకూరి యహమ్మదుగరు, బీజాపూరు వారికిఁ గొన్ని దినంబులుగా యుద్ధములు జరుగుచున్న విషయంబుఁ దమకువేద్యముగదా?

ఆల్మేదా:—నిజము. వినియుంటిని.

డిల్వారు:—ఆయుద్ధమునకు బీజాపూరుసేన రెండుశాఖలుగా నేర్పడి యుద్ధరంగంబునందుండ "యిస్మాలుముల్కు" రాజద్రోహియై రాజునుఁజంప నుద్యమించెనఁట. దానింగనిపెట్టి యావిశ్వాసఘాతకునిఁ గారాగృహంబుననుంచినారు. మఱియొక శాఖలో సమ్మూహకలహంబులు సంభవించి రాజద్రోహియగు "ఇల్లాజుఖాన్" చంపఁబడెనఁట.

ఆల్మేద:— అకటా! ఇట్టి సమ్మూహకలహంబులుగదా పరరాజులకు జయమూలకోత్సాహంబులు?

డిల్వారు:—నిజము. దైవానుగ్రహమునఁ బ్రస్తుతము యుద్ధప్రసక్తి నిలిచినది.

ఆల్మేద:—కారణంబేమి?

డిల్వారు:—ఈ యుద్ధమునకుఁ గారణభూతుఁడయిన యిస్మాలుగా రాకస్మికముగ మృతినొందిరఁట. వారితండ్రి మరల సేన సిద్ధపఱచికొని దండయాత్ర వెడలుటకుఁ గొన్నిదినంబులుపట్టును. దమనవారేమో సకల సన్నాహసంసిద్ధులై దక్షిణదిగ్భాగంబునఁ గాచియున్నవారు.

ఆల్మేద:— అదికదా బుద్ధికుశలత.

డిల్వారు:—ఈ యుద్ధంబున కహమ్మదుగరేశుండు మీ జాతివారి సాహాయ్యంబుపేక్షించినాఁడఁట. ముదగల్లులోనుండు పాదరి వారిం దోడ్పడి కార్యములు నెరవేర్చుచున్నాఁడని మనసుల్తానా ఛాందుబీగారికి సమాచారంబుదెలిసి వారీదినంబుననే నాకు వ్రాసినారు.

ఆల్మేద:— (అచ్చెరువడి) ఏమి ఏమీ! పోర్చుగీసు పాదరి యిహమున్నగరు వారికి లోబడినా?

డిల్వారు:— మీరు నిర్దోషులు. ఆ డాకీడియాగో కృత్యంబిది. వానిచర్యలు చూచు[illegible]ను చున్నాను. ప్రకృతము మీ రక్షణార్థము మిము రాజద్రోహులుగా నెంచి జలదుర్గమున నుంచెద. గోవాయధికారుల బాధనుండి మీరిపుడు తప్పించికొనియెదరు. ఈ క్రూరుని నడవడికి నేనిచటఁ జక్కఁగఁ బరిశీలించి మహాధ్యక్షులకుఁ దెలుపుచుండెదను. ముందెట్టు లయిన నటు కానిమ్ము "నందోరాజా భవిష్యతి"

ఆల్మేద:— (దీర్ఘాలోచన నభినయించి) నవాబుగారు! కలుషాత్మకులుండు కాటియలు పడుటకంటెను శుద్ధచేతస్కులుండు నిర్బంధము సుఖముగా ననుభవించెదము. మమురక్షించు భారంబు మీయది. కాయకొడవలి మీ వశపఱచెద. సమయమునకైనవారే మిత్రులు, సాహసము చూపినవారే భటులు.

డిల్వారు:— మిము నచట రక్షించుటకై నా బాల్యస్నేహితులగు దర్వీషుగారికిని నచటి యధికారికిని లిఖించెద. ఆ దర్వీషుగారు సకలవిద్యా విచక్షణులు. మాంత్రికులు. వైద్యశాస్త్ర ప్రవీణులు. స్నేహపాత్రులు. మీరీరాత్రియే ప్రయాణముగండు. (అనుచు "దర్యాబసింగ్" అనిపిలుచును.)

దర్యా:— స్వామీ! వచ్చితిని.

డిల్వారు:— ఈ పాదరిగారిని వీరిసోదరిని జలదుర్గమునకుఁ బిలుచుకొనిపోయి దర్వీషుగారి యింటిలో నుంచుము. ఇపుడే వెడలుము. (పాదరి గాంచి) పాదరిగారూ! మీ సోదరీసహితులై వెళ్ళుఁడు. ప్రొద్దైనది.

(నిష్క్రమింతురు.)

శ్రీ

చాందుబీ చరిత్రము.

తృతీయాంకము - ప్రథమరంగము.

జలదుర్గము - అబిస్సు - దర్వీషు - ఆల్మేడా - అస్మాన్‌బేగు - రంగానాయక
మేరి - జోరియా.

అబిస్సు:— జోరియా! ప్రయాణంబయ్యెదననినఁ గన్నీరుఁగార్చెదవేల? నే నిను మఱతునను సందియమా?

ఆ. వె. వలదు వనరుహాక్షి! వలవంత నీకింత
కార్యభారమున్న కారణమున
నరుగువాఁడఁ గాని యకట! నా మనమెల్ల
నిచట నిలిపినాఁడ నిజముగాను.

సుగుణకలాకలాపా! ఈ మాట నిజమని యిదిగో నీ కేలందెద [అనుచు జోరియా కేలంటుచు] నాతీ! ఈరీతి నుద్విగ్నచిత్తవై వ్యాకులతఁ జెందుట నీయందు నా యనురాగంబు సందియించుటగదా?

జోరియా:— ప్రియతమా! ప్రయాణంబున కంతరాయంబుఁ బ్రతిఘటించి పలుక నే నేమిపిచ్చిదాననా? సఖా! దేహారోగ్యంబుఁ గనుట దేహికిఁ బ్రథమధర్మంబు గాదా? నిన్న నే జ్వరమించుక తగ్గెను. గాయమిఁకను బసిమియాఱదు. ఈ చలువగాలి దృఢాంగులను సైతము బలహీనులను జేయును. అక్కారణంబునఁగదా ప్రయాణంబిపుడే వలదని మనపాలి దైవంబువలె వచ్చిన పాదరీదొర పలికెను? స్వస్థత దేహధారికి సంపదగదా?

అబిస్సు:— భామా! నీ యుపచార మహిమం బెట్టిదియో గాని నే మున్నుకన్న నిప్పు డత్యధికారోగ్యస్థితి నున్నవాఁడను. భవదనురాగాతిరేకంబు నాయందపరిమితంబు గావున నీవీరీతి సందియించెదవు.

మ. అనురాగాతిశయంబునుండు విషయం బందున్ మనోవృత్తి గో
పనతన్ దానిపురోభివృద్ధిని మదిన్ భావించి యెల్లప్పుడే
యణుమాత్రాధియు సంభవింప నదియే యత్యాయతిన్ జేసి తా
వనరున్ లోకములోన నైజమిది యో భామామణీ! కానవే?

జోరియా:— ప్రియసఖా! చిన్నతనంబునుండి యాకలముదిని కోవలనీరుఁ ద్రావి కానల నివసించుచు వన్యంబులవలె మనిన ననుబోలుమానిని నీనాగరిక ధీరచతురోపచారోక్తులకుం బదులిడ నేర్చునే? ప్రియతమా! వ్రణపీడితుఁడవై స్మారకముదప్పి నీవిచ్చటికి వచ్చినపుడు నినుంజూచి అయ్యో! యీ కుసుమసుకుమారకాయుండెన్నఁడు లెన్నఁగలేచి తనవచనసుధాసేవనచే నాచెవులఁ దడుపునోయని వేచితి. దైవానుకూలంబున శీఘ్రకాలంబున నదితటస్థించె. నాటంగోలె

తావక సర్వలక్షణాన్విత మంజులవిగ్రహంబను బీజంబు నా హృదయక్షేత్రంబునందుంచి యను రాగ రసముచేఁ బెంచుచుంటిని. ఇట్టి సమయముఁ బ్రయాణంబని నిన్న నీవాడిన పలుకులు ములు కులమాడ్కి- వీనులఁ గ్రుచ్చెను. రాత్రియంతయు భవద్వియోగాగ్నిజ్వాలలం దవుడే పడ్డటు సంతపించితి. ఎట్టకేలకు ధైర్యంబవలంబించి ప్రయాణంబిపుడు వలదని వేఁడికొందమని వచ్చితి! సఖా! నిజముపలికితి. క్షమింపుము.

చ. పయనమనన్ వియోగమను పావకయోగమె గాక యన్యమే
మయినను నున్నదే? నిజము నాడితి వేఁడితి నీక్షమాపణన్
ప్రియములుపల్కి- పోవుటది ప్రేమయనందగునే? యరిందమా!
దయఁగలదేని నీవు నను దవ్వులఁ ద్రోసి చనంగ న్యాయమే?

ఆబిస్సు:—అలికచా! భవదపాంగాశుగంబులచే గెలిచి యనురాగపాశముచే నను బంధించితివి నేను నీశరణముఁ జొచ్చినవాఁడను. నీయనుమతిలేక ముందొకయడుగిడఁ జాలుదునే! నేనిపుడు బీజాపురికి వెళ్ళి నాతల్లిసమానురాలుగానున్న సుల్తానాచాందుబీరాణిగారికి రణోర్వీఁగలిగింప రాజద్రోహవార్తలు దెలుపనేని వైరులు సమయముగాచి నాపైఁ గొండెములుపల్కి- రయే కీడొనరింతురో ? గొల్లరమటినఁ దోడేళ్ళకుత్సవముగదా?

చం. వినుసఖి! జోరియా! పురికివెళ్ళక నిల్చితినేని వైరులా
జననికి, చాందుబీకి, మది సందియ మొందెడురీతిఁ గొండెముల్
వినిచి మఱేకలంతలను బెంతురొ? కీడొనరింతురో గదా?
మనిగను మేలటంచ నెడిమాట యథార్థముగాదె? మానినీ!

సఖీమణీ! రాచకార్యంబుఁడిడనఁగదా నీయెడబాటయినను సహించి శరీరాయాసంబును సరకు గొనక ప్రయాణము నిర్ధరించితిని?

జోరియ:-ప్రియసఖా! అటులయినచో నీ ప్రయాణంబు సకారణంబుగనున్నది. నాథా! దుస్సహమయిన యీవియోగంబెటులయిన సహించియుండెద. దీనురాలిపైఁ బ్రేమమునవకు. (అనుచుఁ గన్నీరునించుచు.)

చ. అబలను నీదుప్రేమకును నాస్పదురాలను దీనురాల నీ
నిబిడవియోగమే గతిని నీకుదునంచని కుందుబాల నో
ప్రబల! పురంబుఁ జేరఁగనె భావమునన్నను దవ్వు చేయకే.
యుబుసునకైన నీశుభము లూఱటకైనను నాకుఁ వ్రాయుమా.

అబిస్సు:—జోరియా! నీవు బాష్పపూరిత నయనవగుట నేఁజూచి యోర్వఁజాలను. ఊరడిల్లుము. పురిఁజేరి యచట రాజకార్యములన్నియుఁ దీర్చి నిన్నుఁ బిలిపించెద. నిజమిది నమ్ముము.

(తర్వీషు, పాదరి, రంగనాయకుల ప్రవేశము.)

(ఆబిస్సుఖాన్ నాశింజూచి లేవంబోవ వందను వలదని నివారింతురు)

దర్వేషు:—బాలా! ఆగాయమునొప్పి యిప్పుడెట్లున్నది? రాత్రిసుఖముగా నిదురపట్టెనా?

అబిస్సు:—మహాత్మా! నీయనుగ్రహంబున నాకం గాయమేయున్నట్టగపడదు. ఈపాదరిగారి యౌషధ సామర్థ్యంబెంతయో కొంతదినంబులకే నాశ్రమయంతయు తగ్గినది. నాప్రయాణంబునకిక నేయుటంకము లేదు. తమ యనుమతి యొసంగుమని వేడెద.

దర్వేషు:—అబిస్సు! అట్లయిన నీవు క్షేమముగఁ బోయిరమ్ము. బీదవాండ్రను మము మఱవకుము. నీసంకల్పితకార్యము సురక్షితముగ సాధించుకొమ్ము.

(అస్మత్ బేగు ప్రవేశము)

అబిస్ఖాను, అస్మత్ బేగులు, అన్యోన్యాలింగన వందనంబు లాచరింతురు.

అస్మత్:—[అబిస్సుఖానునుఁజూచి] మిత్రమా! నీముఖంబుఁజూడ రోగనివారణమయినట్లు తోఁచుచున్నయది, గాయముగుణమయినదిగదా?

అబిస్సు:—సఖా! ఈమహానుభావుల యనుగ్రహమహిమచే బ్రతికితిని.

అస్మత్:—సంతోషము సంతోషము, (దర్వేషుగారింజూచి) దర్వేషుగారు! ఈచిన్నది యెవరు?

దర్వేషు:—అయ్యా! ఇది నామనుమరాలు

అస్మత్:—నేనెన్నఁడుఁ జూచియుండలేదే?

దర్వేషు:—అయ్యా! మీరు కొండపైనుండువారు గావున మీరెన్నఁడుఁ జూచియుండరు.

అస్మత్:—ఈచిన్నది వివాహితయా? అవివాహితయా?

దర్వేషు:—అయ్యా! అవివాహిత.

అస్మత్:—(తలయూఁచి) (అబిస్ఖానునుఁజూచి) మిత్రమా! నీవిచటనుండి వెళ్లునపుడీపాదరిని నీతనిసోదరిని నీవెంట బీజాపూరుకుఁ బిలిచికొనిపోవునట్లుల ముదగల్లు నవాబుగారు వ్రాసినారు నీవట్లొనరించెదవు గదా?

అబిస్సు:— హా! అదినాకు సంతోషకరమయినపని. దారిని నీపాదరిగారి సాహాయ్యముగావలయును.

అస్మత్:—[చిఱునగవునగుచు] వారిసోదరితోడ్పాటు సైతము వలయునేని నీకులభించును.

ఆత్మేడ:—[కోపముతో] ఏమండీ నవాబుగారూ! ఇటునర్మగర్భితముగా మాటలాడుట మీకుఁ బెద్దరికమా? యత్నములేక చిక్కినమాత్రాన చులకనగాఁ జూచుటతగునా ?

అస్మత్:—[కినుకతో] ఏమోయి నాస్తికాధమా! నీకేమితలపొగరా ? నామాటయందుఁ జెడుగేమియున్నది? దారియందేదయిన సాహాయ్యమువలయునన్న నీసోదరిచేయదా? మీలో నాడువారు పరపురుషులనంటుట దోషమా?

అబిస్సు:— [అస్మత్ బేగునుఁజూచి] మిత్రమా! ఇంచుక నెమ్మదించి మాటలాడుము. ఈపాదరి తెలివికల శస్త్రవైద్యుఁడు. నాస్తికదోషారోపణము జాతివైషమ్యకారణంబునఁ బరస్పరదూషణ సాధకముగా నేర్పడినది. ఆజాతివారికి మనమే నాస్తికులము. [పాదరిగారింజూచి కనుసన్నఁజేసి] పాదరిగారూ! మీరుద్వురలోఁ బ్రయాణసిద్ధులుగండు వెళ్లుఁడు (పాదరి నిష్క్రమించును) (అస్మత్ బేగునుజూచి) మిత్రమా!

మ. సరికాదీమతభేదచర్చలు మసీహా కల్పనాజాతముల్
తరమే మేరికిఁగాని దీనజనులన్ ధన్యాత్ములన్ హాళిఁ గా
వరపుం బల్కులఁ బల్కఁ? దుష్టమతి, నీవా గొప్పయుద్యోగివై
వరవంశోద్భవుఁడయ్యు దీనపతితు లన్నిట్లు బల్కఁగా న్యాయమే!

అస్మత్:— సఖా! నేను బోయివచ్చెదను. అచ్చట మనవారికెల్లరకు నా వందనంబు లర్పింపుము. సెలవిమ్ము పోయివచ్చెద. (దర్వేషునుఁ జూచి) దర్వేషుగారూ వందనంబులు, పోయివచ్చెద. సెలవిత్తురా?

దర్వేషు:— మంచిదండీ మీకు క్షేమంబు మేలొసంగుఁగాక.

(అస్మత్ బేగు మరల జోరియానుఁ జూచి తలయూఁచి నిష్క్రమించును)

అబిస్సు:— (జోరియానుఁ జూచి) జోరియా! తాతగారిని గృహంబులోనికి పిలిచికొనిపోయి స్నానంబు సేయింపుము. నేనిప్పుడే వచ్చెద (జోరియా మంచిదనుచు దర్వేషుగారినిఁ బిలిచికొని నిష్క్రమించును) (రంగనాయకునిఁ జూచి) రంగనాయకా! ఈయస్మత్ బేగు దుష్టచర్యను జూచితివియా! వీనికంటికి సఖి కారాగారముగ నున్నది. వీనికి నధికారమిచ్చినది పిచ్చివాని చేతికి పిచ్చుకత్తి యిచ్చినట్లైనది.

రంగా నా:— నేఁడా? మొదటినుండి యోచించినదేను. ఆతఁడు రాగాంధుఁడు.

అబిస్సు:— రంగానాయకా! వైరిచేతఁ జిక్కి స్రుక్కిపోయినప్పుడు నా ప్రాణంబుఁ గాపాడిన పరమ మిత్రుఁడవు నీవు. నీకుం దెలుపని రహస్యంబెద్ది? నేనీ దర్వేషుగారి గృహంబుఁ జొచ్చిననాఁటి నుండి తారుణ్యలావణ్యఖనియైన జోరియా నాకుం జేయు నుపచారంబపరిమితంబు. ఈ కోమలాంగి లజ్జావనతవదనయై కటాక్షవీక్షణంబులచే నాయందనురాగాతిశయంబు వెల్లడించుచుండెను. మాయిరువురి మానసంబులు పరస్పరానురాగబంధంబులయ్యెను. ఇప్పుడే నా వెంబడఁ బిలిచికొనిపోయి పరిణయంబగుటకు సమయంబు గాదు. అస్మత్ బేగుయొక్క దుష్టచేష్టావికారంబులు దుస్సహంబులై నను వేఁచితి. నేను లేనితఱి నా జాడాత్మ్యమండీ జడజనయన నేయిడుమలం గుడుపునోయని జడిసెద. ఏమి సేయుదు? ప్రయాణప్రయాసంబునకు నే భయపడను. ఇదియొక్కటియే నాకు హృదయశల్యమయ్యెను.

రంగానా:— అబిస్సుఖాన్! నేనిటు లిచటఁ బ్రాణంబుననుండువఱకు నేభయంబును నీకువలదు. కార్యాంతరంబున నేఁబోయినను నాచేతిక్రిందనుండు బోయవారినిఁ గొందఱిని యిచటఁ గావలి యుంచెద. నీవు సురక్షితముగాఁ బురిఁజేరుము. కొన్నిదినంబులలోనే నేను బీజాపూరుకు వచ్చెద.

అబిస్సు:— ఈ బాలామణినిఁ గాపాడు భారంబు నీయది. నిను నమ్మి ప్రయాణమయ్యెద.

రంగానా:— మంచిది. అటు నమ్మియుండుము.

(నిష్క్రమము.)

ద్వితీయరంగము

జలదుర్గము కోట

అస్మత్ బేగు - లతీఫా - జోహరారు - అబ్దుల్లా - రహీమాన్.

అస్మత్ బే:—(నిట్టూర్పువిడుచుచు లతీఫానుఁజూచి కినుకతో) హా! హా! లతీఫా! చాండాలీ! కులటను గలనైన నమ్మకుమనునది స్థిరపఱచితివి. కలకాలంబు నినుఁబోలు వెలయాలికలయికల నేఁగాలంబుఁగడపవలెనను తలంపుతో నను మోసగించితివి. నాకుందగిన కుందరదనయిందెందుఁ లేదని మందలించితివి. ఇన్నగరుననే యొకయన్నులమిన్నను నేఁగన్నారఁగంటిని. ఆతరుణీమణి స్త్రీసౌందర్యంబునకుఁ బరమావధియై వసుంధర సంచరించు దేవతావనితంబోలెఁ గ్రాలుచున్నయది. ఆచికినికదానిబొమ్మను నేఁగాంచిన తఱినుండి యనంగ రాగరసవారిధి మునింగి నిర్గమింపఁజాలనైతి. ఔరా! సౌందర్యమా!

సీ. పులు గడిగినమించు పుత్తడిబొమ్మయో?
కందర్పునూతన క్రమశరము?
తొగలరాయని చాయ నగియెడిజిగిన్నిగ్గొ?
జగదభినవభాగ్య జలజభవయొ?
తుంపెసలారెడి తొలికారు బిగిమించొ?
సౌరభాపూర సంచారలతయొ?
కలికిమాటలనేర్పుఁగల విరిబంతియో?
మదనమోహనవర మంత్రఫలమొ?

గీ. అనఁగవెలయుకల్కి యంగజుపూముల్కి
యిందువదన పద్మ్యకుందరదన
కమలనయన గంధగజయాన త్రిజగానఁ
గాననెందు వింతచానవినవె.

ఆ వాలుగంటిబాఁడివాలారుచూపులను తూపులు నాశరీరమెల్లఁగ్రుచ్చి బాధింప చున్నయవి.

మ. తరుణీ! తెల్పఁగఁజాల నాయతివ సౌందర్యాతిరేకంబు నా
కరియానన్గని కామబాధితుఁడనై కానంగలే నేదియుఁ
భరమా? మారునిపట్టుకొమ్మయగు నా భామామణిన్గూడ కీ
బరువైతోఁచు శరీరమోపఁగ? లతీఫా! మాటలింకేటికిన్?

లతీఫ:— ఏమండీ! నిజమాడిన నిష్ఠురము నాకువచ్చినను రానిందు. కంతుసంతాప సంతప్తులై మీరె యింతిని జూచినను సొగసులదొంతీ! పువ్వులబంతీ! మదనునిమదదంతీ! యని యంతములేని వర్ణనతోఁబిచ్చిపిచ్చిగ వర్ణించుచుందురు. కాముకులకు వివేకముగలదా! ఆకామినిని మీరు

గాంచినప్పుడు మీరతిమాత్రగనుంటిరో? మధుపానాతిశయతచే మత్తిలియుంటిరో? ఈ గ్రామమున నాకుఁగానరాని కామిని మీకెటుకానవచ్చెను? మీకుఁ మూడవనేత్రమున్నది కాఁబోలు.

అస్మర్:— లతీఫా! హెచ్చుమాటలాడకు. చేతఁగానివానికిఁ గోపమెందుకురా! [illegible] నిజముగ నొక సొబగొయిమగని మచ్చికంటినిఁగని తుంటవిల్తునికంటకంబుల నొచ్చితిని. అది శ్రీకరవేణి దర్వేషుగారి మనుమరాలు.

లతీఫ:— (పక్కున నవ్వి) అహ! అహా! తెలిసెను. తెలిసెను. పనితెల్లవాఱెను. చక్కని సంబంధము కుదిర్చికొంటిరి. అనంగ భూతావేశులకు నుచితానుచితజ్ఞానంబుండునా? మిమ్ముఁబోలు లక్షాధికారులట్టి బిచ్చాలమారి మనమరాలినా కోరునది? రత్నాలతిను పక్షి యెంగిలి కాశించినట్లాయెను. కుసుమగంధుల పైపసలుగని కులమువానిఁ బోకార్తురా? ఇట్టిసంబంధము స్థిరముగ నడచునా? నీటికినగ్గికి నెయ్యముగలుగునా? నూనెయు నీరును గలియునా? మీరేల యీవిచారంబుఁ జేయుచుంటిరి? మీపెద్దలు దీనిన్విని మీకు బుద్ధిచెప్పరో?

అస్మర్ బే:—లతీఫా! నీకుఁ బొగరు తలకెక్కి మితిమీఱి మాటలాడెదవు. నీహితబోధన లెవరడిగిరి? మనసు ముంగలసినచోట మతముగలయును మమతగలయును. ఇదియే నామతము. ఆ త్రిభంగనోహరిని నామనోరమను నిచటికింకట్టి తెప్పించెద. ఆమధురాధరమునంబున నాయందనురాగంబు గలుగునటులొనరించిన విధివిధానోద్వాహంబుననే దానింగూడెద. ముమ్మాటికిని నీవును భోగినిగానుండనగు. ఈయానతిమీఱి నటించితివేని నీకిదివఱకు నిచ్చినధనంబెల్ల వెళ్ళగ్రక్కించి యీకొండక్రింద నిండి ప్రవహించు నీటికి నీకండ లాహుతులుగనిచ్చెద. ఇది వృథాలాపముగాదు. ఈ నా తరవారమాన. (అనుచుఁ గత్తిఁ జేతఁబూనును)

లతీఫా:— (గడగడవడఁకుచు) స్వామీ! ఇదటనేనుండునది మీయభీష్టంబు నెరవేర్చుటకుంగాదా! మీయిష్టంబురీతి నటించెద.

అస్మర్ బే:—అటుచేయుము సౌమ్యా. ఇదిగదా బుద్ధికుశలినమాట! (లతీఫా వందనములొనరించి "ఈపాపిరూపమూర్తి వారెవరును లేరు. ఔఁగాదని వంకలొత్తి చెప్పువారును లేరు. ఏటివంకరయొవరుదీర్తురు? వీనిచేఁజిక్కి స్రుక్కుచున్నాను. తప్పించికొనుటకు దిక్కొకరు" అని పలవరించుచు నిష్క్రమించును.)

జోహారూ! (అనియఱచును.)

జోహా:— ఉన్నాను. వచ్చితిని (అనుచుఁ ప్రవేశము.)

అస్మర్ బే:—జోహారు! నిన్నటిదినంబున నామాట జవదాటిన "కాటూ" యను వానిగతి యేమాయెనది యెఱుంగుదువుకదా?

జోహారు:—ఎఱుగుదును! మహాప్రభూ! కొండమీదినుండి క్రిందికిఁద్రోయంబడెను.

అస్మర్ బే:—అవిధేయతగదా వానికట్టి వధఁదెచ్చినది? సేవకులు స్వామియాజ్ఞ మీరరాదు.

జోహారు:-నిజము మహాప్రభూ! నిజము.

అస్మర్బే:--జోహారు! నీకిప్పుడొక రహస్యకార్యంబుఁ జెప్పెద. బుద్ధిశాలివై హెచ్చరికగలిగి యాపని నెరవేర్పుము, ఏమఱితివేని నీశరీరము నీదికాదని నమ్ముము.

జోహారు:-స్వామి కార్యమొనరించుటయం దొడలన్నియుఁ గన్నులుగలిగి ప్రవర్తించెద.

అస్మర్బే:--సరి సరి. జోహారు! ఈదినమున ... తెలిసినదా! ఇదేదినమున సాయంత్రి సమయమునఁ గొండక్రింది భాగమున నెచటనయిన నీవు డాఁగియుండవలసినది.

జోహారు:-చిత్తము వెళ్లెదను. (అనుచు నిష్క్రమింపఁబోవును.)

అస్మర్బే:--(కోపమునలేచి) ఓరీ! జ్ఞానశూన్యుఁడా! పనియేమయినది నీక నీవచటేమి సేసెదవు?

జోహారు:-నిజము నిజము. నేనచట డాఁగి యేమిసేయవలెను?

అస్మర్బే:--అచట దర్వేష ఘనమరాలు జోరియాయను చిన్నదియాకలములపైకి వచ్చును. అట్టితఱి నీవాచిన్నదానిం బట్టి నావద్దకుం దెమ్ము. తెలిసినదిగదా నీవీదినంబునఁ జేయఁదగినపని?

జోహారు:-(హా హా! యని వ్యసనమభినయించును) మహాప్రభూ! ఆచిన్నది మీకే నేరంబొనరించెను?

అస్మర్బే:--(కోపముతోఁ గత్తిచేఁబూని) ఓరీ! మూర్ఖుఁడా! నీకీతలగొట్టుమాలితనమేల? మాఱుపలుకక నాయానతిసేసెదవా? కాదేని నీకుతక యీతరవారంబునకు బలియిత్తువా?

జోహారు:-(వడఁకుచు) మహాప్రభూ! మీయానతియొనరింతును. ఇవుడే పోయెదను.

అస్మర్:— అటుచేయుము. వలయునేని నీకుసాహాయ్యముగా "దేహారును" బిలిచికొనిపొమ్ము వెళ్లుము.

జో. హూ:—చిత్తము (అని వెళ్లుచు) (స్వగతము) ఈక్రూరుని బారిఁబడి తప్పుట బెబ్బులివాతంబడి జీవితుఁడుగా వెడలుటయగదా? (నిష్క్రమించును.)

అస్మర్:— (స్వగతము) హా! పంచశర నిశితశరోత్పీడితస్వాంతమా! నీదురంత చింతాభరంబంతయు నేటి కినంతంబయ్యెం. ఆలోకోత్తర లోచనానందకర రూపలావణ్యవిత్తయగు మత్తకాశిని చిత్తజ సుఖంబుల నిన్నింతలోఁ దేల్చు ... ఏమీ! హృదయమా! చెదరి బెదరెదవేల? అమ్మందయాన కందర్పకేళిలో నినుఁ బొందదని సందియమా! వలదు. వలదు. ఈ పోయినభటుఁ డాపూఁబోడినిఁ దోడితేఁడనియెదవా? వాఁడు తేకున్న నేమి? ఆయుధ్యమారంభమునకు వానితల బలిగానిచ్చి నేనే యా వనలకెన యగు మెత్తనిమేనిచానను దెచ్చి నీసంపూర్ణానుభవంబునకిచ్చెద. నాయాన. నాతరవారమాన నమ్ముము. ఆతరుణిని నితరస్త్రీలంబలె తాత్కాలికోపయోగభోగినినిం జేయక విధివిధానంబుగఁ బరిణయంబయ్యెద. మంచిది ఇవుడిచట నేనేమిసేయఁదగినది యున్నది? ఆరాకేందుముఖిరాకకు నెదురుచూచుచుఁ బ్రాకారముఖద్వారంబునఁ గాచియుండెద పోయెద.

(నిష్క్రమించును.)

తృతీయ రంగము.

జోరియా ప్రవేశము

(స్వగతము) హా! హా! దైవమాయ దురూహ్యంబు. నిష్ఫలపుష్పఫలంబగు నీపర్వత ప్రదేశ పాదపాళికి నవపల్లవకుసుమఫలోత్సాహంబుఁ బ్రాప్తించె. సుఖదుఃఖంబులు శకటగత చక్రంబుంబలెఁ దిరుగుచుండునను ప్రసిద్ధోక్తి, కలిమిలేములు కావడికుండలను ప్రవాదంబీ యుతు మహిమంబెల్లరకుం దెల్లంబుఁ జేయుచున్నయది:— హా! హా! మలయానిలాందోళితతరు శాఖల నర్తనలు గనులకు విందొనర్చుచున్నయవి.

క. మలయగిరి మలయజంబుల
కలరుక భాగ్యతనుగన్న గంధవహాంశ
తెలమంచవలి కొమ్మలకును
కులుకుల నర్తనలు గఱపు గురువుగనయ్యెన్.

ఉద్యానంబున నిటులుండవలదా! ఏకొమ్మఁజూచినను పల్లవశోభితంబు, కుసుమలతావృతంబు సురుచిరరసాన్విత ఫలాభిరామంబు. శుకపిక శారికా నికరమాధురీనాదంబు.

కం. ఈ చిగురుటాకు లగుఁగట
నా చిలుకోయిలలవిందు నంజూఁడఁగుఁగదా
నా పలుకుల కోకిలములు
నీ చిలుకుంగోల వానిసిగ్గుకొసియుదక్.

[అనుచు నాకులుపండ్లు గోయుటనభినయించి.]

ఇఁకఁజాలుఁజాలు. ఇవియే యీదినంబున నాపిల్లలకు విందుపండువయగును. ఇంచుక విశ్రమించి యింటికిఁబోయెదను (అనుచుఁగూర్చుని) ఏమీ! యీస్థానమహిమయో కాక నా మానసచాంచల్యమో తెలియని యాలోచన లేమేమియో పొడముచున్నయవి! ఈపలువన్నెల చిలుకలు మేరమీఱి పలుకుచు మారుపలికి నన్ను వెక్కిరించుచున్నయవి. ఈశారికానికరంబు సరసంజేరి నసుంగేరి పొడుపుమాటలచే నను ధిక్కరించుచున్నయవి. ఈగండుఁగోయిలలు కండక్రొవ్వి కనులెఱ్ఱజేసికొని రొల్లిదంబుగ నీలలు వేయుచున్నయవి. ఈ మలయానిలుండు చెలరేగి యబలనగునన్ను నంటిచలింపఁజేయుచున్నాఁడు. ఇట్టితఱిని నామానసాపహారుండు స్మితవికసితలోచనుండు నిర్మలగుణగణోదారుండు నాసరసుఁడుండిన నిట్టిగంధవహుల గర్వంబు సర్వంబు నిర్మూలంబగుచుండెనుగదా! అప్పుడెంతటి ముదమ్మిని నేననుభవించుచుంటినో గదా! ఇప్పుడేలయీమాటలు? ఆపురుషవరేణ్యుని పునర్దర్శనానుభవంబు నాకెప్పుడు గలుగునో? ఆరసికుని భావగర్భితానురాగకటాక్షంబు నామానసంబుఁదోచి యహరహము ఆ పురుషతల్లజుని చరణసరసిజంబుల సరసకు నీడ్చుచున్నయది. నామానసంబున్న నటుపోవుటకు సిద్ధపడినది:...ననుఁబొందించిన మానలజ్జాభయంబులది బుద్ధికాదని వెనుకకు

లాగుచున్నయవి. ఇట్టిదశాఫళతఁ గృశించు నన్నాదుదనమోహనుండెప్పుడు సదయుఁడై రంప్పించునో? హా హా! ఏలయీయాయాళలు? సంపన్నులు చపలచిత్తులు. మఱచువారిసామ్మ. అవన్నె కాఁపునన్ను మఱచియుండునా? మఱవఁడు. ఒకవేళ మఱచినచో నేనేమిసేయఁ గల్గుదు? వియోగవ్యథచే నేఁబడుపాటంతయు మఱువుచు నొక జాబువ్రాయుదునా? (ఆలో చననభినయించి వలదు వలదు. అదిచులకనయగును. అతఁడునువదలి యైదుదినంబులే గదా యయ్యెను? (అనుచు వేళ్ళెంచును) అపుడేయచటఁ గార్యభారంబంతయుఁ దీఱి యుండునా? ఉండదు. ఇంచుకనెమ్మదించిగాచియుండెద.—ఇట్టితలములందు నేనొంటరిగా నుంట దోషంబు.

కం. ఎలమావిచివురులనుఁగొని
కలకంఠములామునుదేగి కలకంఠములన్
జెలరేగి యాలలేయుచు
జెలుల మనోధైర్యములను జెఱచుననిపటన్.

ఇట్టి దుష్టారివర్గంబుఁ దొలఁగి దూరముంటయే మేలు. వెళ్లెదను.

(జోహారు, బేహారుల ప్రవేశము.)

జోహ:—(బేహారుంగని) బేహారు! చిన్నతనమునుండి మన్ననల లాలించిన బాలనుబట్టుటెటుల? పట్టివశుప్రాయుఁడయిన యాపిశునాధముని వశవఱదుటెటుల? ఎన్నిమారులా చిన్నది యిచ్చటనే మనలంజేరి యాకలములు గోయించుకొని మీయుపకారంబపరిమితంబని పలుకలేదు? వట్టీ! ఒకచిన్నపాటపాడుమనిమనము వేఁడనాచిన్న దెన్నితూరులుతన గాననై పుణ్యంబుఁ జూపి మనకు ముదంబుఁ జూపి మనకు ముదంబు గూర్పదు? ఇట్టిముద్దువట్టిని నా క్రూరునకుఁబట్టి యిచ్చుటెటుల?

బేహా:—జోహారు! చిన్ననాటినుండి యెన్నెన్నియో యిడుములంబడికన్నవారి కాళ్లుగడిగి యన్న మొఁబుట్టించిద్దొని తినిపెంచినయాకండల నాథుని కరవాలమునకు బలియిచ్చుటెటుల?

జోహా:—నిజము. నిజము. దుర్మరణమెవరు గోరుదురు.

జోరియా:—(వారిని సమీపించి) జోహారు! బేహారు! వందనంబులు. క్షేమమా.

జోహా:—అమ్మా క్షేమము. పట్టీ! ఇట్టివిజనప్రదేశములందు నీవొంటరిగా నేలసంచరించెదవు?

జోరియా:—జోహారు! నేనురానిచో నాకెవరాకలము లడవినుండి తెచ్చియిత్తురు? నాతాత సుద్ది గదా?

జోహా:—అమ్మా! కొండమీఁదనుండు "ఆస్మక్ భేగు" నిన్నెపుడయినఁజూచెనా?

జోరియా:—ఇపుడయిదు దినములక్రిందట మాగృహంబునకు వచ్చియుండెను. అపుడునన్నుఁజూచెను.

(జోహారు, బేహారు లొకరిమొకరుగని తలయూఁచి నిట్టూర్పువిడుతురు.)

జోహారు! ఏల నిట్టూర్పు విడిచి వ్యసనపడియెదవు?

జోహా:—అమ్మా! నేనేమని వచింతును?

జోరియా:—జోహారు! వచింపరాని దుఃఖంబదితేమి?

(జోహారు, బేహారులు తమలోఁ దాము నీవేయని వచించుచుందురు) (వారిరువురినిఁజూచి.)

అదియేమి మీముఖభావంబు లొకతీరుగ మారినది? కారణంబుఁ దెలుప సందియించు చున్నారు?

జోహా:—తల్లీ! చల్లగవచ్చి ముంతదాపనేల? అక్రూరుండాస్మరబేగు నిన్నుఁబట్టితెమ్మని యాజ్ఞ యిచ్చినాఁడు.

జోరియా:—[గడగడవడకి తొట్రుపాటుతో] జోహారు! నేనాయధికారికే యపరాధం బొనర్చితిని?

జోహా:—బిడ్డా? తెలుకపకాఁడెవరోనరింతురు?

జోరియ:—తండ్రులారా! నాతోయింధసుని నా రాకకుఁగాచియుంటిని. నేఁడోయివచ్చితిని.

జోహా:—తల్లీ! మేమీప్రపంచముపై నాశవదలినఁగదా నిన్నుగృహంబునకుఁ బోవదలనగు.

జోరియ:—జోహారు! ఏమి యింతకఠినత వహించితివి? నాతాతముదుసలి. పైఁగాగుడ్డి. నాపైఁబం చప్రాణంబులుంచికొని జీవించినాఁడు. నేనున్నఁగాని యన్నపానాదులతనికిసమకూరవు. నేనెటువత్తును?

జోహా:—జోరియా! ప్రపంచజ్ఞానంబు లేనిబాలవునీవు. నీవువచ్చుట యెవరుగోరిరి? నేనే బలాత్కారంబుగ నెత్తికొని పోయెదను. [అనుచుఁబట్టును. జోరియా పట్టుతప్పించుకొనుచు.]

క. ఆహారాదులులేక వందురుచునుండ తాత నారాకకై
జోహారూ! యిదియేమి? నన్వదలరా! జోహారులన్ జేసెదన్
ద్రోహంబేమియు నీకుఁ జేయనెపుడున్ దుష్కృత్యమీరీతి నా
కాహా! చేయఁగఁజేతులాడునటరా యాబాల్యమిత్రుండవై?

బేహారు:—జోహారు! ఈయున్నమిన్న పలుకులు ముద్దులుగులుకుచుండును. వానిని వినుచున్న మనకు గాలిపుట్టుట నిజము. ఆకతంబున మనముజచ్చుట నిజము.

జోహా:—నిజము బేహారు! నీమాటలు నిజము. ఈచిన్నదాని ముద్దుమాటలు వినులంబడకముందే యెత్తికొని పోవలయును [అనుచుఁబట్టిరెత్తుకొని నిష్క్రమింతురు.]

తురీయరంగము.

జోరియ - లతీఫా - ఆస్మర్ బేగు - భీమక్క.

జోరియ:—[స్వగతము] [హా హా యని నిట్టూర్పు విడుచుచుఁ గన్నీరునించికొని.]

ఉ. అక్కట! యాదుసాత్ముఁడెట నక్కటికంబును లేకతెచ్చె నా
నెక్కడ నేమిసేయుఁగలనింక నిరాశ్రయనైతి నేమనన్
దిక్కిఁక నెవ్వరో చిక్కఁబడితిన్ దురదృష్టము నెంత [illegible]
మక్కువఁబెంచు తాతకును మధ్యనపుణ్యపుడెటు [illegible]?

అక్కటకటా! ఇక్కటిక యిక్కటికము లేక యిక్కడకు నన్నేల వట్టి తెప్పించి యుంచెను? హా! హా! కారణంబు విచారింప నేల? కలుషాత్మకులు కామాంధులై కన్యాత్వదూషణమునకు వెలువడని యిచ్ఛలు వహింపరో? మంచిది. మానభంగసమయమున నైతము వ్యసనాధీనమాన సమై యబలాభిధానం బస్వార్థనామధేయంబు సేయుట నాకుం దగదు. కలిమిబలిమి లేక యున్నను శీలములబలిమి కలుగదా? మానధనము శూన్యమయ్యెనా? నేనా! ఈఖలు నకు లోబడి పోయింబు బ్రతుకుదానను? మానంబుం గంటెను ప్రాణంబు హెచ్చా? మానవను! అట్టిసమయము రానిమ్ము.

క. మానము బోయిన వెనుకను
మానిని మనుచుండుట మహిని మాన్యమె? కానీ
ప్రాణికి నే నశ్వరుడు నే!
మేను ప్రాణాపిలమ్ము మెలగినమనుకను.

అయ్యో! అన్నపానాదులుగానక నాయెడ బాయున కోర్వక నాతాత యేమగునో? అన పంచప్రాణంబులు గోయపెట్టి చిన్ననాటినుండి నన్నుం బెంచి పెద్దంజేసిన ముసలితాత నాకారణంబునం గన్నకష్టంబు లనుభవింపవలసివచ్చెం గదా! అంధుండు కడపటంటి వెలి విడలం జాలండు. నాయునికి యెటు లెఱుంగును? నేనెవరిచే నాయునికి దంతంబుం దెలుపంబూనుదు? హా! దైవమా! యెంతటికష్టంబు దెచ్చితివి? ఆంద మష్టకష్టములు దెచ్చుననునది నిజమయ్యె.

[లతీఫా ప్రవేశము.]

జోరియ:—[లతీఫానుం జూచి] అమ్మా లతీఫా! నీవెచ్చటినుండి యిచ్చటికివచ్చితివి?

లతీఫా:— జోరియా! నేనిచట నే యుండుదానను గదా?

జోరియ:—లతీఫా! నాఁడు నీవు నాగృహంబునకు వచ్చినపుడు నీగ్రామము ముదగల్లని పలికితివి గదా!

లతీఫా:— జోరియా! నేఁబుట్టి పెరిగినది ముదగల్లేను. ఇపుడుండునదీకోట.

జోరియ:— అమ్మా! ఇచటేల యున్నావు?

లతీఫా:— అమ్మా! రూపయౌవనధన సంపన్నుఁడీ "అస్మత్‌బేగు" నన్నురప్పించి తనవద్దనుంచికొని యున్నవాఁడు. అనుగుణోదారుఁడగువ యగుటకే నగలాఁడి వలపనును?

జోరియ:—[ఇంచుక యాలోచించి] అమ్మా! లతీఫా! ఈప్రభు వేల నన్నుంబట్టి తెప్పించెను? నేనేమి మంతోనర్చితివి?

లతీఫా:— అయ్యో పిచ్చిదానా! నీయం దేతప్పును లేదు. నీయందనుగ్రహించిన యతని దేతప్పు. దేశ దేశములనుండి యనేకులుప్రభువులు చక్రవర్తులు తమబిడ్డలను నతనికిచ్చి పరిణయంబు సేసెదమని పత్రికలువ్రాసియుండ వారినిం దిరస్కరించి పేదరాలవగు నీపైఁ బ్రేమ పెంచి వలచి మోహించి యనుగ్రహముంచి పిలిపించెను. ఇదియే యతనితప్పు [అనుచునవ్వును.]

జోరియ:— అమ్మా! లతీఫా! అబలనయిన నను భటులచేఁ బట్టించి తెప్పించుట ప్రీతిలోఁ బిలిపించు టయా? ఇది యెక్కడి ధర్మము?

లతీఫా.— జోరియా! దానికిం గారణంబున్నది. నీవు సైనుమతస్థురాలవు. అతఁడో [illegible]. మత తారతమ్యంబుంబట్టి నీతాత పరిణయంబున కొడంబడునో పడఁడో యను సందియము గలిగి గుదకీరీతినిన్నుఁ బిలిపించెను. రూపవతినింజూచి మోహించిన యౌవనపురుషుండిటు లొనరించుట యేమిదోషము? ఈపురుషవరేణ్యునిచే వరింపంబడితివి నీవెంతభాగ్యవతివో?

జోరియ.—లతీఫా! ఇట్టిభాగ్య సంబంధము నాకు ఎందనినఁ బ్రతిబంధకమేమయినం గలదా?

లతీఫా:— హా! హా! అటులనకు. ఇట్టివరుని వలచినుటను నీకు నోరెటులాడెనే? ఎంతదౌర్భాగ్యవతివే నీవు? కోట్యధికారులబిడ్డ లితనికరుణాపాంగావలోకనమున కుపాయనమిచ్చుచుండ నీభాగ్యవశమ్మునను పలబ్ధమైన యిట్టి నిధిని వ్యర్థీకరించుట తగునా? సిరా మోకాలొడ్డవిధంబు నీచందంబు.

జోరియ.—లతీఫా! నీవేమయిన దూషింపుము. నాకిట్టి సంబంధ మసమ్మతము.

లతీఫా:— ముగుదా! నీమూర్ఖతచేఁ జెటుమూఁడునని మున్నుమున్నుగా మున్మారు మున్నరించి వలికెదను. నీసమ్మతి యున్ననేమి లేకున్ననేమి. నెయిలికంటినీరు వేఁటకానికిముద్దా! బలవంతులు తలఁచినపని బలవంతమ్మున నయినను బరిణమిందును. సమ్మతించినచో సుఖమ్ము ననుభవించుము,

జోరియ:—(కన్నీరుగార్చుచు) తల్లీ! లతీఫా! అటుబలత్కారసమయంబుఁదటస్థించెనేని నీవు నాకు సాహాయ్యపడియెదవు గదా?

లతీఫా:— (తలద్రిప్పుచు) నేనా! మంచిపని! నియంబోలు నిర్భాగ్యకుఁ దోడ్పడితినేని నీకంటె నిర్భాగ్యనగుదు.

జోరియా:—లతీఫా! ఈపాపిగృహంబునుండి నన్ను వెలువరించు వెరవెద్దియును లేదా?

లతీఫా:— చాలుఁజాలు. రేపురాత్రి నీకుంబరిణయంబగు. పిదప నీవే నీప్రియునింగూడి యానందరసాబ్ధి నోలలాడుదు వీటినుండి నన్నే వెడలింప వెరవు వెదకుదువు.

జోరియ:—(హా! యనివడఁకుచు గన్నీరుఁగార్చుచు) తల్లీ! లతీఫా! నీ కన్నబిడ్డవలె ననుమన్నించి యీదురాత్ముని బారినుండి తప్పించి నాయిల్లు జేర్చవే. నీపాదంబులఁ బడియెదను (అనుచుఁ బాదములు బట్టుకొనును.)

లతీఫా:— జోరియా! ఇదియేమి పావమే? చరణములు బట్టుకొనియెదవు. లెమ్ము. అదిగో నీప్రియుఁడు "డాస్మక్ బేగు" వచ్చునట్టున్నది. అతనిని వేఁడికొమ్ము. నేఁబోయెద (అనుచు నిష్క్రమింపయత్నించును.)

జోరియ:—తల్లీ! నన్నొంటరిగా నాకంటకుని బారికి వదలి పోనగునా? వలదు వలదు.

(అస్మక్ బేగు ప్రవేశించును. లతీఫా నిష్క్రమించును)

అస్మక్ బే:—(జోరియానుఁజూచి తలయూఁచి చిఱునవ్వునగుచు) సుందరాంగీ! మంచిదినము. ఎంతటి గొప్పదినంబిది? నీదర్శనలాభంబుచే నాలోచనయుగళంబు ధన్యతఁగనె. ఎలనాగా! ఏల ననుఁజూచి దేహంబుదాఁచుకొనియెదవు? పార్వణశర్వరీశాననా! నీవుసర్వాంగసుందరివి. త్రిజగన్మోహినివని నేవలచి వెరాళినొందితిని. మరాళరాజగమనా! నీస్మితవికసితముఖకమలం

బించుక చూపవేల? కరుణాకటాక్ష వీక్షణంబుల నన్నుఁజూడవేల? కలకంఠకాకలీస్వన సాదృశ్యంబునొందు నీకంఠోక్తులు రెండు నావీనులంజొనుపవేల? చకితచమూరులోచనా! నిరుపమాన కుసుమకోమలాంగంబు వాఁడు నీమందిరంబునఁదాచిన తలిరుండి సుమశరవిపీడితుండనై నేఁబడువాటు దైవంబెఱుంగు. ఉడురాజముఖీ! గడియ యొకయుగంబుగాఁ గాలంబుఁగడపితి. తన్వీ! నా తనుతాపంబుఁదీర్చి విరహాగ్నిఁ జల్లార్చి కోరినకోరిక ఫలింపంజేయు భారంబునీయది. చిలుకలకొలికీ! నాయఖండైశ్వర్యం బీశరీరసహితముగ నీవశపఱచితిని. భవదధీనుండనైతిని.

కం. లలనాలలామ! నేనీ
కలయిక వలచితిని నన్నుఁ గలఁపక యిఁక నీ
చిలుకలపలుకులు నెఱపుచుఁ
గలయవె నాదారవగుచుఁ గనవే శుభముల్.

జోరియ:—అయ్యా! ప్రపంచములోఁ బరస్త్రీమానధనాపహరణప్రవీణులెల్లరు నీబలెఁగపటవిద్యాప్రౌఢిమ గలవారు కాఁబోలు. సహజభీరువులగు నబలల బలాత్కరించి పట్టితెప్పించు ధర్మంబే శాస్త్రాభ్యాసత నేర్చితివి? కలిమియున్న మాత్రాన కులశీలముల విచారమువలదా? పూజనీయంబగు పఠాణివంశంబునన్పుట్టి యొట్టికట్టడితనమునకు గుఱియైతివి? నీకును నాబలె నక్కచెల్లెండ్రులేరా? మాయనకులాగ్రగణ్యయైన వారినీరీతి బలాత్కరించిరేని నీ వోర్తువా? పేదరాలిదదీనసదుగు వారెవరని తలంచితివా సర్వంబును విచారించు సర్వసాక్షి దైవంబు లేడా? సాధులబాధించుట శ్రేయమా? సారసనేత్రలయెడ సాహసమా?

చ. తగవరివయ్యు నీవిటు లధర్మముఁబూనఁగఁ బాడియే? విధుల్
జగతి విధించు కోవిదులు శాస్త్రవిధిచ్యుతిఁజేయఁగాంతురే
మగువలు మాననీయలను మానవనీతి వృథాకరింతురే
తెగడరె వ్రేలుచూపి గుణధీరులునిన్నుదలంపుమామదిన్.

అయ్యా! వలదీ కులదూషకమైన దురాచారము. తరుణులరొదలనివేదనల్బోవించిన నిను దండించువారెవరు? తరుణుల నపహరించు ధర్మంబెచట నేర్చితివి? ననువదలుము. నా తాత యంధుండు వార్ధకుండుచుండు.

అస్మల్ బేగు:—నాగనాసోరూ! నీచారుతర మాధురీణవచనజాలంబు మదుపాలంభప్రలాపంబుగఁ బరిణమించినను వదనాంతరామృతసేచనచేఁ జింతాగ్నిఁబరితప్తంబగు నాయంతరంగంబున కింతయంత యనరాని శైత్యంబొనర్చె నంతేనంబొనగూర్చె! తరుణుల హరించు ధర్మంబెచట నేర్చితివని యడిగితివి. ఆ ధర్మంబు పంచాయుధప్రవరచక్షానశాస్త్రముననుండి గ్రహించితి. [illegible] నీవు సాకారిణియైన నియమనతితో కేకొఱఁగేయనుండదుగదా? మానినీ! తేనియ [illegible] నా మానసంబుఁ జేకొలించి నీయందుంచినది. నిన్నుఁ [illegible] (సమీపించును.)

* సం. అంగసునే యిటు లంగన నున్నను నారడిసేయఁగా మహాంధా!
అస్మర్ బేగు:—అంగన! నీరుచి రాంగముజూచిన నంగజుఁడే రాగాంధుండా
జోరియ:— సంగతమేయిది సాహసవృత్తిని సాదుల నేపర్? గ్రూరాత్మా!
అస్మర్ బేగు:—గ్రుంగఁగ నన్నిటు గ్రూరుఁడువారుఁడు కోమలి! చేసెఁ ధర్మంబే!

అంగనామణీ! పంగెనలకిది సమయముకాదు. వలచి భరించి తెచ్చికొనిన వనితను నిన్ను వలదనిన వదలుకొందునుగాను. నీకేసుభదినము. బలవంతమ్మున నైనఁ బరిణయము చేసికొనియెదను.

జోరియ:— ఓరిదురాత్మా!

గీ. వాలుఁగంటిని నెవఁడేని వాలయించి
కలయఁజూచినఁ గలుషాగ్ని గాల్పుఁగాదె
వలము బలవంత! తగునె దుర్బలులపైన?
వలదు బలవంతమిది బలు వంతయగును.

ఓరిదురాత్మా! వారిజనయనలు శౌర్యహీనలని తలంచకుము. మగువ తెగించినఁ బ్రాణంబు తృణంబుగఁ గణించు. అటు బలాత్కరించితివేని నీ వశవర్తినగు నాపాతివ్రత్యము మాత్రము గాదు. స్త్రీహత్యాదోషంబు కిలికిలలఁబోఁ గ్రాలి కలకాలము నిన్ను గాల్చును.

అస్మర్ బేగు:—కం. శాతోదరి! శాపములకు
మాతలు వనజాక్షులనెడి మాటలు మృషలే?
సీతోడ వాదులేలిఁక
ఖ్యాతిగఁ గల్యాణమగుచుఁ గలతును రమలన్.

సారసాక్షీ! నీశాపములకు భీతిలువాఁడనుగాను. శారీరమానసతత్త్వశాస్త్రవ్యాఖ్యానంబు నీవలన వినుటకు నేనిచటికి వచ్చినవాఁడనుగాను. శరీరము వెంటనే మనసుగాక వేఱొకటి యున్నదియా? .

[లతీఫాయని యఱచును. లతీఫావచ్చును.]

లతీఫా! నీ దుష్టబుద్ధికి దృష్టాంతమిప్పుడే చూపితిని. నా పరిణయమునకును పరోక్షమును నీవడలిన తేఁప్రాత్రికి సిద్ధపఱచవేని నీకగుశిక్ష ప్రాణాంతము కానే మదినెంచినాఁడను. ప్రాణములపై నపేక్షగలదేని నీవు జాగరూకవైయుండెదవు.

[అనుచుఁ గోపమున నిష్క్రమించును.]

---

* ఇదినూతనవృత్తము. వింశతిచ్ఛందంబగు కృతియందు 28097-వ వృత్తము. భా. భా. భ. మ. గ. గ. గణములు 7-13 యతులు (పాటకఁబోధకము)

లతీఫా:— (స్వగతము.) వీనితోనవావానము "వ్యాళీవదచుంబన". న్యాయమునుసరించినది. అక్క పైనఁ గోపము కుక్కపైనఁ దీయుచున్నాఁడు (జోరియానుఁజూచి) నాపాలిటి మంచిగట్టి వానవు దొరకితివి. నారొమ్మునఁగుంపటి పెట్టితివి. నాప్రాణముపై నున్నావు. వానిఁ బొందుటకు నీవుసమ్మతింపవు. నిన్నువదలను వాఁడనుమతింపఁడు. నడుమ గండమునాకు. చంపపెట్టాకచోట గోకపెట్టాకచోట. అయ్యో! బిడ్డా! జోరియా! నీవు కార్యా కార్యములాలోచింపవేలనే ఈ మూర్ఖతనుండి ఫలంబేమి? ఎటులనయినను నిన్నువాఁడు గలయుననునది స్వతస్సిద్ధము. మానభంగమైన పిదప కీడుయిననేమి? ప్రాణంబు వదలెదవా? దానినుండి లాభమేమి? నాహితమువినుము. వీనిఁబొంది సుఖమునందుము. అందుపుట్టువవై పుట్టినవు డెవరినోయొకనిఁ గట్టికొనవలెనుగదా? ఆలోచింపుము. నెమరువేసి నమలుము. త్వరపడకుము.

జోరియా:—(కినుకచే) లతీఫా! ఇట్టి మాటలాడకు. చేతనయిన నాకుందోడ్పడుము కాదేనిఁ గూరలిడక నీదారి నీవుబొమ్ము. ఇట్టి హీనశత్రుత్వము నెఱపకుము. నీయుపదేశంబు నాయందు సిద్ధింపదు.

(భీమక్క, లతీఫా, లతీఫాయని యఱచును.)

లతీఫా:— భీమక్కా! వచ్చితివే? తమలపాకులకట్టలు తెచ్చితివికాఁబోలు? ఇటుతెమ్ము [అనుచుఁ గట్టలందికొని], భీమక్కా! ఇచటనేయుండుము కట్టలులోననుంచి వచ్చెదను. [అనుచు నిష్క్రమించును.]

జోరియా:—[భీమక్క పాదములపైఁబడి] తల్లీ! నన్నురక్షింపుము. నాతాత జలదుర్గమునందు దర్వేషుకు నాయునికిఁ దెలుపుము. ఈదుష్టాత్ముం డాస్మర్ బేగు నన్ను భటులచేఁబట్టి తెప్పించినాఁడు. బలవంతమ్మున నిపుపరిణయము చేసికొందునని నిర్ధరించినాఁడు. అయ్యో! తల్లీ!

సీ. జననాది నాడు జీవనమిటు పనటలఁ
 గనిమనుటయ్యోనే? కన్నతల్లీ!
మానముగదవె యీమహిని మానినులకు
 మానని భూషమై మహిమఁగాంచు
కన్నులుగానకయున్న నాతాత యే
 పన్నములంబడి సన్నగిలెనో
ఉల్లమునందిటు తల్లడమందుచుఁ
 దల్లిరో! మనఁజాలఁ గల్ల గాదు

తే. గీ. గడియ యుగముగ గణియించి పడినదాన
కంటకంబున జాతీవ కళికబలెను
ఏమిసేయుదు? భీతినాకేమితోఁప
3 దకట! నాగతి నీపాదమయ్యె నేఁడు.

(అనుచు మరల పాదములుబట్టుకొనును)

భీమక్క:—(జోతియూను లేవనెత్తి) బిడ్డా! ఊరడిల్లుము. నీకుశుభంబయి సంతతిప్రాప్తి. నాకును నీవంటి బిడ్డలున్నారు. అయ్యో దుర్మార్గుఁడా! అందఱిట్టివారుండిన ప్రపంచమే ప్లావితమగుగదా? కలుషమున నీవువాఁడు కలఁతలో మునుఁగకపోఁడు. లతీఫా వచ్చుచున్నట్లున్నది.

(లతీఫా ప్రవేశించును.)

లతీఫా:—(భీమక్కనుంజూచి) భీమక్కా! రేపు మాదొరగారి వివాహము. తమలపాకులకట్టలు నూరు తీసికొనిరమ్ము. చీకటిపడును వేళమ్మి వెళ్లుము.

[భీమక్క నిష్క్రమించును.]

(జోతియూనుఁజూచి) అమ్మా జోతియూ! నాపలికిన హితమ్ముఁ జక్కఁగనాలోచింపుము. మూర్ఖతవదలుము.

జోతి:— అమ్మా! రాతిని వానవేసిన మెత్తనగునా! నీహితమ్ములు నాకు విహితమ్ములగునా?

లతీఫా:— నీ తలవ్రాఁత. ఏమయినను జేసికొనుము. నామాట నీకురుచింపదు. వానివట్టుదల గోధా పుచ్ఛమువంటిది. గోవృషన్యాయమున నినువదలక వెన్నంటినప్పుడు నామాటతలఁచికొని యేడవు. నేఁబోయెద.

(నిష్క్రమించును)

జోతి:— హా! ఇట్టిదికదా దైవవిచేష్టితంబు. దీనిఁగడవనసాధ్యము. రేపటి గండమునకు నేఁడు గుందనేల? దైవముపై భారముంచి నిద్రించెద.

(నిష్క్రమణము.)

పంచమరంగము.

జలదుర్గము - దర్వేషు - రంగాసాయిబు - భీమక్క.

దర్వేషు:— (కన్నీరుఁగార్చుచు) హా! దైవమా

సీ. నా ముద్దుమనమరా లేమాయెనో!
యేల రాదాయెనో? యర్ధరాత్రియయ్యె
కాంతారమున దారిఁగానక చిక్కెనో?
రాలెక్కుతటి జారి నేలఁబడెనొ?
వ్యాఘ్రభల్లూకాది వన్యంబులకు భక్ష్య
మయ్యెనో? యహిదష్టయయ్యెనో కో!
కాముకవంచనా క్రాంతయై దక్కెనో?
కారణం బిదియని కానరాదు

తే. గీ. అంధుఁడను నేను మార్గము నరయలేను.
కావ కెటుపోగ? నాచిన్నదానివార్త

ఎటుల తెలియుదు? దైవమా! యెవరుదిక్కు?
ప్రాణముఁ గనిప్పఁగాఁ జాల బాలలేమి.

హా! జోరియా! జోరియా! ముద్దులబిడ్డా! నాప్రాణమా! రాకనిలచితివేల? అకటకటా! విషమగ్రావంబుల నెక్కి యాకలముఁ గోయుచు జాఱి నేలంబడి స్మారకముదప్పెనా? స్వోచితాహారార్థ సంచారక్రూరమృగాళుల ఖాతికిం జిక్కితివా? కుటిలకాముకవంచనా వాగురులం బడితివియా? అయ్యో! జోరియా! దుర్భరజరామయగ్రస్తావస్థ చిక్కుఁడనై యసహ్యాంధతాంధకారంబునంబడి దిక్కుఁగానక భూమికి బరువుగా బ్రతికెడి నాకుం బ్రాణాధారంబుగనుంటివిగదా! నామాయుఃప్రాణంబుగా నను బోషించుచుంటివికదా! బిడ్డా! నీ పదవ్రులకుం బోయి యిడుములం బడుట నేఁడాపలేనని యెన్నిమారులు బలికినను తాతా! మనకుఁగావలసినది యెవరుదెచ్చియిత్తురు? మనకెవరుదిక్కు? దైవానుగ్రహంబుండు వఱకు మనకేయపాయంబు రాదని నన్నూఱడించుచుంటివి కదా? పట్టీ! నీవు వయోవంశురాలవయితివి యిఁక బాహ్యసంచారంబు లోకనిందయనిన తాతా! చిత్తశుద్ధిగల మత్తకాశిని యొక్కతి నెచటయున్నను నిందరాదని పలుకుచుంటివి కదా? జోరియా! నీవియోగరబొక నిమిషంబైన సైఁచనోపుదునా?

మ. అవనీతుం డవనీశుఁ డాజ్ఞయిడె నా యక్షిద్వయం బల్లనాఁ
డవియం గోల్పడఁగః బుట్టదాయె వ్యసనం బానాఁడు నాకింతగా
నువిదా! నీవిపు డింటఁగానమి నయో! యుల్లంబుదావాగ్నిచే
దవులం బడ్డటు దహ్యమయ్యె వశమే? తల్లీ! యిలన్నిల్వఁగన్.

హా! ఈ శరీరము దుర్భరము దుర్భరము. జోరియా! నాకెంతదుఃఖముండినను తాతా! యని నీవు నను బిలిచినతోడన నాకెంతసంతోషముద్భవించుచుండెను గాదా? ఇప్పుడేల యింతటి దుఃఖాగ్నిం గాలుచున్న నను జూడక మాటాడక మఱుగుపడితివి? నీవులేని నాజీవమిఁక నుండనేమి? పోనేమి? హా! జోరియా! జోరియా! (అనుచు నేలంబడి యుండును.)

(రంగానాయకుని ప్రవేశము.)

రంగా:— (స్వగతము) ఏమియిది? ఇంతరాత్రియయినను వీధితలవాకిలి తెఱచి నిద్రించుచున్నవారు. (అనుచుముందఱికిఁబోయి నేలంబడిన దర్వీషునిం జూచి) ఏమండీ! దర్వీషుగారు! నేల నేలపరుండితిరి? ఏమి! మాటలాడకయున్నారు? నేను మీశిష్యుఁడు రంగనాయకుఁడు. మీ క్షేమంబు విచారించికొనిపోను వచ్చితిని.

దర్వీషు:— (లేచి) హా హా! రంగనాయకా వచ్చితివా? నా జోరియా నెచటనయినను జూచితివియా? నేఁడు మూఁడుజాములప్పుడు అడవికి నాకలములకైపోయి యర్ధరాత్రియైనను రాకతడసెను. ఒకగడియ హెచ్చుగ వెలుపట నిలువ వెఱచుబాలిక యేకారణంబున నెందు నిలిచెనో తెలియదు. నాకేమో భయమయ్యెడు. రంగానాయకా! నేనేమి సేయుదు? నాయునికి వ్యర్థము. వ్యర్థము.

రంగా:— (తెచ్చపడి చేతులుపిసికికొనుచు) (స్వగతము) ఇది యీ మూఢురాలు అన్నూబేగు కృత్యము (ప్రకాశముగా) దర్వేషుగారు? మీరూఱడిల్లుడు. దుఃఖించుటకు లేదు. నాథకు లంగొందఱినిబంపి వెదకించెద.

(భీమక్క ప్రవేశము.)

రంగానా:—(భీమక్కనుజూచి) క్షేమమా? భీమక్కా!

భీమక్క:—అయ్యా! దుర్మార్గుల రాజ్యంబున క్షేమమెచటనుండి వచ్చును?

రంగానా:—ఏమీ! అటు మాటలాడెదవు? నీకేమిదుఃఖంబు సంప్రాప్తించెను?

భీమక్క:—నాకేమిదుఃఖంబు గోరెదవయ్యా? ఒకరికి ఖేదము వచ్చినది తెలుపు మనకు గదా? నాకును వయస్సు కూతురొకతె యున్నది.

రంగానా:—ఏమీ భీమక్కా! సంబంధములేనిమాటలాడు చున్నావు? ఒకరిదుఃఖంబునకును నీవయసు కూతురునకు సంబంధమేమి?

భీమక్క:—ఏమయా! ప్రాయంపు బిడ్డలనుజూచిన వడుపప్పురగోడ కాంద్రులు గన్నులమండి మిడిసిపోవుచుందురు గదా? మీబోటివయోవంతుల బ్రతుకంతయునింతయేగదా? వయసోవల్ల కాడోయనియుండవా?

రంగానా:—ఏమితల్లీ! అటు మాటలాడెదవు? పరభామలను దమమాతలుగాఁ గనుటయే మాజాతినీతి కదా?

భీమక్క:—అయ్యా! మతికి నీతియుండినంగదా జాతికి నీతివచ్చును?

రంగానా:—తల్లీ! నేనుగాని నాజాతివారేరుగాని నీకే యపకృతియొనరించితిమి?

భీమక్క:—అయ్యో కర్మమా! ముసలిముండకు నాకు నెవరే యపకృతియొనర్తురు?

రంగానా:—భీమక్కా! నీబిడ్డకయిన నెవరేమిసేసిరి? అట్టి దుష్కృత్యము లెప్పుడుగాని సేసి యెఱుంగమేము?

భీమక్క:—అయ్యా! బంగారువంటివారు మీరేమిసేయుదురు? దారిలోనొంటరిగా వనాథలు దొరకినచో వారిని దోఁచికొని పోదురు. ఇంతే. మీరు దోఁచినధనము మరల సంపాదింపవచ్చు.

రంగానా:—భీమక్కా! మఱియెవరు దోఁచినధనము మరలసంపాదింపనలవిగాదు?

భీమక్క:—దుర్మార్గులచే నపహరింపఁబడిన స్త్రీల మానధనము.

రంగానా:—భీమక్కా! ఏ దుర్మార్గుఁడే మానినీ మానధనంబు దోఁచెను?

భీమక్క:—[ఆలోచన నభినయించి] అయ్యా! నీవు నా ప్రాణంబునకు ముప్పుఁదెత్తువు. పెద్దవారి జోలి నాకేల?

రంగానా:—తల్లీ! నీమాట రహస్యముగానుంచెద. వెలువక పలుకుము.

భీమక్క:—[నలుదిక్కులంజూచి] ఈ ముసలి దర్వేషుగారి మనుమరాలిని "అన్నూబేగు" ఎత్తుకొనిపోయి తనయింట నుంచికొనియున్నాడు.

దర్వేషు:— హా! హా! ఖోదియా! ఎంతటి దురాత్మునిచే జిక్కితివి? నే నిప్పుడేమి సేయుదును? [అనుచు తేలి] హా! హా! రంగానాయకా!

సీ. పాదువాటున నవవల్లికఁబోలుచు
గడగడవడఁకుచు బడలెనేమొ?
పవనాభిహతమైన బాలరంభయుఁబోలి
యవనిపై వ్రాలుచు నలసెనేమొ?
చిలుపలగుమిసున్న చిలుకనుబోలుచు
నలిపేణి కళవళ మందెనేమొ?
మదపులఁ బాసిన కోవముబెంకనుబోలి
ముదిత భీతిలి చాల బెదరెనేమొ?

గీ. నీతిపథహీనుచేతను ఖ్యాతిచెడెను!
క్రూరుబారికి గురియయి నీరజాస్య
తాత! తాతా! యటంచని తప్తయగుచు
నేగతినిఁబట్టిపోవునో! యెటులఁ గనకట?

రంగానా:—[దర్వీషునింటిట్టి కూర్చుండఁబెట్టి] దర్వీషుగారు! మీరు దుఃఖింపకుడు తొందడిల్లుడు. నే నంతయునుఁ జక్కపెట్టెదను. [భీమక్కనుంజూచి] భీమక్కా! ఈ సమాచారంబు నీకెటు తెలిసెను?

భీమక్క:—రంగానాయకా! దినదినము నేనా "అస్మర్ బేగు" మందిరంబునకుంబోయి తమలపాకుల కట్టలిచ్చి వచ్చు వాడుకరీతి నేఁడును బోయియుంటిని. జోరియా ననుంజూచి దుఃఖించి తనయుదంతంబుఁ బాశతోఁ దెల్పుమని వేఁడెను నేనా బాల నూఱడించి యీ దర్వీషుగారికి యుదంతంబుఁ దెల్పవచ్చితిని. ఈపురాత్రికిఁ బరిణయంబునకు బలాత్కరించునఁట.

దర్వీషు:— అకటా! కష్టము కష్టము. దుర్భరము దుర్భరమీబ్రతుకు.

రంగానా:—దర్వీషుగారూ! మీరించుక యూఱడిల్లియుండుడు. (భీమక్కనుంజూచి) భీమక్కా! ఇచట మనమీ దర్వీషుగారిని దైవముగా నెన్నుచున్నాము గదా?

భీమక్క:—సందియంబేమి? ఇప్పటికి మూడు నెలలు పూర్తిగా మించలేదే నా బిడ్డకు భూతావేశ మయినప్పుడీ మహానుభావుండు తాయెతుకట్టినది?

రంగానా:—అటులయిన మనమందఱ మీతనికిత్తఱి సాహాయ్యము సేయవలసినది ధర్మముగదా?

భీమక్క:—అయ్యా! మునలిదానను నేనే సాహాయ్యముఁ జేయఁగలను?

రంగానా:—భీమక్కా! నీనుండి యొకమాట సాహాయ్యము గావలెను.

భీమక్క:—ఏమి మాటయది?

రంగానా:—సహజముగా నీప్రసాయంకాలమునఁ దమలపాకులిచ్చుటకు నీవచ్చటికిఁ బోయెదవు. అపుడు రహస్యముగా జోరియానుంజూచి ఈపురాత్రి జాముసన్నర కాలమునందు కోటకు దక్షిణదిక్కునుండి యూఱలు మూఁడుమారులనంతనె యాదిక్కువాకిలిఁ దెఱచులాగు తెలుపుము. ఇది నీనుండి కావలసిన సాహాయ్యము.

భీమక్క:—అయ్యా! పిచ్చివాఁడా! ఆ యింటి నలుదిక్కులు విచ్చుకత్తులతో భటులు కాచియుందురు.

రంగానా:—భీమక్కా! అట్టిభీతి నీకువలదు. పరిణయమునకంబని ఘటులంపకుము: సహస్రావి మత్తిల్లి పడియుందురు.

భీమక్క:—మంచిది. రంగానాయకా! నీమూలమునననే నా వాతికిఁ జాలిపిదప్పెను. పోయివచ్చెద.

(నిష్క్రమించును.)

రంగానా:—[దర్వీషునిఁజూచి] దర్వీషుగారూ! మీకు తెలుపవలయును. రేపు ప్రాతఃకాలంబుననే నాఘటు లిరువురు మీవద్దకువత్తురు. వారివెంట మీరు వెళ్లి కూర్చుండవలయును. అర్ధరాత్రికి జోరియాను విలిచికొని యచటికి నేనువత్తును. మీరు కొన్నిదినంబులు బీదూరులో నా మిత్రుఁడగు ధర్మానాయకుని పోషణలోనుండుము. పిమ్మట బీజాపూరునకు మిమ్ముఁబంప ప్రయత్నంబు సేసెద.

దర్వీషు:—రంగానాయక! నా జోరియా దొరకునివచో నేనెప్పటికి నను వచ్చుటకుఁగాని వెలువను. జోరియాను దెచ్చు భారంబునీయది. నీవే నాకు నాపద్బంధువవు.

రంగనా.—దర్వీషుగారూ! స్తుతులు విని పొంగుటకు సమయంబు గాదిది. చేయఁదగిన కార్యంబుగొప్పది కాలంబుస్వల్పము. కావున మిమ్మునింటిలోఁ బరుండవేసి పోయెదనురండు లెండు.

దర్వీషు:—అటు సేయుము.

(నిష్క్రమింతురు.)

ఆ అ వ ర ం గ ము.

అస్మత్ బేగు-రఘునాథ-లతీఫా-ఖాజి-ఖావరు బేగు-హైదరు బేగు.

అస్మత్ బే:—స్వగతము.

సీ. చెదరకుచిత్తమా! చెలువులచెలి యశ్బ
  బహుకాలవాంఛిత ఫలముదొరికె
మదన! నీయుద్ధతి మతియింతు నెవితెప
  మదవతి జోరియా మహిమకతన
మధురవాగ్ధనవతి మానినీమణిచిక్కె
  పలుకకు చిలుక! నీ పలుకుములుకు
వీనులవిందుగా విందు నాచెలిగాన
  మింక నేల పికమ! నీ యీల లిచట?

తే. గీ. నేఁడుసుఖరతిఁజెందెద నెలఁతఁగూడి
యన్నియును నబ్బె నేఁటికి నతిశయముగ
నన్యమేమింక నేఁగోర ధన్యుఁడైతి
లేరు నాసరిపుణ్యులు లేరుభువిని.

ఆహా! ఇట్టి యనన్యాదృశలావణ్యా కారుణ్యాధన్యయగు జోరియా లభించుట నాపూర్వపుణ్యఫలమే యనుటకు సందియంబేమి? ఆ యిందురాజముఖిని నేఁటిరాత్రి నేనుద్వాహమాడు

ముఖించెను. (ఆలోచనసభినయించి) ఉద్వాహంబునకు ముల్లా యేమిఘాతంబు చేయునో? ముల్లానాపైద్వేషంబు సాధించుచున్నవాఁడు. సేనాధికారులు కొందఱు వానిపక్షమవలం బించియున్నవారు. మతపద్ధతిననుసరించి కన్యావతంబు వారెవరని ముల్లాప్రశ్నించిన నే నెవరినిఁజూపుదు. లేదనినఁగన్య నే సభలోఁబిలిచికొనిరమ్మని సాధించును. అప్పుడావనిత తన్ను బలవంతమునఁబట్టి తెచ్చినాఁడనిన నా కార్యమునకు భంగంబుగలుగును. ఏమిసేయుదు? ఎటులనయిన మాయిరువురికి వివాహంబయినదని మతగ్రంథ పుస్తకంబునఁ జేరవలయును. అటులనయినచో నాకెవరిభయము నుండదు. అటుకానిచో నీశశిముఖి శాశ్వతంబుగా నాకు దక్కుననుట సందియంబు ... హా హా! తెలిసెను తెలిసెను. ఇదికదా శేముషివిశే షము. ఈముల్లా నామాటనమ్మకము మీదఁబుస్తకమునందుఁ బరిణయంబు లిఖింపఁడేని ....అటుచేసెద.

(రఘునాథుని ప్రవేశము)

రఘునాథా! నీకు వెయ్యేండ్లాయువు. తలఁచినగడియనే వచ్చితివి.

రఘునా:— చాలునండీ! మానవుల యాయుర్దాయంబు శతవత్సరంబులని యుండగనే వారెన్నిన్నిరోగ ములపాలై పోవుచున్నారు. వెయ్యేండ్లాయువయిన వారినెఁబట్టుటకు రెండు సంకెళ్లు చాలవు. కథకు కాళ్లులేవు ముంతకుఁ జెవులులేవు. ఈ మాటలకర్థములు లేవు.

అస్మర్:— అవునయ్యా అవును. నిజముపలికితివి. రఘునాథా! నీవెల్లప్పుడు నావద్ద విప్రవినోదములు సలుపుచుందువు. నేఁడొక విపరీతవినోదంబు సలుపవలె. అదిరహస్యము. మాటయిచ్చితివేని నీకుం దెలిపెద.

రఘు॥ నా:- అయ్యా! ఇన్నిదినంబులు నీసోమ్యవర్గమునం జేరి యీదినంబున నీకై యొకవినోదంబు సలుప వెనుదీయుదునా? విప్రులు ఫలాపేక్షితులు. ఫలమిచ్చినన్నట్టికార్యంబైనను జేయ నోపుదును.

అస్మర్:— రఘునాథా! ఫలమునకేమికొఱఁత? కార్యసాఫల్యమయ్యెనేని నీకు నూఱువరహాలిచ్చెద.

రఘునాథు:- మురియుంటిని. ఈ సొమ్ముతో నాబిడ్డకుఁ బెండ్లిసేసెద. అయ్యా! మీ కార్యంబేమి? నిస్సందేహముగఁ దెలుపుడు.

అస్మర్:— రఘునాథా! నిజముపలికెదనువిను. నేనీభోగినుల భోగములఁ వేసారి పెండ్లియాడఁగోరితి.

రఘునాథ:- సంతోషము సంతోషము. పెండ్లియా! ఇందులకేలరహస్యము? అవశ్యముగానిమ్ము. దేశ దేశములకుంబోయి తగినకన్యనన్వేషించివత్తునా?

అస్మర్:— అక్కరయ నీకువలదు వలదు. సర్వము నేనవుడే సిద్ధపఱచుకొనియున్నాను. ఇఁక నొకరెండు గడియలకు వివాహము.

రఘునా:- సరి సరి మురియుంటిని "శుభస్యశీఘ్రం" కానిమ్ము.

అస్మర్:— ఈ వివాహవిషయంబున నీనుండి యొక్క సాహాయ్యము గావలయును.

రఘునా:- అయ్యా! అదియేమి? సందియించెదవేల?

అస్మర్:— రఘునాథా! తెలిపెదనువిను. మాయలమాలో ఖాళీలేనాడే పెండ్లికాదు. ఇప్పటిముల్లాకును వాకను [illegible].

రఘునాథ:- ఇందులకేల యింతచింత? మఱియొకముల్లాను వేఱుగ్రామమునుండి పిలిపించినచో నతఁడు కార్యంబు నెరవేర్చును. అయ్యవారులేకపోయిన నమావాస్య రాకనిలుచునా? ఈ ముల్లా రానిచో వేఱొకముల్లావచ్చి పనిముగించును.

ఆస్మర్ బే:--పెండ్లి యిప్పుడే కావలయును. వేఱొక్కముల్లా వచ్చునంతపఱకు నాలస్యంబుగూడదు. ఈ ముల్లా యధికప్రసంగియైకన్యను సభకుఁబిలిచికొనిరమ్మని సాధించును. ఆకన్య నన్నుఁ బెండ్లియాడుటకు నిష్టపడదు. ఆకన్యను నేఁడేపెండ్లియాడి దానింగూడవలెను. పెండ్లిలేక కూడినచో భోగిని యగును. ఈదినమునఁ బెండ్లియయిననుఁ గాకయున్ననుఁ బెండ్లియయినట్టే యాయింతి నమ్మునాగు మోసగించి దానింగూడవలెను. పిమ్మట నిజమయినపెండ్లి చేసికొని మతసంబంధపుస్తకములో వ్రాయింపనగు.

రఘునాథు:-మీమాటలు వినినచో నన్నే ముల్లావేషము వేయుమని యిందురుగాఁబోలు, చిత్తము. అటులనే వేసికొని వచ్చెద.

ఆస్మర్ బే:--రఘునాథా! ఆతురపడకుము. ఈపురి ముల్లాను నేనపుడేపిలిపించినాను. అతఁడువచ్చు సమయంబైనది. ఆకాలంబున నీవు కన్యావేషంబుదాల్చి నన్నుంబెండ్లియాడ సమ్మతమని పలుకవలయును. నీ పేరేమనిన జోరియా యని తెలుపవలెను.

రఘునాథుఁ:-ఏమండీ! జోరియాయెవరు? జలదుర్గం దర్వేషుగారి మనుమరాలా?

ఆస్మర్ బే:--నిజము, నిజము.

రఘునాథుఁ:-హా హా! మంచిసుందరి. మీకుందగినది. కలయిక కుదిరినది.

ఆస్మర్ బే:--ఆ పడుచువేషంబు నీవు దాల్పవలయును.

రఘునాథుఁ:-అయ్యో! అటుసేయుటకు తప్పుకర్మ కావలయును నే? నేఁడమావాస్య. పైఁగారాత్రి. పైఁగానేను బ్రాహ్మణుఁడను. పైఁగా రేపు మాతండ్రితిథి. అంతకుఁబైఁగా నాభార్యగర్భిణి.

ఆస్మర్ బే:--రఘునాథా! క్షౌరంబువలదు. నిండా బిబ్బిలముసుఁగువేసికొనినంజాలు.

రఘునాథు:--అటులయిన నాపని సంతోషముగాఁ జేసెద. వేసాలన్ని గ్రాసాలకు! అయ్యో! సెలవున కిపుడేమయిన నిత్తురా? పిల్లపాపలు పస్తుపడినారు.

ఆస్మర్ బే:--దుడ్డుకేల తనకలాడెదవు? ఇకార్యంబయిన తోడన యిచ్చెద.

రఘునాథు:--మంచిదండీ! అటులనే యిత్తురుగాక. నాకు వేషంబువేయను పరిచారికలా లుండవలెను గదా?

ఆస్మర్ బే:--నిజము (లతీఫాయని యఱచును.)

(లతీఫా ప్రవేశము.)

లతీఫా:— (ఆస్మర్ బేగునుజూచి) ఏమండీ పిలిచితిరి?

ఆస్మర్ బే:--లతీఫా! నీవిపుడీ రఘునాథుని చేతిక్రిందనుండి యతఁడు చెప్పినపనియంతయును మీఱక చేయుచుండుము.

లతీఫా:— ఏమండీ! అటులాడెదరు? వానిపని నేఁ జేయవలెనటండి?

ఆస్మర్ బే:—మీరితివేని దుర్మరణమె గతి.

రఘునాథు:--లతీఫా! నీకేసందియము వలదు. వీరు పెండ్లికిఁ ద్వరపడుచున్నవారు. మనము వారలకే త్వరపడవలెను.

లతీఫా:— ఏమయ్యా! నీబోటివికిరమెత్తికొను వానిని నేఁ బెండ్లి యాడవలెనా? అయ్యో! గ్రహచారమా!

రఘునాథు:— కాదు. మనవారి పెండ్లికిఁ దగినసంభారములను త్వరలో సిద్ధపఱపవలెనంటిని. నీకీభయము వలదు. రమ్ము పోదము. నీవు చేయుఁదగిన పనియంతయును జెప్పి చేయించుకొనియెద.

ఆస్మత్ బే:--లతీఫా! నీవు మారాడకపొమ్ము. వెళ్లుము.

(లతీఫా, రఘునాథుఁడు, నిష్క్రమింతురు.)

ఆస్మత్ బే:--(స్వగతము) వివాహకాలం బాసన్నం బయ్యెను. ఆపాపి ముల్లాయనువాఁడు వచ్చి నాతోఁ గాలుద్రవ్వి కలహించును. నేనాతని గొంచెము వాసిపడమూనియుందును. కానిమ్ము వచ్చినదంతయు రానిమ్ము వీనంటొక్కటిగాఁ గూడనిమ్ము. నాతోఁ గలహింపనిమ్ము. పరిణయమ్ము శాస్త్రార్థము గదా? ఈదినంబునఁ గాదన్న తీఱదు. హా! ఆ యువతిసంగమసుఖంబు లేనిచో నొకనిమిషమాత్రంబయిన మనసు నిలుపఁగలనా? ఆభామామణి రతికేళీసుఖంబీ రాత్రి యవశ్యానుభావ్యంబు. ఇది నా నిర్ధారణమ్ము. దీనిం దప్పింప ముల్లా కాదు ముల్లానుబుట్టించిన తొత్తుకొడుకు వచ్చినను మాన్పఁగము. మంచిది. ఎవరెవరేమి చేయుదురో చూచెద.

కం. ఇల్లాలుగఁ జేసెద నా
హల్లకసుమగంధి నెవ్వరడ్డంబైనన్
ముల్లా వలదనినను గా
నల్లా వలదనినఁగాని యతివను విడలన్.

(ముల్లా, ఖాదర్ బేగు, హైదరుబేగు, ప్రవేశము.)

హా హా! రండి. రండి. నమస్కారములు నమస్కారములు. కూర్చుండుడు. కూర్చుండుడు. ఇచట ఇచట. క్షేమమా? క్షేమమా?

ముల్లా:— హెూహెూ! ఆస్మత్ బేగుగారు! ఏమియిది? అకస్మికముగా వివాహము దలంచుకొని పిల్లను దెచ్చికొని ముహూర్తము నిర్ధరించికొన్నారు? ఎంతటిసాహసవంతులయా మీరు?

ఆస్మత్ బే:—అంతయును దమ యాశీర్వాద ఫలమండీ.

ముల్లా:— శుభము శుభము ... ఏమండీ! పెండ్లికి మీతలిదండ్రులు వేంచేసినారా?

ఆస్మత్ బే:--(ప్రక్కమరలి యేమేమోగొణుగుచు) లేదండీ. వారిచటికి వచ్చునంతటి యవకాశంబు లేదు.

ముల్లా:— హెూహెూ! తల్లిదండ్రులుండియును లేనిపెండ్లియాయిది? మంచిదండీ. పెండ్లికూఁతురు తలిదండ్రులయినను వచ్చినారా?

ఆస్మత్ బే:--(కోపముణచికొని) వారెందుకు రావలయును? పెండ్లికూఁతురొకతె వచ్చినం బెండ్లి కాదా

ముల్లా:— అటుకాదండి! పెండ్లికూఁతురు కులగోత్రములు దెలుపుటకును నోలినిర్ధరించుటకును నాఁడు పూర్వము వారుండవలయును. తలిదండ్రులుండవలెను. వారు లేకున్న నన్నదమ్ములుండం?

వలెను. వారు లేనిచో బంధువులుండవలెను. వారును లేకయున్న మిత్రులుండవలెను.

అస్మత్ బే:--(కినుకచేఁబండ్లు గొఱికికొనుచు) మీరుపలికిన వారేను లేనిచోఁ బెండ్లి నిలువవలెనా?

ముల్లా — అట్టిసమయంబునఁ గన్యయే సభకు వచ్చి మాయెదుట నిలిచి మేమడుగు ప్రశ్నలకునుత్తరము లివ్వవలెను.

ఖావర్ బే:—ఇది శాస్త్రసమ్మతమైయున్నది.

హైదర్ బే:-నిజము నిజము ... అటుకాదేని మర్యాదలకు భంగమౌను. చేయను వెనుదీయరుగదా.

అస్మత్ బే:--(కోపముతో) ఈపలువపలుకులతోఁ బ్రయోజనమేమి? ననుఁబోలు శీలత కలీనత మాన్యత గల గొప్పయధికారి నీచవర్తనకుఁ లోఁబడునని తలంచితిరా?

ముల్లా:— ఏమయ్యా! శాస్త్రనిబంధనల ననుసరించునపుడు మానమర్యాదలమాటలేల?

అస్మత్ బే --అటులయినఁ బెండ్లికూఁతురు సభకురా నవశ్యమా? నామాటవాసిపైఁ బెండ్లికార్యంబు నడపరా?

ముల్లా.— శాస్త్రోల్లంఘన యొనరింపఁజాలనైన నేము నడుపఁగాము.

అస్మత్ బే.--(కోపముతో "లతీఫా" యని యఱచును.)

(లతీఫా ప్రవేశము.)

లతీఫా! సభకుఁ బెండ్లికూఁతురు రావలయునని వీరు గొట్టికొనుచున్నవారు. పిలిచికొని రమ్ము. సమయమువచ్చినపుడు గాదనయినం గొలువవలెను. అనువుగానిచోట నధికుల మన్నం బ్రయోజనంబేమి?

(లతీఫా నిష్క్రమించును.)

ముల్లా:— (అస్మత్ బేగునుజూచి) ఏమయ్యా! మానమర్యాదలు వీడి మాటలాడితివి? నీకు శాస్త్రమింత నిర్లక్ష్యమాయెనా? నీవును మాబలె మహమ్మదీయ మతస్థుఁడవుగావా?

అస్మత్:— నే నేమతస్థుఁడనైన నేమి? నాపైగౌరవములేక నాస్త్రీనిసభకు రమ్మనుటేమిపని? మంచిది. సమయము సాధించుకొనుచున్నవారు. [లతీఫా కృత్రిమవధువును పిలిచికొనివచ్చును. కృత్రిమకన్య ముసుఁగిడికొని సభకు మారాభిముఖమై నిలుచును.]

అస్మత్ బేగు:—(ముల్లానుఁజూచి) కన్యవచ్చినది. ఏమియడిగెదవో యడుగుము.

ముల్లా:— మంచిదండీ యడిగెదను (అనుచుఁబుస్తకమిచ్చి కన్యదిక్కుఁజూచి). ఏమమ్మా! నీవీ "అస్మత్ బేగును" బెండ్లియాడ సమ్మతించితివియా?

పెండ్లికూ:— సమ్మతి.

ముల్లా:— ఓలియెంత.

పెం॥ కూ॥—నూరు వరహాలు.

ముల్లా:— ఎవ్వఁడివ్వవలెను.

పెం॥కూ॥— తండ్రి.

ముల్లా:— నీ పేరేమి.

పెం॥కూ॥— రఘు. కాదు. కాదు. జోరియా.

ముల్లా— [తలయూఁచి] నీవయినేమి.

పెం॥కూ॥— నలుబది. కాదు కాదు కాదు. పదారేండ్లు [ముల్లా సందేహముతో హైదరబేగు ఖాదర్‌బేగుల మోము చూచుచు వారుతమ సందేహము తెలియఁజేయునటుల తలయూఁచె దరు.]

ముల్లా:— నీతలిదండ్రుల పేర్లేమి?

పెం॥కూ॥— (ఆ॥గ॥ చిక్కితిని. అడిగి తెలిసికొనుటకు మఱచిపోతిని)

(ప్రకా.) తలిదండ్రులపేర్లు పలుకుట మా కులమర్యాదగాదు.

ముల్లా:— ఏమీ! తలిదండ్రులపేర్లు చెప్పఁగూడదని యేశాస్త్రములో నెచటనులేదు. [అన్వర్‌బేగు దిక్కుఁజూచి] ఏమండీ! జననీజనకులపేర్లుదెలుపుట విధాయకము. నిషిద్ధవిధి యెచటను లేదు. కన్యయజ్ఞాత మాతాపితృకయయ్యెనేని సభలో మోముముసుఁగువిప్పి గుర్తింపఁదగిన చిహ్నలన్నియును వ్రాసికొనవలెను. అటు నేయుట సమ్మతమా?

అన్వర్‌బే:—(కినుకచే) ఓరి ముసలిముండకొడుకా! ఖాజీయనియెద్వినాదార మోముఁజూతునందువా? ఛీ పలువా! తులువమాటలాడకు. నాయిలువెడలుము.

(హైదరుబేగు, ఖాదర్‌బేగు, కోపంబుతో లేచి)

హైదరు:—ఏమీ! అన్వర్‌బేగు! తలక్రొవ్విమాటలాడెదవు! పొగరా? ముల్లా ముసలియని నిర్లక్ష్యమా? ముల్లా ముదసలియైనను మతము ముసలిదియా? మానమర్యాదలకు ముసలితనమువచ్చెనా? ఇచటనుండు మేము పౌరుషహీనులని తలంచితివియా? మతగురువును మతకరింపఁజూచెదవా? అధికారమున్నదని నెమలివలె నిక్కిగర్వించిమాటలాడితివేని నీకండలు తుండ్లుగా నఱకుదుము. తలిదండ్రుల నామంబుచ్చరింప లజ్జించుమానిని యొకమానినియా? ఇదిగో దీనిముసుఁగుఁ దీయుదుము. పౌరుషముండెనేని నీశౌర్యముఁజూపుము. మాతరవారమున కాహుతిగమ్ము [అనుచుఁగన్య మోముముసుఁగుఁ దీయుదురు]

రఘునా:— ఛీ! ఛీ! చండాలులారా! నాసిగ్గుచెడిపితిరి. [అనుచుఁబరుగిడును.]

ఖాదరు:— ఓరీ! నీచాధమా! ఇట్టికృత్రిమోపాయంబులచే నెవరికొంపలు గూల్పనెంచితివి? కపట వర్తనలు సార్థకఫలములిచ్చునా నీ ముఖావలోకన చేయందగదు. [ముల్లానుఁజూచి] ముల్లాగారూ! ఈ పాపియింట నిలువఁజనదు. లెండు పోవుదము.

(నిష్క్రమింతురు.)

(అన్వర్‌బేగు చింతచేఁదలవంచికొని యాలోచించుచు.)

అన్వర్‌బే:—[స్వగతము] హా! పనిచెడెనుగదా? ఏమిసేయుదు? మర్యాద మూడుకాసులకుఁబోయెను. సరివారిలోఁ దలవంపులయ్యెను. దుష్ప్రవర్తనచే సత్ఫలము కలుగునా? అధికారగౌర వము సైతముతగ్గెనుగదా?

సీ. అధికారగౌరవ మాఱడిపాలాయెఁ
గులకీర్తి మూడుకాసులకుఁ బోయె
సరివారిలోపల సడికి నాకరమాయె
వనితలలోఁదలవంపులాయె

ఇలువన్నెవాసియు నలినమై పోయెఁ
వలిదంప్రములు నుగ్గునుగ్గైపోయె
కానివారికి నోటికావరమెచ్చెను
శీలసంపన్నత కాలిపోయె

గీ. పోని పోయినదెల్లను బోవనిమ్ము
గతమునకును దుఃఖపడ నేల? గలుగఁబోవు
కార్యసాధనఫలమెల్ల గాంచకొఱకుఁ
జేసి ముదమున మునిఁగెద హాసమున.

హా! ఏమయినను దగ్గనిమ్ము. ఏమయినను బోనిమ్ము. మానము చెడనిమ్ము. కులము నాశనము కానిమ్ము. మతము చితిఁగలయనిమ్ము. పేరుకీడుగానిమ్ము. అధికారము వృథగానిమ్ము. ప్రాణముపోనిమ్ము. ఆ జోరియా సంగమసుఖానుభవము కలిగినంజాలును! ఈ రాత్రియే యొనఁగూడవలెను. పెండ్లియెన్నఁడైననేమి? ... హా హా! [ఆలోచననభినయించి] సరి. సరి. బంగరుకు నంగనకు లోఁబడని వాఁడెవఁడు? కైబావిముల్లాకు ద్రవ్యాపేక్ష మెండు. వానింబిలిపించి నా యిష్టాను సారంబు కార్యంబు నెరవేర్చుకొనియెద. (జోహరాయని యఱచును)

[జోహరాను ప్రవేశము.]

జోహరూ! నీచేతికొక జాబిచ్చెద. కైబావికి వెళ్లి యచ్చటి ముల్లాను బిలిచికొనిరమ్ము. నీవెంట వంద రూపాయలు తీసికొనిపొమ్ము. అతనికిమ్ము. అతఁడు వచ్చునంతవఱకు నచటనే యుండి పిలిచికొనిరమ్ము. (అనుచు జాబువ్రాసి జోహరాకిచ్చును జోహరాయుచితముగ నిష్క్రమించును.) [రఘునాథుఁడు అబూబకరను ముల్లావేషమును దాల్చి ప్రవేశించును.]

అబూక:— అస్మత్ బేగుగారు! వందనంబులు. మీరేల పిలిపించితిరి? ఆముల్లా మీకుఁ బెండ్లి చేయఁడాయెను. వాని యబ్బనేను జేసెద. నాకెవరడ్డపడిరెవరో చూచెద. మీరు చక్కఁగాఁ గూర్చుండుడి (అనుచు నిలిచియేమేమో గొణుగుచు) ఏమండీ శుభముహూర్తంబున గుడ్లగూబలు గూసెను వింటిరా? అపశకునమిది.

అస్మబే:— ఛీ ఛీ! ఇట్టిగుడ్లగూబల యీలలా నా సుఖకంటకములు? వానిని సరకుసేయకుము. మంత్రములు రాకున్నను దంత్రముల పలుకులు గట్టిగఁబలికి పెండ్లిగానిమ్ము. (ఏమో రెండు మంత్రములు లోఁగా వినఁబడులాగున యుచ్చరింపుమని చెవులోఁబలుకును.)

అబూకర్:— (గట్టిగా) నోటికివచ్చిన మాటలన్నియు దీర్ఘముతోఁ బాడును) గృహములోనుండి జోరియాలేదు. జోరియా మాయమాయెను పోయెను. అనియఱతురు.)

అస్మత్బే:— (తెచ్చపడి) ఏమీ! ఏమీ! ఏమీ! జోరియా పోయెనా? పోయెనా? ఎక్కడికిఁబోయెను? ఎవరువచ్చిరి? (అనుచు ఇంటిలోఁబోయి నలుదిక్కులంజూచి మరలవచ్చి) అయ్యో! నా ప్రాణమా! జోరియా! జోరియా! [అనుచు మరల నలుదిక్కులంజూచి] ఏవరురా ఘటులు! (అనియఱచును కేకలువేయును.)

(ఘటులుండియు మెలగుచు నిర్వికారచిత్తులై లేచి వత్తురు.)

ఓరీ బంట్రౌతులారా! కావలియుండక కంపట్రొల్లు మత్తుగొని నిద్రించితిరా? నా ప్రాణప్రియను బోగొట్టితిరా? (అందఱిని దన్ని) ఛీ ఛీ. పంచనాథములారా! ఆ మత్తకాశినిని నిర్బంధించి మీరు పంపకతేనిగాని మీ కుత్తుకలు నా కత్తికి బలియగుచుండును. పొండి. ఇచట నిలువకుండు. (అందఱు నిష్క్రమింతురు) (రఘునాథుని జూచి) ఈ నీచులు మత్తుగొలుపు చుట్టను సయినం బొగత్రాగి నిదురపోయిరి. నీవు వారిని పంపించెదవు. నీవిచట నుండుము (నిష్క్రమించును)

రఘునా:— (స్వగతము) నీ కింతటి బుద్ధి యున్నదని యెఱుఁగను బలాత్కరించు వాఁడను గాను. చెడె కుంటును? పెట్టుకొనుటకై నే నిచటఁ జిక్కితిని. నా గుట్టు బయల్పడెను. ఇఁక నెట్టియుక్తు లున్నవో? ముక్కుపాలమారుగాదా? రాజుగారికిఁ దెలిపి నన్నెన్ని ప్రాణహత్యలపాలు చేయునో? ఏమి సేయుదు? దారిద్ర్యము దుఃఖభాజనము. దుష్టకార్యములకు దారిఁ జూపు చుండును. ఇంతటి పనిపూని నిష్ఫలుఁడనైన నీ కేమయినను దుప్పో? తప్పుపంపునో? ఆఱువి పాలైతిని. కొంటికిఁ జెడిన రెండునైతిని. దుస్సాంగత్యఫల మిప్పుడనుభవమునకువచ్చె. "వాసస్థిరక్రియ లేకన్న రుపద్రవను భూపాలుతే" యనునది తప్పునా? చేసినతప్పుఁ జిక్కపెట్టుకొనక తీఱును గదా? మెల్లన ముల్లు పయనరించెద.

(అస్మాఁ బేగు ప్రవేశించి యొనర్పటుంబుకొఁ దిరుగుచు.)

అస్మక:— హా! జోరియా! జోరియా! ఇఁకెక్కడి జోరియా? పోయెను. రంగానాయకుని చండాలుని యాధీనంబాయెను. అయ్యో! చేకడివాదప్పె. పలవేసిగాలిపట్టినట్లయ్యె (పండ్లుఁ గొఱుకుచు) ఆపాపాత్ముని కృత్యంబిది. వాఁడు నా చేఁజిక్కియుండినఁ గండలు చెక్కియుండనా? ఇపుడేమనికొని యేమి ప్రయోజనము? హా హా జోరియా! జోరియా! నిన్ను వదులుట నా ప్రాణమువదలుటయోగదా? నీవియోగంబు నా కనలసంయోగంబేకదా? హా హా! ఇఁకనే నెటుమనుదు? చిలుక బూరుగపంటికాశించినట్లాయెను. నేనొకటి దలఁచితి. దైవంబు వేఱొకటి తలఁచె. ఏమందును? దీనికిఁ బ్రతిక్రియ నొనర్పవలెను. (ఆలోచించి) (రఘునాథుం జూచి) రఘునాథా! నీవు వెళ్లుము. మరల నేఁ బిలిపించినపుడు రమ్ము.

రఘునా:— నా రు రు రు పాయ యలు.

అస్మక:—హు హు! వెళ్లిపాయలు. మంచిది పొమ్ము.

రఘు నా:—మంచిదండి. మీకిపుడు మనస్సమాధానంబు లేదు. పోయివచ్చెద.

[ఏమేమో గొణుగుచు నిష్క్రమించును.]

అస్మక:— [స్వ॥గ] [ఆలోచననభినయించి] చోరాగ్రేసరుఁడైన కల్లూనాయకునకు రంగానాయకునకు జాతిద్వేషము. కల్లూనాయకుని చౌర్యాదిక్రూర కృత్యంబులకు సర్వాధికారంబునిచ్చి జోరియాను దెప్పించెద [అనుచు జాబువ్రాయుట నభినయించి అల్లీయన యజమను సేవకుఁడు వచ్చును వానింజూచి] నీవీజాబు రహస్యముగానుంచికొని వాయువేగమనోవేగమునంజని కల్లూనాయకునకిమ్ము.

అల్లీ:— చిత్తము. (అనుచు జాబందికొని నిష్క్రమించును.)

[నిష్క్రమము]

శ్రీ

చాందుబీచరిత్రము.

తురీయాంకము — ప్రథమరంగము.

సుల్తానా చాందుబీ - కరీమున్నీసా - యక్లాస్‌ఖాన్ - అమీన్‌ఖాన్ -

ఆల్మేడ - హైయాలుఖాన్ - పీరుసాయిబు - మొహషాక్‌ఖాన్,

పైని కోటబురుజు.

చాందుబీ:—మ. వినుఁడీ! కాలవిపర్యయంబున మహావిశ్వాసము న్బొందుచున్
మనపాశ్చాత్యులఁ బెట్టు ... గుటుల్ మంత్రాదికార్యంబులన్
మన మొప్పన్గఁ దీర్చుచున్ ఘనులుగా మాంత్రికులంబోలె; యా
జనులున్ దల్పమిఁ గాంక్షభాగమున రాజద్రోహులౌ దుష్టులన్.

ప్రియసోదరులారా! దైవానుగ్రహంబునఁ బలిపోటనిక్కి సత్యముగదా మీరాజు. మీ దేహబల బుద్ధిబలములుగదా యీపట్టణమునకుఁ జెప్పరి కోటలుగాఁ గలిగి రాజ్యమును రక్షించునవి? మానుండి కలకాలంబు సకల సంపదలంది యుంకగలారనంబు మాడ్కి మాకు నీడుదలఁచిన మహాత్ముం డిట్టులుముల్క వడిన యపయశమెల్లఁ ద్రిప్పిన ద్రోహం గునే? వప్రముఖద్వారంబునఁ గట్టఁబడి వాని శిరముఁ జూచినవారంతయు వానిం దిట్టకుండురే? వానిఁబొందిన దుష్కీర్తి మనరాజ్యంబున మరలనెవరిఁ బొందకపని దైవమును భజించెద.

కరీమాయు:—తల్లీ! అకలంకంబగు నీయాస్తికత నీ నీతివ్యావలంబన నిర్భాగ్యధర్మ పశ్చాత్తాపబుద్ధి యీ మొదలగు నిర్మల గుణంబులు నినుఁబొందియుండ రాజద్రోహుల వంచనలు నిన్నేమి సేయును? రాజద్రోహమను దావాగ్ని నీసుగుణ శీతలవారిచే నివారింపఁబడుఁగాక. దుష్టాత్ముల దుష్కృత్యఫలంబు చిరకాలంబు వారేయనుభవింతురు. క్రూరాత్ముల ద్రోహాలోచన లిప్పు డపుడీరీతి వెలిపడుటయ రాజ్యమునకు క్షేమము. గర్భస్థమగు జ్వరాంకురము వెలివడినఁగదా మనుజుఁడు తగినయౌషధ సేవనచేఁ దన్నాశనంబునకుఁ బ్రయత్నించును? అటుగాక యింత రించెనేని దేహక్షయముగదా ఫలము? దేహమందలి చెడురక్తము స్ఫోటకరూపమున బహిర్గతమైనఁగదా దేహమునకు నారోగ్యము? దేశమును దేహముంబలె నంగాంగరక్షితముగదా?

యక్లాజ్:— తల్లీ! దేవతలున్నఁ బిశాచములు లేకయుండునా? వాడయుండిన వెలివాడ లేకయుండునా? కీడుమేలులు రెండును దైవసంకల్పజనితము లేమొ. చందనవనమున్నచోటఁ గంటకబృందముం డదా? జనులలో నొకనికి మోదానుభవము మఱియొకనికి ఖేదానుభవము. చంచరీకము

పూవులుగోరును వంచకము శవముగోరును. ఈపాపికలి కాలంబునఁ గీడాదరించువారనే కులు. నరకమునకు నవద్వారములు నాకమునకొకటియ కీడుచేసినవాఁడు మేలుఫలమంద నేరఁడు. అరఁగదచేదుక్కు గుండు మింగిన నఱుఁగునా?

ఉ. కీడు పలంచువాఁడెప్పుడుఁ గిల్బిష కీలల మానసంబునుఁ
గాడుపఱంగఁ జేసికొని కష్టములొందుచుఁ గుందు, వానినిఁ
జూడఁగఁ బాపకర్ముఁడని జూడరు పుణ్యులు నామమైన నో
రాడఁగఁ జేయ రాయధముఁడాయువునుండిన లేనివాఁడుగా.

తల్లీ! ఇట్టిరాజద్రోహులు నామంబు నుడువనేల? కార్యభాగంబు విచారించికొందము.

చాందుబీ:—నిజము నిజము. ఇస్మాల్ మరణానంతరము వానితండ్రి "బూరక్" గారధికసేనతో యుద్ధంబునకువచ్చు సన్నాహంబున నున్నారని నిన్ననే మనరాజాగారు జాబువ్రాసినారు. మనసేనయత్యల్పముగనున్నదఁట. ఇచటనుండి సేనఁబంపునటులయానతిచ్చినారు. సేనసిద్ధముగనున్నయది. సేనాధ్యక్షునిగ నెవనిఁబంపవలెనను విషయ మిప్పుడు విచారణీయము.

యక్లిజ్:— తల్లీ! యీవిషయంబున నాలోచనయేమి? కూరుఁడాబిస్సుఖాన్ యున్నవాఁడుగదా? వానింబంప సందియంబేమి? (పూర్వభాగమునకున్న యాబీసీనియన్ సేన లేచి! కూడదు కూడదు రాజద్రోహివాఁడు. దండనార్హుఁడు. హంతవ్యుఁడు అనుచుండ యాఖూట్ ఖాన్ చాందుబీ సింహాసనము సరసుఁజేరి.)

యా॥ఖాన్:-తల్లీ! ఇదిగో నామనవి (అనుచు లేఖనందించుచుండ)

హై॥ఖాన్:-ఏదీ! అజాబితుదెమ్ము. దూరమున నిలువుము. సంస్థాన మానమర్యాదలు నీకుండవలెనువా?

యా॥ఖాన్:-ఉండవయ్యా! కొత్వాల్! సంస్థానమర్యాదలు నీకంటెను నాకు బాగుగఁదెలియును ఈ లేఖను మనతల్లిగారేయందవలెను. మీకెవరికి నధికారంబులేదు.

హై॥ఖాన్:-(కోపమున) నీవిట్టియధిక ప్రసంగముసేసితివేని యిచటినుండి గెంటించెద.

యా॥ఖాన్:-ఏమీ! చేతఁగత్తియున్న ఆబీసీనియన్ భటుఁడెవ్వఁడు నీకు వెఱవఁడు.

చాందుబీ:—(యాఖూటునుజూచి) యాఖూట్! నెమ్మదిగామాటలాడుము. నాయెదుటనా మీపోట్లాటలు? మీమీవాక్పారుష్యంబులు? (హైయాత్ ఖానుంజూచి) ఏమీ! నాబహిఃప్రాణంబులుగనుండు నాసేవకుల లేఖలు నేనందఁగూడదా? ఇట్టితుచ్ఛవిషయంబున నిచ్చయించు మర్యాదస్థాయిగా నిలుచునా? (యాఖూటునుజూచి) ఏదీ నీలేఖఁదెమ్ము?

యా॥ఖాన్:-(లేఖనందించి) తల్లీ! న్యాయపరిపాలన నపేక్షించెద. న్యాయమిచట దొరకదేని న్యాయమునందుదారి నేనేయరసెద.

చాందుబీ:—యాఖూట్! నీవిపుడాగ్రహావిష్టుండవగుటచే విగతవివేకత నభినయించుచున్నావు న్యాయపరిశీలనఁజేసెద. నెమ్మదినుండుము. (లేఖను కరీమ్‌యుద్దీన్ ఖష్టిపద్దనిచ్చి) మంత్రిగారూ! యీలేఖనుచదువుడు.

కరీమ్:— యుద్దీన్‌ఖష్టి—(లేఖవిప్పి) ఘనతఁజెందిన సుల్తానా చాందుబీగారిచరణసన్నిధికి సేవకుఁడు యాఖూట్ వినయ విధేయత విన్నవించుమనవి. మాతా! తమయానతి శిరసావహించి

ఇల్లాజుఖాన్, అలీసుఖాన్, యనుసేనానుల క్రింద నుపసేనాధ్యక్షుఁడనై ఖండనంబొనరించు తఱి "అలీసుఖాన్" యనురాజద్రోహి పరరాజపక్షమూనియో యిల్లాజుఖాన్ పైఁ దనకుండు చిరకాలాతిశయానూయతఁ జేతనో యతనిని నొంటరిగానుండినపుడు పట్టిచంపెను. శత్రురాజ సేన యుద్ధి పైఁబడినప్పుడు పిఱికియై వెఱచిపఱిగిడెను. అట్టితఱి మనసేన వెఱచఱచి పటాపంచలై దిక్కుదిక్కులకు పఱుగిడిరి. మీ సేవకుఁడు ధైర్యమూని ప్రాణంబులైన సరకుసేయక పాఱినసేనను మరలఁగూర్చి పరభటులఁ బ్రాణావశిష్టులఁ జేసివచ్చెను. అట్టిరాజద్రోహిని నీచాధముని మరణార్హుఁగఁ జేయక మన్నించుట రాజమర్యాదకు లోపము.

తమవిధేయుఁడు

యాఖాన్.

చాందుబీ:- ఏమీ! ఏమీ! తల్లిని పిల్ల, పిల్లనుదల్లి నమ్ముటకష్టమగు కాలమువచ్చెను. పౌరుషమే యుగ్గుగాఁ బెఱిగిన శూరుఁడా భీరుఁడయ్యెను? ఉక్కుగుండు మెత్తపడెడి తఱి తటస్థించెను. (అలిస్సుఖానునిఁజూచి) అలిస్సు! నీవు రాజద్రోహివై యీసంస్థానాభిమానిని సేనానినిఁ జంపి కలనుకు వెఱచి కాందిశీకుండవైతివఁట. నిజమేనా?

అ॥ ఖాన్:- (లేచి వందనంబిడి) తల్లీ!

చ. దురమున వెన్నుఁజూపెనను దూషణకు న్గుఱియౌనె శూరుఁడీ
ధరణిని? నేను నాజివిడి దర్పము దప్పితినన్నఁ బొఱవే
గిరులు నిజస్థలంబులను గీడ్వడి వీడుచు? నింగిక్రుంగదే?
శరనిధులెండవే? శిఖకిశైత్యముపుట్టదె? వాయువాడునే!

కన్నతల్లీ! అన్నమిడిన యింటికిఁ గన్నమిడఁదలంతునా? ఈ గుఱువవలుకులా ప్రామాణికంబులు? ఇల్లాజుఖానుకు నాపైవైరమెంత యుండెనో నాసేనను నానుండి విడిదీసి తన యీటెచే మరణాంతకరమైన పోటుఁబొడిచెను. దానికిసైఁచి నాకరవాలంబున నాద్రోహి శిరంబుఁదఱిగితి. ఇదిగో వానియీటెపోటు! ఈ గాయమునుండి రక్తము ప్రవాహముగ స్రవింప మూర్ఛిల్లితి. నామిత్రుఁడు రంగానాయకుఁడు నన్నెత్తికొనిపోయి జలదుర్గమునకుండు దర్వీషుగారి గృహంబుఁజేర్చెను. అచట దైవానుగ్రహంబున నీపాదరిగారి యౌషదసేవన చేతనో దర్వీషు మనవరాలి మహదుపచార మహిమవల్లనో బ్రతికితిని.

కరీమయుద్దీన్ ఖిష్టి:- ఏమీ! నాస్తికులగు నాజరీను జాతివారియౌషదము నీవు సేవించితివా? వారు గో మాంసమును దినువారు కాదా?

అశ్మీడా:—(కినుకతో లేచి) ఏమయా అటుదూషించెదవు? గోమాంసంబున దుర్గుణమేమున్నది? నాజరీనులు నాస్తికులెటుల?

చాందుబీ:- (నఖాస్తారులఁజూచి) ఏమీ! మనమిపుడు మాంససేవనయందుండు గుణాగుణములను జర్చించుటకా యిటు గూడితిమి? వలదీవాదము. (కరీమయుద్దీన్ ఖిష్టినిఁజూచి) ఏమండీ! మీరాడినమాటనుండి ఫలమేమి?

సీ. మాంసాశనాది దుర్మార్గసమ్మోదులీ
యవనులంచని ద్విజు లాడరేమి?
మంత్రశుద్ధివిహీన మాంసభక్షకులని
తురకలు శూద్రుల దూరరేమి?
శవమాంసభక్ష కోత్సవులని శూద్రులు
పుల్కసులను వెలిబుచ్చరేమి?
మూషకాద్యామిషామోద పుళిందులఁ
గేడించి వెలివారు చూడరేమి!

గీ. మాంసదుర్గుణ మాదిని మాటుపఱచి
భక్షణావిధివిధుల సంరక్షణముగ
శుష్కకలహములను బెంచి చూడనగునె?
వలదుసభలోన మతభేదవాద మింకను.

ఇట్టి మతభేద వాదములింకఁ జాలింపుము. అవి దేశమునకు హితములు కావు. మఱియుత ములు కావు. (అలిస్సుఖానును జూచి) పిమ్మట నీగతి యేమయినది?

అలిస్సు:— తల్లీ! యీపాదరిగారు పై చికిత్సచే గాయము మాపిరి. కొన్ని దినంబులా యిల్లాజూఖాన్ ఘోరరూపంబు నా కట్టెదుటఁ గట్టినట్టగపడుచుండెను. ఆ మహానుభావులయిన దర్వీషు గారు తమ మహామంత్రబలమున నాకరమునకొక తాయెత్తుగట్టిరి. ఇదిగో యాతాయెత! [అనుచు పిచ్చికంటికి ముడిచికొని క్రిందఱుంచు.)

సుల్తానా:— [తాయెత విప్పిచూచి] ఏమీ! ఈతాయెత దేవవిద్య నేర్చిన మహానుభావునిచే వ్రాయఁబడినది. ఇంతటిమహానుభావుండు పూర్వమీ సంస్థానములో సైదాలీ దర్వీషుగారుండిరి. అతివ్యయమంత్రము పెూపొసనుండా ఖిమగ్వ్యాశారదుండు దక్షుద్వయంబుఁ బిచ్చి రాజాగారిచే ప్రసిద్ధంబది యొచ్చటఁబడిదచ్చెనో? అంతటిమహిమాతిశయుని మనమెచ్చటఁ గనఁగలము?

అలిస్సు:— ఆమహానుభావుఁడే నాకీతాయెతఁ గట్టినది. అక్కృపామతి యింటనే నేనుండినది. ఆ యఘ వినాశకుని ముద్దులమనమరాలే నాకంతటి యుపచారం బొనరించి శరీరారోగ్యంబు నార్జింపఁ జేసినది. ఆమహానుభావుని యూవదశే బాగాయము మాన్పినది.

సుల్తానా:— ఏమీ! సైదాలీ! దర్వీషుగారు బలదుర్గమున నున్నవారా? నా బాల్యమిత్రులుగదా వారు? అకటకటా! వారెట్టికష్టము లనుభవించిరి?

సుల్తానా:— అట్టిమహానుభావులు మాసంస్థానమునకు దూరమైయుండు టేమి? వారిని విచటికిం బంపు లాగు జాబువ్రాయుఁడు. (యాఖూటును జూచి) యాఖూట్! ఈనేరం బాలిస్ఖాన్ జేసి నాదుమటకు సాక్షులున్నారా?

యాఖూట్:— ఉన్నారు. ఉన్నారు. పూర్వదిశాభాగమునమన్న తమసేవకులందఱు సాక్షులు.

సుల్తానా:—(అలిస్ఖానుజూచి) అలిస్సుఖాన్! నీవరకు సాక్షులున్నవారా?

అలిస్ఖాన్:— మాతా! నాపరంసాక్షిగా రంగానాయకుఁడొకఁడవ్వఁడుండెను. పల్లకారి కృత్యంబులు తెల్లంబుగాఁ జూచు దైవంబొకఁడెల్ల సమయంబుల నెల్లెడల నున్నవాఁడు. చిరకా

లాను గతంబును శూరధర్మంబునుగను ద్వంద్వయుద్ధంబున న్యాయాన్యాయంబులు ఘోష నులకు దైవంబు గనుపఱచుచుండును. శూరవృత్తికి హితమార్గంబు ద్వంద్వయుద్ధంబు.

కరీమ:— ఇదియ దైవసమ్మతము. మతసమ్మతము. శాస్త్రసమ్మతము. కావున నిది యవశ్యాచరణీయంబు రాజస్థానమున దేవతాసాన్నిధ్యముండును.

యక్లీజు:— ఇదియే సభాస్తారులకు సమ్మతము.

యాఖూట్:- అవిస్సుఖాన్ రాజద్రోహి కావుననీచుఁడు సరికానివానితో ద్వంద్వయుద్ధంబుఁగూడదు.

(నేనలేది సిగ్గులచేటు సిగ్గులచేటని కేకలువేయును.)

అవిస్సు:— (యాఖూటునుఁజూచి.)

మ. తగునే? యో యధమాధమా! వెఱచి నీధైర్యంబుఁబోనాడి మే
లగు శూరత్వము వీటఁబుచ్చి మతమర్యాదల్గన న్వీడుచున్
మగువన్ బోలుచు మాటలాడెదవు ఛీ! మాన్యంబె? యీరీతి నీ
కగునే? రమ్ము కృపాణమున్గనుము దేహంబంట సోకించెదన్.

ఓరీ! నీవు పౌరుషాధికుఁడవేని శూరజన్మంబున జన్మించితివేని న్యాయాభిమానివేని యిదిగో నినుఁదాఁకెడు నాకరవాలధారకు బదులిడుము (అనుచుఁ గత్తికొనఁదగిలించును.)

యాఖూట్:-(మండిపడి.)

ఉ. కావరమేలరా? కనర! కండ్లను నెక్కిన క్రొవ్వుఁ దించెదన్
జావున కాయతంబగుచుఁ జక్కఁగనిల్వర! నీదు పెద్దలన్
భావమునన్ స్మరించి హిత బంధుల నిప్పుడె చూచిరార! నీ
వీ వసుధాతలంబిఁక మఱెన్నఁడు గాంచ నటంచు నెన్నరా.

ఓరీ! రాజద్రోహీ! ఇంతకావరమా? మూండిడినకాలు వెనుకకుంధీయుము. ఈముష్టి ఘాతం బోర్చినంగదా నీవు బ్రదుకుట? (అనుచుముష్టిచే నైదఁపైఁదన్నును.)

అవిస్సు:— ఇదిగో బదులుకు బదులు! ముష్టికిముష్టి. [అనుచుఁదన్న యాఖూట్ క్రిందపడును] ఓరీ! దురభిమానీ! దుర్గర్వీ! ఒక దెబ్బకునోపనివాఁడవు నీవా కూయుఁచున్నది నాతో మార్కొనఁ దీరుఁదవు? నీవాలుక యిపుడు తెగఁగోయుదునా?

హైదా:— [లేచి] అవిస్ఖాన్! నీదెబ్బ వెంబడిని వానిప్రాణంబుపోయినది. నేరంబు నీకు సాహాయ్యుఁడై యున్నవాఁడు. న్యాయము నీయందున్నది. నీ తేనేరంబోనర్చుదని సుల్తానా చాందుబీ రాణీగారు నిర్ధరింతురు. [క్రిందపడిన యాఖూట్ నుజూచి] (స్వగత) వీనిప్రక్కన నొకమూటయున్నది. దానిని వశపఱచికొని పీనినైత్తించెద (అనుచు మూట వశపఱచుకొని భటులను బిలువఁగొందఱువత్తురు. వారింజూచి) పీనిం గొనిపొండు.

భటులు (చిత్తమనుచు వానినిమోసికొని పోదురు.)

హైదా:— తల్లీ! ఈద్రోహి సరస నొక కాయితముల మూటదొరికెను. ఇచటనుంచెదను (అనుచు మూటసింహాసనము వద్దనుంచును.)

చాందుబీ:— [కార్యదర్శి దిక్కుఁజూచి] వెంకోబా! ఈ కాయితములను జదువుము.

వెంకోజి:—[ప్రారంభమున డాన్ డియాగో యిన్నూలుముల్కు పేరవ్రాసినజాబు చదువును] [ఈజాబు ప్రథమాంక ప్రథమరంగమునందున్నది. దానిం జదువవలెను.]

సుల్తాన్:—ఏమీ! ఈ డాన్ డియాగో యెవ్వఁడు?

అల్మేడా:—తల్లీ! అతఁడు ముదగల్లులోనుండు పాదరి. నాపైనధికారిగానుండి నాకెన్నియో యపకృతులొనర్చె. నాసోదరి మేరీ మానభంగమునకుఁ బ్రయత్నించె. ముదగల్లు నవాబుగారి కృపచే నీసాన్నిధ్యంబుఁ జేరి బ్రతికినారము. ముందు మాగతి యేమో?

రాణి:— పాదరీగారూ! మీరు భయపడవలదు. డిల్వారుఖాన్‌గారు మీవిషయమునఁ జక్కగా వ్రాసినారు. విచారణకు మీరు గోవాకుఁబోవుటకుఁ గాగిదములన్నియును బంపెదము. [కార్యదర్శిం జూచి] రెండవ కాయిదముఁ జదువుము.

ప్రియసోదరుఁడగు యిన్నూలుముల్కుకు వందనంబు లాచరించి జలదుర్గం నవాబు అస్మన్‌బేగు వ్రాసినజాబు.

సోదరా! మనమిత్రుఁడగు యాఖూట్‌ఖాన్ వెంట మీరుపంపినజాబందితి. ఇటీవల నేను ముదగల్లుకుంబోయి రహస్యముగా డాన్ డియాగోయను పాదరితో మాటలాడితిని. గోవాయధికారుల తోడ్పాటు దుర్లభము. ధార్వాడ రాష్ట్రంబును నాలుగులక్షల దీనారములు నిచ్చినచో నాలుగువందల భటులతోవచ్చి రాణీగారినింజంపి బీజాపూరు వశపఱచి, కొను విషయమునఁ దనయావచ్ఛక్తి వినియోగపఱచెదనని యతఁడు వాగ్దానమిచ్చినాడు. ఇతఁడు కడుధైర్యశాలి పరాక్రమవంతుఁడు. కోటలకు సురంగమువేసి బ్రద్దలుచేయు విద్యలో దక్షుఁడు. ఇతనిక్రిందనుండు పాదరి "అల్మేడా" పిఱికి. వీరిరువురకుఁ బరస్పరవైరము ఆ యాల్మేడాపై నెద్దియో యొక దోషమారోపించి గోవా యధికారులకు వ్రాసినాడఁట. ఇతని సాహాయ్య మవశ్యాపేక్షణీయంబు. మనరాజు తనతమ్ముని ప్రతిగాఁజూచు "అబిస్‌ఖాన్" యీప్రాంత్యమందుఁదనసేనతో విడిసియున్నవాఁడు వానిసేననుండి యనేక భటులకు భూద్రవ్యాది యాశలుగొలిపి విడదీసియున్నవాఁడను. వాఁడుశూరుఁడు గాన నేమరించి తుదముట్టింపవలెను. అహమన్నగరుసేన వచ్చినతోడన జలదుర్గముకోట నిరాటంకముగా వారి స్వాధీనపఱచెదను. బీదూరు గుంపు మనపక్షమవలంబింపను రంగానాయకుఁ డాబిస్‌ఖానుకు ప్రాణమిత్రుఁడుగా నున్నవాఁడు. మనము బన్నిన యితివృత్తమునకుఁ దోడ్పడగినవారి సాహాయ్యమత్యవశ్యము.

జలదుర్గము.

తమమిత్రుఁడు,

అస్మన్‌బేగు.

[అనులందఱొక్క తూరిగలేచి] ద్రోహము. రాజద్రోహము. మిత్రద్రోహము. అస్మన్‌బేగు శిరఃఖండనంబు సేయవలయును. మాతా! సెలవిమ్ము.

భటుఁడొకఁడు:—క. తలనఱకెద గొంతియం బలె

మఱియొకఁడు:— నిలువెల్లన్ గ్రుచ్చి యువ్వనించెద

వేఱొకఁడు:— వహ్ని జ్వాలనంబుల నేఁ గాల్చెద

నాల్గవవాఁడు:— నలియఁగన్నొత్తెదను వాని నరములనెల్లన్.

సుల్తానా:—భటులారా! శాంతము. శాంతము. మీరంతటిపనిఁ జేయఁదగిన పరాక్రమవంతులే యగుదురు. విచారింపక నిర్ధయుఁ జేయఁదగదు. [అనుచు సభ్యులంగని] సోదరులారా! మీరు వింటిరి కదా? అంతశ్ఛిద్రంబులెన్ని యుత్పత్తిలెనో చూడుఁడి? రాజద్రోహులెందఱు వెలివడిరో గనుఁడి? నాపుత్రునకుఁ బరమమిత్రుఁడై అబిస్ఖానుకు బంధువై చిన్నతనమునుండి నామన్ననలందిన అస్మక్‌బేగుకే ద్రోహతలంపేల కలిగియుండును?

యల్లీజాఖాన్:—

ఉ. కారణమేమిగావలయుఁ? గల్మషచిత్తుల మానసంబునన్
భూరిగ నీర్ష్యయ స్ఫుటిల భూత మనారతమాని యన్యులన్
వారక నేఁచ నెత్తఁజేని వారక మౌషధమెందుఁ గానమీ
ధారణి దుష్టఖండనమె దానిఁదొలంచెడు దివ్యమంత్రమౌ.

తల్లీ! పరోత్కర్షాసహిష్ణుతయను పెనుభూతము కలుషాత్ముల మానసంబునంబుట్టి శ్రేయస్కాములనెల్ల నేఁచుచుండును. తదావేశచిత్తులు పంచమహాపాతకంబులునైనం జేయ వెఱవరు. పరద్రవ్యాపహరణము కూటసాక్ష్యము వారికి నైజగుణంబులు. అన్యాయదుర్మార్గప్రవర్తన వారికి విష సేవనము. ఎంతటిపుణ్యవంతులైన నొప్పింప వారు వెనుదీయరు. అట్టి వారినింబట్టి తలఁగొట్టి భూభారంబుడించుట భూభర్తల ధర్మంబు కావున రాజద్రోహియగు నాస్మక్‌బేగునకు మరణశిక్ష విధించుటయే ప్రకృత కర్తవ్యంబు. కల్లినపల్లు వెల్వరించుటయు క్షేమము.

చాందుబీ:—సోదరా! నీవు నిజమువచించితివి. అయినను వానింబిలిపించి విచారింపక నిర్ధయుఁ జేయ రాదుగదా? (మీరు కాశీమల్లీదిక్కుంజూచి) మీరుకాశీమల్లీ! నిన్ను జలదుర్గము నకాబు పనికినియమించినాను. నీవు సేనాసహాయమున జలదుర్గమునకుంబోయి అస్మక్‌బేగునుబట్టి వానివద్దనుండు కాయిదపత్రములు స్వాధీనపఱచికొని మావద్దకుంబంపుము. వానిదుర్నడత విషయంబున నెట్టిసాక్ష్యము దొరకినను విచారణకాలమునందు మాయెదుటనుండులాగు సిద్ధపఱచుము. రాజభక్తిమఱవక జనుల యనురాగమార్జించి యధికారగౌరవము గాపాడుము. ఈరాత్రివి బయలుదేరిపొమ్ము.

మీరుకా:—తమయానతి శిరసావహించి యొనర్చెద. సెలవిచ్చినఁ బోయివచ్చెద.

చాందుబీ:—[కార్యదర్శింజూచి] అధికారనియామకోత్తరముఁ వ్రాసి త్వరలోఁ దెమ్ము. కర్తవ్యాంతరము మఱేమియు నిపుడు లేదుగదా? అబిస్ఖానును సేనాధ్యక్షునిగాఁ బంపువిషయంబు నెమ్మదిగ నాలోచించెద.

కార్యదర్శి:—తల్లీ! అటులయిన నిపుడు చేయఁదగినది మఱేమియు లేదు.

[నేఁటికార్యము పూర్ణమాయెనని యరచును.]

అందఱులేచి రాణికివందనంబులిడి నిష్క్రమింతురు.

(నిష్క్రమణము.)

ద్వితీయరంగము.

అరణ్యము. రాత్రి.

కుల్లూనాయకజట్టి (దొంగలగురువు) - యల్లానాయక - అమీరునాయిక
జోడునాయక - రామానాయక - కుప్పూనాయిక, (దొంగలు)

కల్లుముంతకుఁ బ్రదక్షిణ చేయుచు

అందఱు:—సీ. ఆదయామాయుఁ జెపో యాదటనీదులఁ
బ్రోదఁగననిమా ప్రసాదమయ్యె

[కుంచకునమస్కరింతురు]

కల్లులేకయగదా యల్ల నాకంబున
తెల్లకంబగుసుధ చెల్లెఁగడిగ

(అనుచుఁద్రావుదురు.)

యల్లానాయక:—కనర! ముజ్జగములు మనకుఁగట్టెదుటను
గనబడుమదిర సేవనమువలన

(గిరగిరఁదిరిగి క్రిందఁబడును)

అమీరునాయక:—ధగధగమను కాంతి గగనముగప్పిన
జిగిజిగిమణులు నే నెగసితెత్తు

(పైకినెగిరి క్రిందిఁబడును)

జోడునాయక:—ఎన్ని యోతలల పామున్నదిలోపల
చిన్నవానికిఁదెచ్చి యన్నయిత్తు

(నేలద్రవ్వును.)

రామానాయక:-- ఎనిమిదిదిక్కుల నేనుఁగలున్నవి
యబ్బబ్బవాని మా యబ్బకిత్తు

(వరుగిడిపోయి గొయ్యకనిఁబట్టును.)

కుప్పూనాయక:—అసవరుచిఁగోరి యాసురలెల్లను
యీసునవచ్చిరి మోసమాయె

యల్లానాయక:-గీ, కడవదాఁచుడి మఱువక గుడిసె వెనుక
అమీరునాయిక:-- కట్టి కొట్టెద వాని నేఁ బట్టితెచ్చి
జోడునాయక— నిట్టనిల్వనఁ జీల్చెద నిప్పుడేని
రామానాయక:-- పొట్ట బరువాయె వానినేఁబట్టలేను.

[అందఱు సందడి చేయుచుందురు.]

(కుల్లానాయకుఁడు ప్రవేశించును.)

కుల్లా నా॥:- ఏమియీగోత్తం? అయ్యవారు లేనప్పుడు బడిపిల్లలు చెలరేగినట్లున్నది. తప్పఁద్రావి సంత బజారుగోలలె సందడి చేయుచున్నారు. తలలువగలుకొట్టికొనుచున్నారు. (అందఱినిఁ జూచి) ఏమిసందడియిది? చాలుకూర్చుండుఁడి. (అందఱు కూర్చుందురు.) వింటిరా నాయకులారా? ఎన్నఁడును లేక యీనాఁడు జలదుర్గమునవాబుగారు నాపేర నొకజాబు పంపినారు! ఏమివింతయిది?

యల్లానాయక:-ఏమిజాబది? ఏమివ్రాసినారు?

కుల్లానాయక:-అందుఁ దేలున్నదో పామున్నదో యెవనికిఁ దెలుసును? ఎవఁడు చదువవలెను?

యల్లానాయక:-పాపిముండకొడుకు నాతండ్రి వానకాలములో నన్ను జదువవేసెను. చదువువచ్చినట్లెల్లను నదిప్రవాహమునఁ గొట్టికొనిపోవుచుండెను. వానకాలము పోయెను. అయ్యవారు గుద్దు పెట్టెను. (రామానాయకుని దిక్కుఁజూచి) ఏమోయి నీకేమయినవచ్చునా?

రామానాయక:-నీవుచదివిన బడిలోనే నేఁజదివితిని. చదువుకుఁబోయినదినమే జడ్డిగములోనే మిడత పోటువలె నయ్యవారు నన్నుదన్నెను. నేనయ్యనెత్తికొనిపోయి ముఁడ్డపొదలోఁ ద్రోసితిని. చదువు నాకురానిదే మేలాయెను. గుండెకుఁల్లాగు చదివియున్నది పో గొట్టికొని కూటికిలేక చచ్చువారెందఱులేరు? మావిద్యసమానము విద్యలేదు. నూతు లెల్లాకల్లు చెట్లెల్లాభంగి యొప్పుడుచేయుదువో దేవుఁడాయని వేఁడువారికిఁ జదువేల? (జోడూనాయకునిఁజూచి) ఏమోయి! నీకేమైనవచ్చునా? నీవు నాయంతేనా?

జోడునాయక:-ఏమయా! ఓనమాలురానిదే కాకాలముడ్డిలో గట్టెఁదూర్చఁగలనా? (కప్పానాయకునిఁ జూచి) ఏమోయి! నీవుగొన్నిదినాలు బడికిఁబోయి యేడ్చితివే? ఆజాబు చదువుము.

కప్పా నా॥:- (జాబుబట్టికొని యెగాదిగఁజూచి) ఏమోయి! నేఁజదివినది పెద్దఓనమాలు. ఇది చిన్న ఓనమాలుగనున్నయది. చూచితివా! ఓనమాలలో సైతము కాలము తన మార్పులను చూపినది.

అమీరు నా॥:--ఇక్కడతేవయా చూచెద. చిన్ననాఁటినుండి కంటిలోవత్తినిడికొని చదివి యధికారము చేసి యేడ్చి కన్నత్రిప్పటలుఁ బడి మున్నీటిలో చేయికడిగి తుదకింతకు దిగిన నాకే గొలు సక్షరములు గొంతుపట్టుచుండ నైదలోనొక యక్కరము ముక్కయయినను లెక్కని మీ కెటుశక్యంబగు? (జాబునందికొని) “కుల్లానాయక జట్టిగారికి జలదుర్గము నవాబు అస్సలాం బేగు విన్నపములు అయ్యా! జలదుర్గములోనుండు సైదు దర్వేషు కుమారురాలు జోరాబీయను సుందరి నాయింటనుండి తప్పించుకొనిపోయినది. అది హైకావిలోనయినను మఱియెచ్చటనయినను రంగానాయకుని యాధీనములోనో ధర్మానాయకుని వశములోనో యుండును. ఆ సుందరిని నేఁగామించి తెచ్చికొనియుంటిని. వివాహితనయిన రంగా నాయకుఁడెత్తికొనిపోయినాడు. మీగుంపువారిలోనది మీవువల్లెవల్లెలుందిరిగి యాతని

యెచ్చటనుండినను దాని నిక నూఁవాడనీక చెక్కుచెదరనీక నాకుఁజెప్పియున్నది. అక్కన్యకు సాహాయ్యముగ నెవఁడేని నడ్డపడిన వానిని నష్టుసేయక చంపవలసినది. ఆకార్యమున నీకేమాట యెవరినుండి రానటుల నేఁజేసెద. ఇప్పని నాకుగా నొనర్చితివేని బదివేలువరహాలు బహుమానముగ నిచ్చెద. ఇంతటినుండి నీయొనర్చు కార్యములంతెల్ల నీ కేశబ్దము రాకుండ నే రక్షించెద. ఆలస్య మీవిషయమున విషము. గడియయొకయుగంబు మాడ్కి నీరాక కెదురుచూచుచుండు మిత్రుఁడు.

జలదుర్గము. అస్మఁ బేగు.

కల్లూ నా:— (మీసలదువ్వుకొనుచు నందఱినింజూచి) నాయకులారా! కంటిరే మన ప్రభావము! నవాబు ఇంతటివాఁడు మమువేఁడుచున్నాఁడు. ఈగ నేనుఁగును లోఁగఁజేయుననుసది తప్పా?

యల్లా నా:— మనవృత్తి యెల్లరు నేకోరునట్టిదయా.

రామా నా:— కావుననే నేనీవృత్తికిం బడితిని.

అమీరు నా:— నాయకులారా! మీరుపొరఁబడి మాటలాడుచున్నారు. మన విద్దెకు గౌరవమున్నచో నవాబిన్నిదినంబు లేల మమునాశ్రయింపఁడాయె? కారణము వేఱు.

జోదు నా:— నిజము! ఆఁడుదాని మహిమయిది. కామినీమంత్ర మెందుకట్టైనన వంచును.

కల్లూ నా:— నిజము నిజము. అటులైన నీజాబుఁ బాటింపఁదగినది కాదు. అబలనుఁబట్టి ప్రబలుని పొల్చుటచుట శౌరుషముగాదు. పాడిగాదు... నిలుఁడి నిలుఁడి. తప్పపలికితిని. ఈకార్యమొనర్చితినేని లాభములు రెండున్నవి. నవాబుగారి దయయొకటి. ధనలాభమొకటి. అన్నిటికి హెచ్చినలాభము రంగానాయక ధర్మానాయకులపైన మాకుఁగలవైరము సాధించుట. నవాబుమనవాఁడైన మనవేలు వంచు వారెవరు లేరుగదా? మనవైరుల నేడు బావులనీరు త్రావింపవచ్చును. రంగానాయకుఁడు శ్రీజాపురికి వెళ్ళినాఁడట. ధర్మానాయకునిగుంపు స్వల్పముగనుండును.

యల్లా నా:— అటులైన మనమిక్కార్యంబు వెంటనే చేయంబూనుదము.

రామా నా:— ఆ చిన్నది యెచటనున్నదియో యెవరెఱుంగుదురు?

జోదు నా:— శైవాలయమున్నది. నేనుజూచినాను. కురుక పీరూసాహేబింటఁ బెండ్లిపందిలి వేయఁబోయియుంటిని. నేఁడే పెండ్లి.

కల్లూ నా:— అటులయిన మారొట్టె నేతిలోఁబడినట్టేను. మనవారినందఱిని గుంపుఁజేర్చి రెండుభాగములుగ విభజించి యొకగుంపువారు పెండ్లింటిపైఁబడి దోఁచుదము. ధర్మానాయకుని గుంపువారచటికి వత్తురు. రెండవగుంపువారా చిన్నదానినెత్తికొని పోవుదము. ఇదిసరికాదా?

అందఱు:— సరి సరి. ఇప్పుడే వెళ్లుదము.

కల్లూ నా:— మంచిపని వెళ్లుదము.

(నిష్క్రమము.)

తృతీయరంగము.

స్థలము, కైబావి.

జోరియా- దర్వీషు- ముల్లాఅల్లీసాబు- భర్మానాయక- భర్మానాయకునిజనులు- కుల్లూనాయక- అతనిగుంపు- ఊరుజనులు- వెంకోబరావు.

(పీరుసాబు గృహసమీపమునఁ బెండ్లియూరేగింపు మేళతాళములు జరుగుచుండును. మఱియొకభాగమున జోరియ దర్వీషు గూర్చునియుందురు.)

ముల్లాఅల్లీ:--(పీరుసాబునుఁజూచి) ఏమండీ పీరుసాబుగారూ! ప్రొద్దుపోవుచున్నది. ఊరేగింపు ముగియు నంతలో నర్ధరాత్రియగునుగదా! ఆలస్యమేల? త్వరలోలెండు. మెఱవడిగానిండు.

పీరుసాబు:--ఆలస్యమేమియులేదు. లెండి పోదము.

(డీఁ దీఁ అనుచు దొంగలు ప్రవేశించి పెండ్లివారి నందఱిని హింసించుచుందురు.)

కుల్లూనా:—(మఱియొకదిక్కున కుల్లూనాయకుఁడు జోరియానుబట్టి యఱవనటుల నోరుమూసి జోడూనాయకునింజూచి) ఓరీ! ఈముగువను దీసికొని పరుగిడుము. మేమందఱు నిను వెంబడించెదము.

(జోడూనాయకుఁడు జోరియానెత్తుకొనును. భర్మానాయకుఁడు తనగుంపులోఁ బ్రవేశించును. కుల్లూనాయకుని గుంపువారికిని భర్మానాయకుని గుంపువారికినిఁ బోట్లాటజరుగును. భర్మానాయకుఁడు కుల్లూనాయకునిఁ గ్రిందఁగెడపితన్నును. భర్మానాయకునిగుంపు వారు జోడూనాయకుఁడు మొదలుగాఁగల దొంగలనుదోలి జోరియానుదెత్తురు.)

భర్మానా:--(క్రిందపడిన కుల్లూనాయకునింజూచి) ఓరీబందికాండ్రమేటీ! నీప్రతాపంబు నాగ్రామమునఁ జెల్లునని తలంచితివా? రంపుచేసిన గంపతలకెక్కననుచు మఱచితివా? పులియున్నచోట నా గొఱియలచరలాటలు? పంచాస్యమెదుటనా వంచకశౌర్యము? ఇది గండసిడియను కొంటివికాఁబోలు. కాదు కాదు గాలఁపుసిడి. నీకత్తుక యిపుడు గత్తరించి శక్తికిరక్తబలి యిచ్చెద (అనుచుబాకుఁదీయును.)

కుల్లూనా:--(మోమెత్తి భర్మానాయకునింజూచి) భర్మానాయకా! నీపోటుపాటున నానోట రక్తము వచ్చి ప్రాణములు పోవుచున్నవి. నన్నువదలుము. హాయిగాఁ బ్రాణములు విడిచెద... నాకులవిద్యచౌర్యము. స్త్రీలనెత్తికొనిపోవుటెన్నఁడు నాజాతినీతికాదు. నీతిమీఁగినప్రాయశ్చిత్త మిపుడాయెను. చెల్లనిమాట చెంపలచేటనునది నిజమయ్యె? అయో! ఇదినాపని కాదు. ఆనవాబాస్మద్ బేగు ప్రేరించినది. ఇదిగో యాచాండాలునిజాబు. హెచ్చుమాట లాడఁజాల నన్నువదలుము. నెమ్మదిగఁజచ్చెద.

భర్మానా:--(జాబునంది తనవారింజూచి) భటులారా? వీనినిచటనుండి యెత్తికొనిపొండు.

భటులు:— చిత్తము (ముల్లాసాయబుని నెత్తికొని పోదురు.)

ధర్మానా:--(జనులందఱినిఁజూచి) మిత్రులారా! మీరందఱుగూర్చుండుఁడి. గంధముతప్పను (వెంకోబ రావుఁజూచి) వెంకోబరావు! ఇటురమ్ము. ఈజాబుఁ జదువుము.

వెంకోబ:—(జాబునందు వెనుకటిరంగమున వ్రాసినజాబును జదువును)

ముల్లాఅల్లీ:--[లేచి] ఏమి ఏమీ దొంగలి తెచ్చినపిల్లనుఁ బెండ్లిచేసికొను కార్యము నెరవేర్చుటకా యాదురాత్ముండాన్సర్ బేగు నాకింతటిజాబువ్రాసెను? ఔరా! మదవనమహిమ! ఔరా! యధికారగర్వము! ఔరా! ఖలదౌష్ట్యము! విత్తాధికారవయోగర్వము వాని కాపాదమస్తక పూరమైయున్నది. ఇవియన్నియుం మిద్దమీఁది పశువులని తెలియఁజుకొంభోలు.

తే. గీ. గర్వపూరితుఁడధికార కవచధారి
యయినఁ గోఁతికిఁగలు త్రాపి నటులయగును
కలికిఁదోడుగ శనివచ్చి కలసినటుల
యగును మఱివాఁడు కామాంధుఁడయ్యెనేని.

దైవమా! ఇంతటి దోషమునుండి వెలార్చినందులకు నినుఁ బ్రార్థించెద.

ధర్మా నా॥:-ఏమండీ అల్లీసాయిబుగారూ! ఆనజాబు మీకేమివ్రాసినాఁడు? జాబేదీ!

అల్లీ సాబు:- ఇదిగోనయ్యాజాబు (జాబిచ్చును)

ధర్మా నా॥:-(జాబందికొని వెంకోబరావుంజూచి) వెంకోబరావు! ఈజాబు చదువుము.

వెంకోబరావు:-- (జాబంది)

శ్రీ ఖావిలోనుండు ముల్లాఅల్లీసాబుగారికి వందనంబులు. అయ్యా! ఒక బోరాబీయను కామినికిని నాకును బెండ్లికావలయునని నిర్ధరించుకొన్నాము. ఇచటనుండు ముల్లా నాపై ద్వేషమునుఁబట్టి యధికప్రసంగియై యగౌరముగమాటలాడి పరిణయకార్యంబు జరపక వెళ్ళిపోయెను. ఈజాబందిన తోడన తమరిచటికి దయచేసివచ్చి శుభకార్యంబు నెరవేర్తు రని వేఁడెద. ఇక్కార్యంబొనరించినచో దమయభీష్టంబు పరిపూర్తియగును.

తమవిధేయుఁడు,

జలదుర్గము. అన్సర్ బేగు.

పర్వేషు:— అకటకటా! ఎంతటి దురాచారుండా చాండాలుఁడు?

ఉ. ఎంతటిదౌష్ట్య మెంతయఘ మెంతటి వంచన యెంతద్రోహ మా
వంతయుఁగాని భూతదయ యారయ లేదయొగా? కులాధముం
డెంతటి క్రూరకృత్యముల నేఁ చెడు నంధుఁడునైన నన్నయో?
యింతకునోపినట్టిఖలుఁ డెంతటికైనను జాలఁడేయిఁకన్.

ఆహా! విష్ణుమిన్యాయమున రాతిలోని కప్పబతె బ్రదుకుటకైనాయిన్ని కష్టములు? సమాధిచేరినను శనివదలదనునది నిజమయ్యె. ఖలుఁడీయుబునెంతటి కఠినమైన నాచరించును

గదా! దుష్టుండ్వాదయము ఓపాలకాలమున నేల "సర్వాంగందుర్జనేవిషం" యనునది సార్థకము. 'దైవస్యచిత్రాగతిః' యనుపెద్దలవచన మబద్ధమగునే? హా హా దైవమా! నన్నెన్ని యిడుమలంగుడుపుచున్న వాఁడవు. ఉత్తమాంగంబున నుత్తమంబైన నయనమ్ములు గ్రుచ్చితివి. సకలసంపదలు వికలంబుచేసితివి. జననభూమి దూరమిడితివి. ప్రాణపదంబైన భార్యను మృత్యువుకు బలియిచ్చితివి. ఏకపుత్రుని స్వర్గంబునఁ జేర్చితివి. వృద్ధాప్యదశలోనుండిన కుటీరమునుండి వెడలించి దేశభ్రష్టునిఁ గావించితివి. ఇన్ని విపత్తులనోర్చియు నొకయనమరాలింగని ప్రాణంబు నిలిపికొనంజాలితి. ఇట్టినిర్భాగ్యునకు నట్టినంతనమేల కలుగనివ్వవలెనని రోయించి కాఁబోలు నాముద్దుబిడ్డకిన్ని సంకటములు ఘటించుచున్నావు? నేనేమని యింకఁ ప్రాణంబున బ్రదికియుండుదు?

లోకియు:—(తాతనుఁజూచి) తాతా! నానుండిగదా నీకిన్ని కష్టంబులుకలిగె.

సీ. తల్లిగర్భముఁ జేరి తాతకునంథత
గూర్చిన పలుకాని కొమ్మనేనె
జనియించినపుడె నా జననికి
నాయుష్షు కొఱవడఁజేసిన తెఱవనేనె
పుట్టిననెల మఱిపుట్టకమునుపెయా
జనకునిఁజంపిన చాననేనె
ముద్దులఁ బెంచిన ముదుసలితాతకు
లేనియాపదఁదెచ్చు లేమనేనె

తే. గీ. పరులకీరీతి నెత్తటి బాధగలుగఁ
జేయు ననుబోలు పాపికి జీవమేల?
కాకియుంబలె బ్రదికిన గలదె ఫలము?
వలదు జీవము వలదిఁక వసుధ ననికి.

తాతా! ఇట్టికష్టజీవిని పాపిష్ఠినిసేనున్న నేమి చన్న నేమి?

సర్వసంగంబుఁ బరిత్యజించి సర్వసుఖంబులు విడనాడి సర్వులనొకకంటఁజూచి కాలముగడపు నీకు నానుండికదా యింతటిదుఃఖంబులు సమకూరెను? వలదీపాపియువికి.

అల్లీపాబు:—దర్వేషుగారూ! ఏలచింతించుచున్నవారు? వ్యాకులత మానస విషముగదా? అదురాత్ముఁడు నిగ్గి నీల్గుచున్నవాఁడు గావున వాఁడు(మ్రుగ్గు ననునది నిజము.

ఆ. వె. తగ్గినడుచువాఁడు నిగ్గునీధరలోన
నిగ్గినీల్గువాఁడు తగ్గుఁ దుదకు
తగ్గి జీవనమునఁదనరు ఘటీయంత్ర
మగ్గలముగ నీఁగు నిగ్గిదాని.

(జోరియానుఁజూచి) బిడ్డా! వలదీ ప్రాణాపేక్షపరుష సంభాషణ. ఆ దురాచారుండొన రించిన వంచనయ వాని ప్రాణోన్మూలనమునకు సంచకరువై యుండును.

తే. గీ. పరులఁబడఁద్రోయఁ ద్రవ్విన పల్లమునను
తానె పడునను సామెత తప్పదెందు
దీనిఫలితార్థమెఱుఁగక తెలివిమాలి
ఖలుఁడు నిష్కారణమ్ముగఁ గలఁచుఁబరుల.

తల్లీ! ఈమరాత్మునకు నీవు వెఱవవలదు. మీరిఁక బీజాపూరుచేరి చల్లనితల్లిరైన సుల్తానా చాందుబీ గారికి మీ యుదంతంబంతయుఁ దెలిపినచో మేలగును.

భర్మానా:-- దర్వీషుగారూ! ముల్లాగారి హితోపదేశంబువింటిరిగదా? మీరీదినంబుననె బీజాపూరుకుఁ బ్రయాణముగండు. మీరక్షకభటుఁడనై నేవెంబడించెద. ఆలీసాబుగారు నచటికివత్తురు. ఇదిమీకుక్షేమమగు.

దర్వీషు:— భర్మానాయకా! నీమాట జవదాఁటను. విషాదేతివృత్తంబున మోదఫలము రానగుఁగదా! నామనమరాలి మానప్రాణములు రక్షించిన యుపకారివి నీవుకావా? మేము నీ యాధీనము.

భర్మా:— ఇపుడే ప్రయాణమయ్యెదము.

(నిష్క్రమము.)

చతుర్థరంగము.

బీజాపూరు.

చాందుబీరాణి - ఆబిస్సుఖాన్ - దర్వీషు - జోరియ - ఖాజీకురీన్ యద్దీన్ ఖిష్టి, యక్లిజుఖాన్ - ఆలీసాబు - హైయాతుఖాన్ - ఆబూకర్ - రంగానాయక, భర్మానాయక - లతీఫా - జోహూర్ - అస్మన్ బేగు - సుల్తానుబేగు - వెంకోబరావు.

సుల్తానా:—సభాస్తారులారా! రాజమంత్రులారా! రాజ్యాధికారులారా! సావధానముగా నాలకింపుడు. ఆబాల్యముగా నాచేఁబోషింపంబడి యధికారగౌరవములనంది జలదుర్గము నవాబుగా నుండిన అస్మన్ బేగు రాజద్రోహమొనరించినాడని మాయెఱుకకు వచ్చినది. సమానోత్తమాధికారుల యెదుట శాస్త్రోక్తముగా వానివిచారించుటకై వాని నిచటికి రప్పించినాము. ఈవిచారణ పట్టపగలుబహిరంగముగాఁ జేయఁబడును. మీరందఱు చక్కఁగా గమనించి మీ మీ యభిప్రాయములిండు. మీన్యాయాభిప్రాయంబుల కంతరాయములుగా బాంధవ్యస్నేహదాక్షిణ్యంబులు రానివ్వకుడి. (హైయాల్ ఖానుంజూచి) హైయాల్ ఖాన్! అస్మన్ బేగును దెచ్చి యిటునిలుపుము.

(హైయాల్ ఖాను అస్మన్ బేగునుబట్టికొని సభయెదుట నిలుపును)

(అస్మన్ బేగునుఁజూచి) ఓరీ! నీవురాజద్రోహ మొనరింపయత్నించితివని మాయెఱుకకు వచ్చినది. నీవానేరంబొనర్చితివా?

అస్మక్ బేగ్:--ఏమి! నాపైనట్టి దోషం బారోపించిన వారెవరు?

సుల్తానా:—ఓరీ! అబిసీనియన్ సేనాధికారియయిన యాఖూట్ యనువాని వశమునఁ గొన్ని జాబులు దొరకినవి. ఆజాబు లేనీ నేరస్థాపనకు ముఖ్యాధారములుగా నున్నవి. అవి నీవు వ్రాసినవే నా చూడుము?

(వెంకోబరావా జాబు లాస్మక్ బేగుకిచ్చును. వాఁడు వానిఁ జూచి)

అస్మక్ బేగ్:--ఈజాబు లన్నియును నాచే వ్రాయంబడినవేను.

ఖాజీసా:—(సభ్యులంజూచి) సభ్యులారా! ఈ దురాత్ముండు వ్రాసినజాబులన్నియుఁ జదువ నొకదిన మగును. ముఖ్యమయిన యొకజాబును జదివెదను వినుడి.

[3 యంకము మొదటిరంగములోని కాయిదముఁ జదువును.]

[జనులందరు లేచి యీ రాజద్రోహినిఁ జంపవలెను తక్షణమే తలఁగొట్టవలెనని కేకలు వేయుదురు.]

అస్మక్ బేగ్:--[వారినిఁ గోపమునఁ జూచి] మూర్ఖులారా! శ్వానకాన్యాయమున మొఱిగెదరేల? నా మిత్రులు "ఇమ్మాలుముల్క్" "ఇల్లాజుఖాన్" అనువారు జీవితులుగానుండినచో నాజాబులో వ్రాయఁబడినంతకంటెను హెచ్చుపనిఁ జేయుచుంటిని. కార్యము మించి పోయెను. అయినది యయినదేను. కానున్నది నా దురదృష్టఫలము. ఆఁడుముండలబలె మీరేల మొఱిగెదరు?

[జనులుమరల చంపవలెను తలగొట్టవలెనని కేకలు వేతురు.]

చాందుబీ:--(జనులంజూచి) జనులారా! ఇంచుక నెమ్మదించుడి. అవ్యవస్థితచిత్తున కలుకగాక వివేక ముండునా? ప్రాణముపై నిరాశగొనువానికి మానముండునా? (సభ్యులనుఁ జూచి) సభాస్తారులారా! ఈ దురాత్మునకు విధ్యుక్తమయిన శిక్షయెద్ది?

ఖాజీకురుద్దీన్, "జిఘాంసంతం జిఘాంసీయాత్" అని యున్నది, మరణమే వీనికి దండన.

సభ్యులు:—(అందఱు లేచి) మరణదండన మరణదండన.

అబిస్సు:—(లేచి) మాతా! వానికి మరణదండన విధింపక మునుపు నామనవి యొకటియున్నది విందురని వేఁడెద. వీఁడు నాకు బంధువు. బాల్యమిత్రుఁడు. చిరకాలమునుండి భయభక్తిచే మిమ్ముఁ గొలిచి యిప్పుడు జరచేఁగ్రుంగిన మన సుల్తానుబేగుకు నేకపుత్రుండు. ఆ ముదుకాళ్ళ ముదుసలి సందడిలో రాఁజాలక నగరి బహిర్ద్వారంబునఁ దుఃఖించుచున్నవాఁడు. వీఁడొనరించిన ద్రోహం బవాచ్యంబైనను వీని నిప్పటికి మన్నింతురని వేఁడికొనియెద.

చాందుబీ:--(తలయూఁచి అస్మక్ బేగునుఁ జూచి) ఓరీ! తీర్పుఁ జదివెదను వినుము. రాజద్రోహమను నేరంబు నీ వొనరించినటుల స్థిరపడినది. ఇట్టి ద్రోహంబుఁ జేసి రాష్ట్రమునకు నపయశము దెచ్చితివి. జనులనెమ్మదికి భంగ మొనరించితివి. నీయత్నమే ఫలించియుండిన మా ప్రాణంబులెప్పుడో పోయియుండెడివి. దైవానుగ్రహంబున నంతటి ముప్పుదప్పెను. నీవు మరణార్హుండవు. అయి నను నీ తండ్రి శతవృద్ధు. కులవనోన్మూలన కారంబు మూర్ఖవర్తనకై ముగ్ధుకతనై పుట్టి

లిది. అయినను నేకపుత్రుఁడవు. నీ మరణంబుచే నతనికి ఘోరవ్యసనంబు సంభవించు. అకారణంబున నీకు మరణదండన విధింపక దేశభ్రష్టునిఁగావింప నాజ్ఞయొసఁగితిమి. ఏకారణంబుననైనను నెత్తితివైన నీవు మా రాష్ట్రములో నెచ్చటనైన నగపడితివేని నిర్విచారంబుగ నీ శిరచ్ఛేదనంబొనరింప నా రాష్ట్రపు జనులెల్లరు స్వాతంత్ర్యులై యుందురు. ఇప్పుడే మాయెదుటనుండి తొలఁగుము.

(అస్మత్‌బేగు నిలిచియుండును.)

దర్వేషు:— (జోరియా చెవిని) తాఁజేయువని గంధర్వులు సేసిరనునది నిజమయ్యె. మనమేల వానిపై వేఱునేరంబారోపింపవలెను?

జోరియా:— వలదు వలదు. వెలిపడుట సిగ్గుల చేటు.

చాందుబీ:— అస్మత్‌బేగ! ఇఁక నిచటనుండి వెడలుము. నిలువవలదు.

అస్మత్‌బే:— తల్లీ! నాకు మరణదండన సుఖమైయుండెను. ప్రాణాధారమయిన దారను నివ్వవేని నాకీ ప్రాణంబే వ్యర్థమగు.

చాందుబీ:— ఓరీ! నీ భార్యయెవరు?

అస్మత్‌బేగు:— చం. అదెసను జోరియాయనెడి యన్నులమిన్న సభాంతరంబునన్
గుదురుగ నన్నుఁజూచియును గూర్చునియున్నది సిగ్గుమాని; యా
మదవతి నాదు దార వినుమా యతి వేగమె యిమ్ము దానినిన్
జదురున సానియుంబలెను సత్కులమానిని యుంట సాజమే?

ఆ ముదుసలిపద్ద తద్దయు సిగ్గుమాని ముద్దులుగులుకుచు గూర్చున్నయువిదయే నాముద్దియ. పరస్త్రీపురుషులున్న సభలకు వచ్చుట సిగ్గులపాలుగాదా? సానులకదిచెల్లు.

చాందుబీ:— (కోపమున) ఓరీ ద్రోహీ! అధికప్రసంగము సేయకు. ఆస్థానము దేవతాస్థానముగాదా? ఆ కన్నియ నా మన్ననకుం బాత్రురాలు. నా యానతి భంగి నిచటికివచ్చినది. ఇందేదోషమును లేదు! ఆ నారి నీ దారయేవా?

అస్మత్‌బే:— (నవ్వి) ఇటుల పల్కుట చోద్యము. ఆ నారి నే మతసమ్మతముగఁ బరిణయమయిన తరుణి. ఇందు సందియంబేమియు లేదు.

చాందుబీ:— (జోరియా దిక్కుంజూచి) బిడ్డా! జోరియా! వీనిమాట వింటివిగదా? నీవు వానిభార్యవేనా?

జోరియా:— (కన్నీరుఁగార్చుచు వణకుచుండును.)

దర్వేషు:— తల్లీ! వెఱవకు. సభ్యులందఱు దైవసమానులు. నీపాలి దైవంబీ సుల్తానాచాందుబీ. శుద్ధచేతస్కులకు భయమేమి? నీయుదంతంబు సర్వంబుఁ దెలుపుము.

చాందుబీ:— అమ్మా! భీతిలనేల? ఉన్నది యున్న తీరునఁబలుకుము.

జోరియా:— తల్లీ [నలుదిక్కులంజూచి]

మ. జననీ! నాదుచరిత్ర దుఃఖకరమీ సభ్యాళికిన్ విన్నఁగా
తనదుష్కీర్తి జగత్ప్రసిద్ధి యగుటల్ దానెంచ కీమూఢుఁడా

కనుగావే తనదారనేననుచు వాఁడేనాఁడు చెప్పఁడేనో
నను? నుద్వాహము సల్పి రెవ్వరొకొ! యన్యాయంబులిట్లుండునే?

[అనుచుఁ దలవంచి కన్నీరుఁగార్చును]

ముల్లా:— [కోపమునలేచి] తల్లీ! వీఁడీఁక నొకగడియ జీవించుఁడుగా నున్నఁ బరనారులనందఱినిఁ దనదారలని పరిభవించుఁ గావున వీఁడు హంతవ్యుఁడు. వీఁడొకరాత్రి పెండ్లికార్యంబు నిర్వర్తింపవలెనని నన్నుఁబిలిపించి యొకపురుషునకుఁ దరుణివేషంబు కల్పించి నా యెదుట నిలిపెను. కొన్నిప్రశ్నలచే వారికృత్రిమంబు నే నెఱింగి యాక్షేపించితిని. అందులకు వాఁడు కోపగిలి నను గౌరవహీనునిగా మాటలాడి పంపెను. నన్నుఁగాదని జలదుర్గమునకు మఱి యేముల్లా కాలిడలేదు

ఆస్మత్ బేగ్:—[గుడ్డెఱ్ఱఁజేసికొని ముల్లానుఁజూచి] ఛీ పందీ! వదరకు. ప్రపంచమున నీ వొకఁడే నాముల్లా? నీయబ్బవంటివారు ముప్పదిమూఁడుకోట్ల ముల్లాలున్నారు.

[సభికులందఱాస్మత్ బేగు నోటిపైఁగొట్టుదమని లేతురు]

చాందుబీ:— భ్రాతృవరులారా! విగతవివేకచిత్తుని కాఱుకూతలకా యింతటికి నుఁకి? వలదు. నెమ్మదిగ నుఁడు [జోరయానుఁగని] జోరయా! నీ వెపుడయిన వీని గృహంబుఁ బోయి యెఱుఁగుదువా?

జోరయా:—[లేచి]

కం. జననీ! యొకదిన మటవిని
ననలందేఁబోయియుండ నన్నచట జోహరా
రనుభటుఁడు బట్టికొనిపో
యెను వాపోయినను నీచు నెడకు న్బలిమిన్.

చాందుబీ:— ఏమి యింతటిదౌష్ట్యమా! [కొత్వాలుంజూచి] హైయాత్ ఖాన్! ఆజోహరా రిచట యున్నవాఁడా?

కొత్వాలు [జోహరా రని యఱచును.]

[జోహరా ప్రవేశము ఖాజీ ప్రమాణము చేయించును.]

చాందుబీ:— ఓరీ! నిజము పలుకుము. జోరయా యుదంతంబు నీకేమి తెలియును?

జోహరా:— తల్లీ! ఆపిల్లతల్లిదండ్రు లెవరో నాకుఁదెలియదు. దర్వేషుగారి మనమరాలు.

చాందుబీ:— ఆవిషయంబు మాకువలదు. ఆయబలను బలవంతముగ నీవెపుడయిన నెత్తికొని పోయి యుంటివా?

జోహరా:— (వణంకుచు నలుదిక్కులంజూచి అస్మత్ బేగుదిక్కు ముఖమై! ఓరీ! చండాలుఁడా! నీవు చెడితివి నన్నుఁ జెడిపితివి. దుష్టసేవ నష్టమిచ్చుననుట నిరూపించితివి.) (రాణింజూచి కేలుమోడ్చి తల్లీ! నాకత్తుక నీకత్తిలోనైనది. ఈ పెదంగు వఱుం బ్రాణభీతిఁ జూపి నాచే నీబిడ్డను బట్టి తెప్పించెను. నేఁబట్టితెచ్చి బలిఘాతకు నప్పగించితిని. ఆరాత్రియంతయు నీకన్య

రమేశ్వరుండెను. మరుదినము వీఁడు ముల్లాతోఁ బోట్లాడుచుండ రంగానాయకుఁడీ యంగన నెత్తికొనిపోయెను. వీఁడు సర్వస్వము గోలుపోయినవానిబలె నయ్యెను.

అస్మత్ బేః—ఛీ నీచుఁడా! నేఁబెట్టిన యన్నము నీకుఁ బందిమాంసమయ్యెఁగా!

చాందుబీః—అస్మత్బేగు! వానినిఁదిట్టకుము. ఏమయిన నడుగవలసియుండిన నడుగుము.

అస్మత్ బేః—వీఁడు నాకు స్త్రీలంపటుఁడు నీచుఁడు. వీనినా నేనడుగునది?

చాందుబీః—(జోరియా దిక్కుఁజూచి) బిడ్డా! లతీఫ నిన్నేమిచేసెను? నీవెటు దప్పించికొంటివి.

జోరియాః—

కు. జననీ! నేనటులుండఁగా నెచటెదెవో చాతుర్యముల్ సల్పుచున్
ఘనుఁడా "యాస్మత్బేగు" నిన్నుఁ గరుణన్ గామించె నీభాగ్యమే
మని నేఁబల్కుదునంచు నాడఁగ విషాదాధీనయై సుర్కి కం
టిని భీమాంబను తాతకున్ దెలుపుమంటిన్ దుఃఖవృత్తాంతమున్.

అస్మత్ బేః—(కోపమునఁ బండ్లుగొఱుకుచు చరణములు నేలకుంజఱచి) హా హా! జగజంతా! చాంజాలీ! ఛీఛీ! నీకృత్యంబాయిది? నేఁబ్రతికితి నేని నినుఁజంపకమానను.

చాందుబీః—ఓరీ! ప్రేలకు విచారణగానిమ్ము (కొత్వాలుం జూచి) హైయాత్ ఖాన్! ఆ లతీఫాను, గొని పింపుము.

[హైయాత్ ఖాన్, లతీఫాయని యఱచును. లతీఫా ప్రవేశము. ఖాజీ ప్రమాణము చేయించు.]

చాందుబీః—లతీఫా! నీవు సేయునది సేవకావృత్తి యయినను మానమర్యాదలకే కొఱంతయులేదు. ఉదరపోషణార్థంబు పేదలునీచవృత్తియవలంబించినను వారిహృదయం బెకళంకమునకుఁ జోటివ్వక శుద్ధముగానుండును. కావున నీవు నిజమాడుదువని నమ్మినాను. వీఁడాకన్నెను బెండ్లియాడినవాఁడా! నిజముపలుకుము.

లతీఫాః— (అస్మత్ బేగు దిక్కుఁజూచి) ఏమండీ! నవాబుగారు! స్థానాధికారబలములున్నవని యల్లనాఁడు నాకంఠంబునకు మీకరవాలంబెత్తితిరి. ఆకృపాణంబిపుడే మయ్యెను? అంతటి మిడిసిపాటెంతటి వానికైనందగునా? మీపనియిపుడు కప్పతోకకు దిగెనుగదా!

చాందుబీః— లతీఫా! వానితో మాటలాడవలదు. వానిభయమువలదు. ఈకన్నియ విషయంబున నీకేమి దెలియును? యథార్థముగవచింపుము వీరిరువురు భార్యాభర్తలేనా?

లతీఫాః— రామరామ కాదుకాదు! ఈమగువ నాపాగుకుపోతు తగలిదైన నెఱుంగఁడు. బలవంతముగఁ బెండ్లియాడ యత్నించెనుగాని దైవానుగ్రహంబున నీముల్లాకు మంచిబుద్ధిపుట్టి వీని దుష్కృత్యము నిష్ఫలమయ్యెను. ఆరాత్రియే మహానుభావుఁడు రంగానాయకుఁడీయువిద నెత్తికొని పోయెను.

చాందుబీః— (అస్మత్ బేగునుఁజూచి) నీవేమయిన నడిగెదవా?

అస్మత్ః—(లతీఫానుఁజూచి) ఓసీ! నీకన్నంబిడినది కుక్కకుఁ ఖురోడాశమిచ్చినట్టయ్యె. ఇది నా

లంజ. వెలకు దొరకెడియాలు. తన్నుఁ గడిలి యీనాతినిఁ బవిత్రయంత్రి తిన్నని యన్యాయము లాడుచున్నయది.

లతీఫా:— నిజము. తనకు గానిది తలారిలంజ. ఓరీ! తెంచినబంటూ! నను కొరకెదవా? గోడచుట్టున గాడిద కంటుపడుచున్నది మఱచితివా? ఏమిరా సెదవు? నిర్జనప్రదేశమున బలదుర్గము కోట యునుకొంటివి యాయిది? ఇచటఁ బల్లనిమాతల్లియున్నది. నీకు పెట్టినవాడు! దురాత్మా! రఘు వాథుఁడను విప్రుడినోడి వనితావేషంబు దాల్చి ముల్లావద్దనిలువలేదా? ముల్లాకును నీకుఁ దేవదైత్యన్యాయమునఁ గలహము జరుగలేదా! వెంటనే బోయి యాపోయినని కేకలువినబడ లేదా? పెండ్లియెప్పుడాయెను? ఎవరికొంపలు గూల్పఁదలంచితివి? కట్టెవంకర యగ్గి తీర్చు నట్లు నీకాత్యత యిత్రముగదా శాంతియగును.

చాందుబీ.- లతీఫా! నీవు వెళ్లుము. (సఖ్యలంజూచి) ఇఁక వారు హాస్యసాక్ష్యమువలదు. (అస్మత్ దేగుముఁజూచి) నీకుఁబెండ్లిచేయించిన ముల్లాయున్నవాఁడా?

(అబూకర్ అస్మత్ దేగుకుఁ గనుసన్నఁ జేయును)

అస్మత్:— ఉన్నాడు. ఇచటనేవచ్చియున్నవాఁడు! అదిగో యతఁడేను (అని అబూకర్‌నుజూపును)

చాందుబీ:- హెూ హెూ వారేనా? (అబూకర్‌ముఁజూచి) ఏమండీఇటురండి (వచ్చును) (ఖాజీనిఁ జూచి) ఖాజీగారూ! వీరినిఁ బ్రమాణము చేయించెదరా! (ఖాజీ ప్రమాణము చేయించి)

ఖాజీ:— (అబూకరునుఁజూచి) మీపేరేమి?

అబూకర్:- నాపేరాబూకర్.

(ఖాజీ తనకా త్రిమంతయుం దెవకి రాణిగారింజూచి యీపేరుగలముల్లా మాదేశమున నే లేడని వచించును)

రాణి:— అయ్యా! మీదేయూరి ముల్లాగారు?

అబూకర్:- తల్లీ! నాది వాసుకిపురము.

కార్యదర్శి:- ఏమీ! వాసుకిపురమా! అట్టిగ్రామము మారాష్ట్రములో లేదు.

అబూకర్:- మీరాష్ట్రములోనిదని యెవరంటిరి?

చాందుబీ:- మఱియేరాష్ట్రములోనిది?

అబూకర్:- వంచకవంచక రాష్ట్రలోనిది.

చాందుబీ:- అరాష్ట్రి మెచ్చటయున్నది?

అబూకర్:- పంచబుగాళములో.

ఖాజీ:— ఏమయ్యా! నీవు ముల్లాయెవ్వరైతివి. ఎవరుచేసిరి?

అబూకర్:- మావంశమే ముల్లావంశము. మాపెద్ద తాత తల్లి పెత్తండ్రితల్లి పెద్దప్పనుండి వంశపారం పర్యగా వచ్చినది.

చాందుబీ:- ఉండుము. ప్రపంచంబంతయు మనమువంగనున్నమాకు మందిరి. నీకన్నులయందే మా రొప్పుడైననుఁ జూచి యెఱుఁగుదురా?

అబూశకర్:- తల్లీ! ఈ హాజరున్న లిపుక యుద్ధస్థుణ్ణు ననువ్వవి: ఆతరుణి వానకేషకింకుకొ రానిమ్ము. గుర్తించద.

చాందుబీ:- (తోరియానుజాంది) బిడ్డా! ఇందుకు ముందెరికిరిమ్ము [అబూశకరునుజూచి] చూచుకి. గుర్తించితిరా?

అబూశకర్:- [ఎగాదిగాజూచి తలయూచి నవ్వుచు] హాహా హెహా! ఈపిల్ల అందుర్లము దరోషుగారి తనయురాలుగాదా? .

చాందుబీ:- అవునండి అవును. ఈ అన్నక బేగును తెలుసునా?

అబూశకర్:- తెలుసును తెలుసును. చక్కగా తెలుసును

చాందుబీ:- ఈ పురుషునకును నాతరుణికిని మీరెప్పుడయినను బెండ్లి చేయించినారా?

అబూశకర్:- (నలుదిక్కులజూచి ఆలోచన నభినయించు వానిలాగు మిన్నుజూచుచు) స్థముపుష్పము విదిలింప నడియూడి క్రిందపడును.

అబూశకర్:- (వానికి గానుపడి) చిక్కెను చిక్కెను గడ్డము చిక్కెను ముల్లావిదక్కెను (అనినవ్వును)

చాందుబీ:- ఓరి మర్మాత్ముడా! నీవెవడవు! నిజమాడి బ్రతుకుము.

అబూశకర్:- తల్లీ! నేను విప్రుడనోదన్న ప్రభువుల యాస్థానములందు వినోదములు సలిపి యుదరపోషణంబు గావించికొనువాడ. ఈ యాన్నక బేగుయొక్క యాశ్రితుండను.

ముల్లా:— (లేచి కోపముతో) తల్లీ! వీడే నాకడ్డారియావేషంబుదాల్చి నన్ను గిడ్డంబి పెడద్దల్లడించిన దుర్మార్గుండు.

అబూశకర్:- (రఘునాథుండు) ఏమండీ ముల్లా గారు! స్వజాతిచెరి చత్వారో యనుశాస్త్రము సాధించుచున్నవారా? మా ముల్లాగిరి మీముల్లాగిరితో సమానముగ్గాదా? పెండ్లికూతురింటిలో నుండినపుడు పెండ్లి కార్యంబు సలుప మీరునిరాకరించితిరి. పెండ్లికూతురిల్లువిడిచిపోయిన పిదప హుశక్కిషొక్కి నేను చేయించితిని. ఫలితమున్నను భయమేకమయ్యెను గాదా?

అన్నక్.— (కినుకచే వానిన్నకంబోవ హైయాలీఖాన్ కట్టికొనినిలువున్న (జనులు లేచి) శాంతించక దయార్ద్రుడు కాడు. కట్టి ముండ్లపెడోర్లింతము. సూదుల్లపెట్టెల్లోద్రోసి స్వార్తింపుము.

చాందుబీ:- సభాస్తారులారా! వీరిపైకుండు సాక్ష్యమంతయు వింటిరికదా? మీయభిప్రాయంబేమి?

శర్మా వాలి:-(లేచి) ఈకన్నియ తప్పించుకొని పోయినపిదప వీడొనరించిన సాహసకృత్యంబీ రెండు జాబులు తెలిపెడును. వానిని మన్నించి వానిం బదివింపగోరెదను(అనుచు రెండుజాబు లిచ్చును)

చాందుబీ:- (కార్యదర్శిం జూచి) శంకర్ రావు! ఈజాబులు చదువుము.

శంకోబు:- (ద్వితీయ తృతీయరంగములలోనుండు జాబులు చదువును)

సభ్యులందరు:-(ఏకవాక్యముగ) వీడు మరణార్హుడు సందియము లేదన్న పలుకుదురు.

చాందుబీ:- శత్రువురావ్నా! రాజద్రోహమునకు మరణవిధి యున్నను దేశభ్రష్టతయే చాలునని యెంచితి అప్రతంతరంబు నధికంబగు కన్యాపహారంబను నేరంబు నీపై నిస్సందేహముగ స్థాపింపం

బడితెపోను. నీవు విధింపఁదగిన శిక్షఁబడితెదను. విడుము.. (సుల్తాను బేగు తలవాలుచుచుఁ బ్రవే శించును. అనులులేవి యుచటనుంచి యుచటనుండి యువిఁ కూర్చుండఁబెట్టుచుండు సుల్తాను బేగు రాణీగారికి వందనంబిడును) సుల్తాను బేగుగారు! ఇట్టి సమయమునందు మీ రేల వచ్చితిరి?

ఉ. పల్లవి నీప్రభుత్వమునఁ జల్లక నవ్వక యింతకాలముల్
[illegible] నేను సాకు [illegible] సైనను దుఃఖమింత సో
యుల్లముఁ జేరదాయె నిపుడోపను పుత్రవియోగ దుఃఖమో
తల్లిరో! పుత్రభిక్షయిడఁ దల్చెద వానినిఁ గాచి మక్కువన్.

తల్లీ! ఈ రాజ్యమునకై నాయాయువంతయుఁ గోలుపెట్టి మీపెద్దల విశ్వాసమునకుఁ బాత్రుఁడనైతిని. యాదవకులంబున ముసలంబు పుట్టినరీతి నిపుడీ దుష్పుత్రుఁడు నాయొంపి పుట్టి యిట్టి కళంకంబు నాకులంబునకుఁ దెచ్చె. ఇట్టి దురాత్ముండగు పుత్రుండేని వాని నాశనంజేయుని గుండెబండ చేసికొని యూరకుండుమన్న నది యేమి పాపమో తెలి యుంట్యేదు. తల్లీ! నాకుం బుత్రభిక్షయొసంగితివేని వానింగట్టికొని మక్కాకంబోయి కాలంబు గడిపెద. ఇదియే నా ప్రార్థన (అనుచు నేలఁ బైఁబడును)

[illegible]..- సుల్తాను బేగుగారు! లెండి లెండి. వృద్ధాప్యవశమున మీకింతటి సంతాపము సంఘటిల్లనేయుని చింతిల్లెదను! దైవసంకల్పమున కెవరేమి సేయుదురు?

సీ. పండితపుత్రుఁడు పామరుఁడగుఁగాని
 చర్చింప వానికిఁ జదువు రాదు
శూరునితనయుఁడు భీరుఁడగుఁగాని
 యసాని వానికివి [illegible]ంబు రాదు
ఆచార్యసుతుఁడు దురాచారుఁడగుఁగాని
 శీలత వానినిఁ జేరరాదు
ధనికుని కొడుకు నిర్ధనతఁగుందునుగాని
 స్థిరి వానిచెంతకు జేరరాదు

గీ. కనమె లోకాన భవమున మనముటీని?
నేలనిముఁబోలు పీరులు జాలిఁగుంద?
వలదు వదలుఁడు దుఃఖంబు వానికగునె?
చెడిన యంగంబు ఖండింప జెల్లుఁగాదె?

పల్లవిత్తునకుఁ భ్రామరుఁడును భంగపనకుఁ [illegible] సర్వాధికార స్థంభునకు దుర్మార్గాచారుండును జన్మింపుట సహజమ్ము మీరీతి మిమ్ములబోలు సత్కీర్తిశాలుర [illegible] దుష్కీర్తి దూషితుఁడు పుట్టెను. [illegible]

నిరాకరింపఁజాలు. కావున నీనిం దేశభ్రష్టునిఁ గావించితి. ఇదియేనాయాజ్ఞ. [కొత్వాలుం జూచి] వీనిని నారాష్ట్రమునుండి వెడలంద్రోలుము.

కొత్వాలు:- [అన్నర్ చేగనుఁబట్టి యీడ్చికొని పోవుచుండ నంతున్న కొంతమనవ్యులు దురాత్మునకుఁ దగిన శాస్తియయ్యెను దిక్కులేనికన్నె నెర్పి పన్నములఁ గడిపెను. వీనికి నీతులేని నిట్టిదివియే గతి యనియాడుదురు]

అన్వర్:— [వారింజూచి కినుకతో] అఁదుదానికింలోఁబడిన వెకఁగులారా! దేశభ్రష్టుఁడన తినని నన్నుఁజూచి నవ్వకుఁడి.

శా. మందప్రజ్ఞులు మీరు నన్నుఁగని యీమాడ్కిన్ హసింపంగ నే
నెందన్ దుఃఖము జీవముండినను నెందున్న న్నీడన్మ ద్దియన్
సందేహంబును లేదు నమ్ముఁడిది మీసల్ దుర్బుచు న్నల్కొదన్
గుంద న్బొంచను భీతిడెందమున, మీకున్మృత్యువై యుండెదన్.

హైయాత్ ఖాన్:- ఓరీ! ఇదరకు. ప్రల్లదములాడకు. వెళ్లుము వెళ్లుము. [అనుచు యీడ్చికొనిపోవును]

చాందబీ:- బిడ్డా జోరియా! యిటురమ్ము. నిష్కళంకవతియగు నీయందొక కళంకంబుఁగల్పించి యీకులనాశకుఁడు నీకునంబుఁగల్చెను. పాపాత్ముండు పోవుగలికిందొయెను. వంతలేని సంతసము లేదుగదా! గతమునకుఁజింతించుట మతిమాంద్యత. నీవిఁక నారక్షణయందుండుము. జెంతవలదు. పేఁబుత్రసమానునిగాఁ జెంచిన యీఅబిద్ ఖాన్ కు నిన్నిచ్చి లేవటిదినంబుననే పరిణయుంబొనర్చెద.

[సభ్యులందఱు సంతోషము సంతోషము సమ్మతము.]

ఇదిగో! సభాస్తారులందఱు నామాటకు సమ్మతించిరి! నీకును సమ్మతముగదా?

జోరియా:-- [సిగ్గున]।

కం. మాతా! నీయానతికిని
నాతరమే మారుపలుక? నాహృదయంబీ
వేతీరునఁదెలిసితివో?
యీతఱి నాపాలితల్లి వీవు నిజముగన్.

తల్లీ! సర్వమునకు నీవేస్వతంత్రురాలవు. కావున నన్నెద్దియువిచారింపవలదు. నీయానతిరీతి వర్తించుచుండెద.

భటుఁడు:—[ప్రవేశించి] మాతా! గోవాదొరతనమువారినుండి రాయభారియొకఁడువచ్చి ద్వారంబునఁ గాచియున్నవాఁడు. ఆజ్ఞయయిన పిలిచికొనివచ్చెద.

చాందబీ:— రప్పింపుము.

రాయ:— [ప్రవేశించి రాణికివందనంబులిడి] తల్లీ! గోవా దొరతనమువారు తమకు నతులిడి యీ జాబునందిరవ ననుఁబంపిరి. ఇదిగోజాబు (జాబివ్వ రాణిగారందికొని వెంకోజాపండితునికి నొసంగ నతఁడందు చదువనారంభించును.)

వెంకోబా:- మల్హారాచాందుబీ రాణిగారికి. దాంమేథియాస్టియాబుకర్కు వందనంబులిడి చేయు విన్నపము. తమకుతు నహాయిస్నగరాధికులను నాకావంబుజరిగి జయలక్ష్మి తమయందు నైలకొనెనని విని హర్షించితిమి. అట్టి యిక్కట్టుకాలంబున రాష్ట్రాధికారులు కొందఱు రాజద్రోహులై రాజవంచనకు లోఁబడిరని విని ముదమందితిమి. ఋనగల్లులో మాయధికారంబునకు లోఁబడి యచట మత్స్థానాచార్యుఁడుగా నుండిన యాత్మేదాయును పాదరియును వానిసోదరియును రాజద్రోహులకు సాహాయ్యులై యున్న కారణంబున వారిఁమీరుచెఱఁబట్టి బీజాపూరియందుంచినారనివిని యట్టివారిని విచారించి దండింప యత్నించినారము. కావున మీ రాకకాత్మిల నిరీక్షింపఁబంపవలెను.

ఇటని విన్నవించు

దాంమేథి యాస్టియాబుకర్కు.

చాందుబీ:— ఏమీ! ఆత్మేదాగారు రాజద్రోహముసలిపిరా? అట్టిమూర్ఖులయినం దలంతురా? మేరీ దుర్నడతకుఁ గుటిల్యమెనదని పగవాకైనం బలుకనగునా? [గోవా యధికారింజూచి] మీదొరతనమువారు వీరివిషయంబునఁ బొరఁబడినారు. ఇచట జరిగిన విషయములంబట్టి చూడ దాండి యాగోయను వాఁడింతటి ద్రోహకార్యంబు లొనరించినట్లు స్పష్టమయ్యెను [వెంకోబా పండితునింగని] వెంకోబా! ఇచటి విచారణలో జరిగినవిషయములనెల్ల స్పష్టముగావ్రాసి దాండియాగో జాబులు గోవా దొరతనమువారికిం బంపుము. [ఆత్మేదానుఁజూచి] పాదరిగారు! మీరును మీసోదరియును మీయధికారులయొద్దకుఁబోవగు. ఇచట జరిగిన వృత్తాంతమంతయును దెలిపి మీపరముసాక్ష్యమిచ్చుటకు మాయధికారి యొకఁడు మీ వెంటవచ్చును. అచట మీరు నిర్దోషులని స్థాపించి యుండుమ్మగరున వాశోక్యవర్గముల సుఖముగానుండుఁడు. [సభాస్తారులంజూచి] సభ్యులారా! మీ రాజుగారు రేపు పురిఁ జేరుదురు. రాచకార్యములింతటితోఁడ వారికప్పగించిపెట్టి నేనరుగుచున్నగయునకు వెళ్లెదం. (కార్యదర్శిఁగని) నేఁడొనరింపఁదగిన కార్యంబున్నదియా?

కార్యదర్శి:- తల్లీ! మఱియేమియు లేదు.

(మల్హారాచాందుబీ సభ్యులు నిష్క్రమింతురు.)

శ్రీ

చాందుబీబీచరిత్రము.

పంచమాంకము - ప్రథమరంగము.

గోవాపట్టణము. వీథి

ఖండోజీ ప్రవేశము.

ఖండోజీ:— (స్వగతము) ఆహా! ఎంతటి ఆశ్చర్యకరమైనయాయిది? మఠాచార్యుఁడని ఖ్యాతివహించి లోకులకు హితనీతులు బోధించువాఁడే నాతినీలాంబి మీనకేతుని వలలకుంజిక్కి మతిచెడి తబ్బిబ్బయి దొంగలు నూతినోఁబడెను. ఔరా! యువతుల మహిమ! ఎంతటి విరాగినైనను పరాగినిఁజేయును. అంగన బంగరులేకున్న నరకముండదుగదా?

క. చిఱునగవు నగుచుఁ గాయము
పిఱుసు విధంబున నటించి వెలఁది హొయల్గా,
గిఱగిఱఁగనుఁ గవఁ ద్రిప్పిన
సుఱసుఱయని పోని మైన సుఖిక్కును బాలిక.

కావున నిఁకముందు కాంతలమోహము దిక్కైనం జూడను. అంతటి మఠాచార్యుఁడే యోగతియయ్యెను.

ధోండు:— (ప్రవేశించి) ఏమి ఖండోజీ! ఏమేమో మాటలాడుకొనుచున్నావు?

ఖండోజీ:— నిజముగా నెలఁతల నేను జూడను జూడను (అనుచు కన్నులు మూసికొనును.)

ధోండు:— ఏమయా నీవార్త? ఏ యింతినిఁజూచి భ్రాంతిపడితివి?

ఖండోజీ:— నేనుఁజూడను జూడను. స్త్రీముఖంబులోఁదు జూడను.

ధోండు:— ఏమి ఖండోజీ! నీకుఁబిచ్చిపట్టెనా యేమి? ఇటుల మాటలాడెదవు? నేను నెలఁతనుగాను నీమిత్రుఁడను ధోండు.

ఖండు:— (కనులు తెఱచి) ఓ ఓ నామిత్రమా! అటులయినసరి. రావయ్యా! ఎచ్చటికిఁ బోయెదవు? డాఁడియాగోను గారాగృహంబున త్రోయుట చూడంబోయెదవా?

ధోండు:— ఏమి ఏమి! డాఁడియాగోను చెఱఁద్రోయుటేల? ఎవరికే నేరమొనర్చెను?

ఖండు:— ఏమోయి! నీవు త్రేతాయుగమునందుండఁ దగినవాఁడవు. ఇపుడు నాలుగుదినములుగా రాజకీయాధికారులును మతాధికారులునుగూడి విచారణజరిపి భానువారమున వానినురిదీయవలెననియును సంతపటుకుఁ జెఱయందుంచవలెననియును నేఁడు విధించిరి. ఇది దేశమెల్లెడం దెలుసును. నీ వేలోకమందుంటివో?

ధోండు:— అయ్యా! నేను కళ్యాణపురినుండి యిపుడేవచ్చుచున్నాను. నాకిచటివార్త లెవ్వియును దెలియవు? డాఁడియాగో మఠాచార్యుఁడే! ఉరిఁబడునంతటి తప్పుఁడేమి గొనరించెను?

ఖండు:— మతాచార్యులైననేమి? మతస్థాపనాచార్యులైననేమి? వారందరు చేసేదేమిపాప దూరేదడోవ్వరగుదురు". యజమానిమీద నమ్మకముంచియున్నది. పాపము ఆడదాయియును వారిని యెంతటిసభ్యులము! ఎంతటిపండితులము! అతిసనాతని యెంతటి పాపభయస్థురాలు!

ధోండు:— అవునయ్యా! వారిని సాధుశక్తిగా తెలుసును, నిష్ఠూర్యతో మూర్ఖులు తూగాడు. వారికి ఏదేదే శిక్షార్హరిచరుము?

ఖండు:— ఓహోనయ్యా! మోహపుకూతుర్లపాటు కలదున్నది. ఆ స్త్రీ సుందరియుంట దానికేలాది వినికి తిమ్మతెవులు పుట్టెనట. అన్యాక్రాంతవాదయునకు నోడక దానియనుభూతిపై నపవాదంబు లాపాదించెనట. ఆ యువతులను బలాత్కారముపయిత్నించెనట. ఈపాపముచాలక బీజాపురము నందలి రాజద్రోహులకు బలముతోడ పోవ్యదేవనని బాగానముచ్చి వారిచే మిగుల రోక్కము గ్రహించెనట.

ధోండు:— ఛీ ఛీ! ఎంతటిపాపము! వానిని వెయ్యిరూరు లుతీదీసినను గరితీఅము.

ఖండు:— ఒకతూరికే ప్రాణములుపోవును. వెయ్యితూరులెటులయా చంపునది?

ధోండు:— అటు కాదయా. ఈటీని క్షావకమును వెలిదీసి పోషించుటరల యుత్తిసేయుచు రావలెను. ఇటులయిన దుర్మార్గులు భయపడుదురు.

ఖండు:— అంతటిహింసకు గురిసేయుట ధర్మంబుగాదు. పాపము వాడేమి సేయును? కామాతురుడై కనులుగానక యిట్టిదుష్కృత్య మొనరించినాడు. మానసమను తురంగము బుద్ధియను రాశ వశము మీఱిన నవరాపగలరు?

ధోండు:— ఏమయ్యా! అటులాడెదవు? వివేకమను కళ్లెమున బిగబట్టినచో మానస తురంగమెటు వశము మీఱును? అదికదా మానవధర్మము? వివేకము లేని మానవుడు నరపశువుగదా?

ఖండు:— అవునయ్యా! నేర్చినవీగులు గుమ్మరింపవచ్చును. ఆ నీతిరీతి నటించుటకష్టము. అందునస్త్రీల విషయములో నీతినసరించుట యసాధ్యము. కావుననే నేను నైలంతులజాపనని నిర్ధరించితిని.

ధోండు:— చేతకానివారి బ్రతుకింతయగదా? ధీరుడు నాతులమధ్య నుండియు వారిమాయావాసర లకుడ లోంగాక తన ధీరత్వంబుస్థాపించు.

ఖండు:— అట్టిధీరుడు ప్రపంచంబున నరుదు. అవివేకబీజ మదియేమోగాని యెరువు నీరులేకవృద్ధమై మానసక్షేత్రంబునం బెరుగుచుండును. అనుభవకుఠారమొకటి తప్ప దానిని భేదించున దెద్దియు లేదు. మనకేల యిపుడా మాటలు? ధానువారమునాడు వానిని నుదిటియందుచ్చు చూడను వచ్చెదవుగదా?

ధోండు:— అగత్యముగా వచ్చెదను. అమ్మవారుభావుడ బాల్మిడా, యతనిసోదరి పేథరి మీరియా యెచట బసచేసినారు? వారినిదర్శించి రావలయును. పాపములు దొలంగును.

ఖండు:— అయ్యా! వారు మనయింటి సరసనే బస చేసినారు. నేడేయుదయమున్న గతునకు వారివుర వెళ్లులాగునం శైవాచార్యుల్కు. ఆర్మీడా గారికి ముఖ్యమతాధికారత్వ మొసంగబడినది.

ధోండు:— అటులనయినం ద్వరగాంబోయి వారినిదర్శించి గృహంబునకు వెళ్లుదముదయ్యా.

(నిష్క్రమింతురు.)

ద్వితీయరంగము.

గోవా, కారాగృహము.

"డియాగో" బలదాసర్.

డియాగో:-(కిటికీలోనుండి స్వగతము.) అకటకటా! కుటిలవర్తనుల బ్రదుకిటులగుట సహజముగదా? వెక్కిరింపఁబోయి యాలకులఁబడినట్లయ్యె. వేలుచూపి వెకలుఁడనైతిని. కామాంధుఁడనై వేఁదలంచినదేమి? కాక ఫలించినదేమి? ఆ నీలాలకంబూని లీలాలోలుఁడనై సుఖజలధిలో నోలలాడందలంచి కటకట గాలంబుఁ దెచ్చికొంటిని. రాజ్యంబు నేలఁగోరిన నేను కారాగృహంబునఁగూలితి. అయ్యో! నిష్కళంకుని నిరపరాధుని నిష్కారణముగ నేఁచిన పాపాత్ము నకుదైవ మీ ప్రాయశ్చిత్తమ విధించిన ధర్మమేగదా? పరస్త్రీయోభివృద్ధి నోర్వలేనాఁడు సుఖమానుఁడుగాఁడే? నీనిందలిసియు నమ్ముఁడొలుమూఁకులు పరుల బాధింతురు. ఇది ఖలలక్షణము.

కం. సరివారి పరువు సైఁపని
నరుఁడీశ్వర కొప్పులు లేక నవయుచుఁ గుందున్
ఖరుఁడని ఖలుఁడని దూఱుచు
సరసులు రోయుదురు వాని సరసన్ జనఁగన్.

హా హా! ఇంతటి దుర్భాగ్యంబునకు గురియయ్యెఁగదా నా బ్రదుకు? గతజలసేతుబంధంబు రీతి నిప్పుడే మనికొనిననేమి ప్రయోజనము? అటులని కారాగృహంబునం జిక్కి కాతియలు గుమురుచు నూరక యుందునా? ఉండక యేమి సేయనగు? కారాగృహవిముక్తుఁడగుట యెటుల? అయితినిదో చెడినపేరు మరలకుదురునా?... ఊ! ఏమీ! యిటు లాలోచించెదను? ప్రపంచంబున నందఱు సుగుణసంపన్నులే యున్నారా? లేరుగదా? మంచివారరుదు. మంచి చెడుగులు ప్రకృతిజన్యంబులు. మంచివానికి వచ్చులాభమేమి? చెడ్డవానికి లోపమేమి? ఉభయులకును శరీరాయాసఫలముగదా యుదరపోషణసాధనము? శారీరకష్ట ముభయులకు సామాన్యధర్మము. కావున దుర్మార్గుఁడనై మనియెద. హా! ఇందుండి వెలువడు మార్గంబెద్ది? పండక పంటకనుగుదునా? యిల్లిందక కాల్చరుగునా? చిక్కియిగ్గిలించుటకంటె వెళ్ళి వెక్కిరించుట మేలుగదా?

ఉ. కారను జిక్కి కాతియలఁగాయము కష్టము నొందుచుండఁగా
వైరులు నన్నుఁగాంచి నగువారుగదా! తగదిట్టియున్కి యే
తీరుననైన వెల్వడి సతీమణి మేరియఁబట్టి కూడెదన్
పౌరుషసాహసాఢ్యుఁడని ప్రస్తుతిపాత్రుఁడనై చరించెదన్.

సరి! సరి! ఇటులనే యోచింపవలయును. న్యాయాధికారి నామిత్రుఁడు తీవ్రంగాచి యుండును. ఈకారాగృహము వెల్వడి వానిం గూడవలయును. కాదేని వారాశి నిర్బంధము విరాఁ కొండైన నామిత్రుఁడు వెడలిపోవును. నేఁడే విచారణముగించి యధికారులు నన్ను గాఁచబడ

ద్రోయుదురని యెవరెఱుంగుదురు? విచారణకాలమునందుఁ దప్పించికొనుపోను నేఁజేసిన యత్నము నిష్ఫలమయ్యె. మంచిది. ఇప్పుడేమికాదవయియ్యె! నాబావగదా రెండవ జామున నీకారాగృహ రక్షణాధికారిగా వచ్చును? అపుడించుక నాబుద్ధిలాఘవముఁ జూపెద. ఇప్పుడెంతప్రొద్దైనది? తొమ్మిదిఘంటలుగదా? ఇఁక నతఁడు వచ్చుననితోఁచును. నుంచిది రానిమ్ము.

[బలదాసర్ ప్రవేశము.]

బలదాసర్:- నాయనా! డియాగో! ఎంతకష్టంబనుభవింపవలసివచ్చెను? నీ సోదరి నీకై పడువ్యసనం బపరిమితంబుగదా? విచారణాధ్యక్షులకు లంచము లిచ్చియయినను వారిని మనదారికిం ద్రిప్పను నేఁ బడినపాటంతయును వ్యర్థమయ్యెను. ఏమి సేయుదును?

డియాగో - (కారాగృహములోనుండి) బావా! నాప్రాప్తియిటులుండ నెవరేమియొనఁరించిన నేమి ఫలము! బావా! అమానుషముగా మనుటకంటెను మరణమే మేలని తోఁచెడు; అందులకు నేసిద్ధపడియున్నాడను. అయ్యో! ఎంతకష్టపడి ధనమార్జించితిని? కుడకదినాసోపిరికైన ననుభవింపను లేదాయెఁగా? నేలపాలయి పోయెనుగదా?

బలదాసర్:-డియాగో! అంతటి ధనమారీతిఁ గోలుపోవుట మేలుగాదు. ఎచటదాఁచితివి?

డియాగో:-బావా! ముదగల్లులో నొకరహస్య ప్రదేశమునందు పాతినాను. ఇతరుల కగోచరంబది.

బలదాసర్:-డియాగో! దానిందెచ్చు నెరవెద్ది? (ఆలోచన నభినయించి) డియాగో! నీగది గాలిగూడు జూచితివియా? ఒక త్రాడిచ్చినచో దాని సహాయమున గోడమునుకి తప్పించికొనిపోయి ద్రవ్యముఁదెచ్చెదవా?

డియాగో:- బావగారూ! మంచియాలోచన వెదకితిరి. నాసామర్థ్యమునకందుండి దుముకుటెంతపని? ఒకవేళ మరల నే దొరికినను మరణదండనకంటెను నాకుఁ గాఁదగిన హెచ్చుశిక్ష లేదుగదా? దైవానుగ్రహంబున ముదగల్లు జేరినచో నాద్రవ్యమంతయుఁ నాసోదరికింజేర్చి మరణశిక్ష సుఖముగా ననుభవింపెద.

బలదాసర్:- డియాగో! అటులయిన నీపగ్గమందికొనుము, (అనుచు నొకత్రాడు లోనికి వేయును)

డియాగో:-(పగ్గమందికొని యిటులటులం జూచి) బావగారూ! గాలిగూడు నిండా యెత్తుననున్నది. అందున్న సలాకకు నీపగ్గముగట్టుటెటుల?

బలదాసర్:-డియాగో! నేలోనికి వచ్చినచో నాపై నిలిచి యా యినుపకడ్డీ నందెదవా?

డియాగో:- బావగారూ! ప్రయత్నించెద రండి.

బలదాసర్:- వెనుకవాకిలినుండి వచ్చెద (అనుచు వెళ్లును)

డియాగో:-(స్వగతము) అంతటి యెత్తునుండి దుమికినచో భానువారవు మరణము బృహస్పతివారమే సిద్ధించు. మాబావలోనికిరానిమ్ము, వానిపనిముగించి నా తలఁచిన కార్యంబు నెరవేర్చి కొనెదను.

(బలదాసర్ ప్రవేశము.)

బావగారూ! రండి. యిటునిలువుడి. నే మీపైనెచ్చిన మీయంగరేఖమాయును. దానిని విప్పుదురా? నేనును నా యంగరేఖ విప్పెదను.

బలదాసర్:-మంచిది. (అనుచు నంగివిప్పును)

డియాగో:-(తనయంగివిప్పి) బావగారూ గోడకుమొగముత్రిప్పి యించుకవంగెదరా ?

(బలదాసర్ వంగును డియాగో వానింబట్టి క్రిందఁబడద్రొచి పైనఁగూర్చుండును)

బలదాసర్:-డియాగో! ఏమి నన్నుఁగ్రిందికిఁ గెడపి పైనఁగూర్చుంటివి?

డియాగో:- బావగారూ! కుయ్యకయూరకుండుడు, మీచాంచల్యముకదలుఁడు. మిమ్మిపుడు గట్టెద.

బలదాసర్:-అయ్యో! డియాగో! నన్నువదలుము. అటుచేయకుము; నాజీవనము కెడపకుము (అనుచుఁ గదలియాడును)

డియాగో:-బావగారూ! మీరు కదలక యూరకుండెదరా ! నాచేతిపిడివాలున కాహుతి యిత్తునా ?

(అనుచుఁ బిడివాలుచూపును)

బలదాసర్:-డియాగో! చంపకుము-చంపకుము! నీయానతిరీతిఁ బడియుండెద.

డియాగో:-అదిగదా బావగారి బుద్ధికుశలత? (అనుచుఁ జేతులుగాళ్లుగట్టివైచి, బలదాసర్ యంగరేఖ దొడఁగికొని కారాగృహముకెల్పడి తలుపుమూసి)

ఉ. పంజరమందుఁజిక్కి బహుబాధలఁ జెందెడు పక్షివైవడిన్
రంజనదక్కి కారఁబడి రాయిడిఁజెందఁగ నెవ్వఁడోపు? నే
నంజక యీ తలంబు దిగనాడి విదేశముఁజేరి యెట్టులై
నం జెలువారు మేతియును నావశవర్తినిగా నొనర్చెదన్.

ఈస్థలంబున శోకనిమిత్తమైన నిఁకనిలువఁజనదు, శీఘ్రంబునంబోయి పడవఁజేరి తెల్లవాఱు నంతలో నీయధికారుల మేరమీరిన దూరదేశంబుఁ జేరెద.

(నిష్క్రమించు.)

తృతీయరంగము.

అస్మార్ బేగు—సుల్తానబేగు.

అస్మార్:—(సుల్తానాబేగునుఁజూచి) తల్లీ! ఇంతటినుండి నిను పెంపుకొంచుమేర మీ కెను. ఇఁకనెవరిదారి వారిదియ. మక్కామదీనులకు నీవేపొమ్ము. నేను ఢిల్లీ నగరంబునకుం బోయెద.

సుల్తానా:- ఢిల్లీలోఁ గార్యమేమి?

అస్మార్:—పాదుషాకడ్డఁగొలువు.

సుల్తానా:- కుమారా! కొలువేల? ఒంటికిలేని వ్యాధిఁదెచ్చుకోనేల? కొలువు బలుబరువు. ఆకొలువుగదా నిన్నింతటి కొలఁదించినది? ఆకొలువుపేరు కలలైన దలపఁకుము. మక్కాకుంబోయి సుఖమున నుందము.

సీ. సతతవేతన మృషాసంతుష్టియవుఁగాని
నిరతసంతృప్తియే నీచసేవ?
విపుల విత్తాజ్ఞనావితంస మవుఁగాని
నిరపాయమార్గమే నీచసేవ?
అధికారమోహమదా కృతి యవుఁగాని
నిర్మలధర్మమే నీచసేవ?
అవినయాఖ్యవివేక భవదుఃఖ మవుఁగాని
నిరవద్యసుఖదమే నీచసేవ?

గీ. నియమవిరహిత దేహవిక్రయము గాని
నీతియుతహితకర్మమే నీచసేవ?
నిగమ నిగదిత నింద్యము నీచసేవ?
నీకుఁదగునేర? తనయ! యీ నీచసేవ?

అస్మర్:—తండ్రీ! సుఖమునకును నాకును నాకమునకు నరకమునకు నున్నంత దూరము. అవమానవహ్ని గుండెలోనంబడి నిలువెల్లంగాలుచుండు నాకు సుఖముండునే? "అనర్ఘ్యాంల్లాతి దుర్వాక్యం మేఘాంతరితర్కాదవత్" యనునది వినవే? అకటకటా! అంతటి యవమానమా? నే గోరివరించిన నారీమణియెదుట నన్నుఁ గేరి దూరిన వైరుల ప్రాణవాయువులు గ్రోలునంత వఱకు నాకనులనిద్రపట్టునా?

ఉ. వైరులు మేరమీఱి నను వారక దూఱుచుఁ గేర, నేను, నా
ధారములేనిపాఱుని విధంబున సొంపఱి, పందఁబోలితిన్
ధారణిఁ బ్రాణమున్న నది తప్పినవాఁడనుగానె? యక్కటా!
యా రిపురాజి నాజిఁదెగటార్పక కన్నుల నిద్రపట్టునే?

తండ్రీ! ఆస్థానమునం దానాఁటి సభ్యుల మాటలు నామేననాఁటి తూటులువడినవి. వారిని ఖండించి వాదారను జొరియాను జేరుటకంటె వేఱుసుఖ మీధారణి నాకొద్దియును లేదు.

సుల్తాన్:- కుమారా! ఈచలపాదితనము వలదు. నాహితమువినుము.

మ. పగసాధింపఁగఁబూను వాంఛమదికిన్ బ్రహ్లాదమున్గూర్చి, యిం
పుగనుండాదినిఁ గొన్నినాళ్లు, పిదపన్ బోకార్చునమ్మోదమున్
వగపన్ వహ్నిఁదగల్చి కాల్చుమతినిన్ వాడించుదేహంబునున్
దగదెవ్వారికి నిట్టిబుద్ధి విను నా తండ్రీ! హితంబంతయున్.

బాలకా! బలాబలంబులెఱుంగక చలముసాధింపఁ గోరుట నేలవిడిచిన సాముగదా? నీవా యొక్కఁడవు. బలహీనుఁడవు. నీవైరులా బలవంతులు: రాజ్యాధికారులు: వారితో నీవు పోరసల్పుట మృగేంద్రములతో గజశాబకము పోరుసల్పుటగాదా? [illegible]

మెదరిన విధంబుగదా? తనయా! కొండను మేషము ఢీకొనిన నేమియగును? నక్కయెక్కడ? నాకలోకమెక్కడ? వలదిట్టిదుర్బుద్ధి. నాహితమువినుము. తాలిమిబూనుము. తాలిమి నిను గాపాడును తనయా!

కం. వ్యసన వ్రణ పీడితులకు
నసదృశ తైలంబు తాలిమయి యింపొసఁగున్
దోసఁగుల యిల్లగు చలమున
నసువులు బోకార్చి కొందురా? కీడిదిరా!

తనయా! చలము ముంచును. తాలిమి తేల్చును. చలము దుర్బలము. తాలిమి బలము. చలము తను జంపువిషము. తాలిమి బ్రదికించు నమృతము చలము రాజ్యము గూలించు. తాలిమి రాజ్యమేలించు. ఇట్టిసుగుణాలవాలమయిన తాలిమి వదలి కలుషజాలమైన చలమూనుటతగునా? వలదీచలము.

అన్వర్:—(కోపమున) ముదిమదితప్పి యేమిమాటలాడెదవు?

కం. మదికుదురు చెదరి ధీరత
వదలిన ముదుసలివి నీకు వచ్చునె ధైర్యం?
బదరని గుండియగల నా
మదినొవ్వఁగఁ బలుకవలదు మానుము తండ్రీ!

జనకా! నీవీభంగి పిరికిపలుకులు బలికి నన్నుఁ గలంపకుము. ఆ ఢిల్లీ చక్రవర్తింజేరి యేతీరుననైన నెట్టికార్యంబునైనఁ జేసి వైరశుద్ధిం వారిఁ గనియెద. అంతవఱకును మానావమానంబులు తృణసమానముగాఁ జూచెద. విఫల మనోరథుఁడనైతినేని విగతాసువునయ్యెదనుగాని జీవచ్ఛవుఁడనై బ్రదికియుండనోప. ఇద్దియనా నిర్ధారణము, ననుఁగాదని పలుకకుము.

సుల్తాన్:— తనయా! నిను మక్కాకుం బిలిచికొని పోయెదనని మహారాణిగారికి వాగ్దానంబిచ్చి నీ మరణదండనఁ దప్పించితిని! ఇపుడు నీవీరీతి వేఱుదారిఁబోయిన వారేమని నను దలంతురో యాలోచింపవలదా?

కం. నాలుక మానము దెచ్చును
నాలుక యవమానమిచ్చు నరులకుఁగాన్
నాలుక కాపాడఁగవలె
నీ లోకమునందు శాస్త్రహితమిది తనయా!

తనయా! జనకునిమాట జవదాటుట ధర్మముగాదు! కొలువునీకేల? నే బ్రదికి నన్నిదినంబులు నిన్ను సుఖంబుగాఁ బోషింతును. మక్కాకురమ్ము.

అన్వర్:— [కినుకతో] ఏమీ! కూరుఁడనై జన్మించి పెంపుడు వేఁపిబలె నీ ప్రాపునఁ బడియుండవలెనా? అదిపౌరుషమా? వలదిట్టిపలుకులు.

సుల్తాన్:— కుమారా! నన్నిట్టివృద్ధదశలో నొంటరిగా విదేశమున వదలి పోవుదువా? జరామయుండనై
క్రుంగుతతి నీవుదప్ప నను రక్షించు దిక్కెవరు?

సీ. ఏకపుత్రుండని యేమఱకెత్తుటేఁ
గనుఱెప్పవేయక కాచినాఁడ
నీరెండకైనను నిలిచినవాఁడునో
యనుచు నీయారోగ్య మరసినాఁడ
వంశమువర్ధించువాఁడవు నీవని
కలవిద్యలెల్లనుఁ గఱపినాఁడ
అన్నవస్త్రాదులనైననేఁ గోరక
కొదవలేనిధనంబు కూర్చినాఁడ

తే. గీ. యింత యొనరింపఁ గతము నీవెన్నఁగాదె?
జరను గ్రుంగెడు వేళను సరసనుండి
యధికమమతను బోషింతు వనుచుఁగాదె?
తనయ! నినుఁ బెంచితిని యిన్నిదినములయ్యో!

కుమారా! ఇన్ని యిడుమలఁ గుడిచి నిన్నుఁ గాపాడిన నాయందు నీకె కఠినత యేల? తనయా!
నా మరణానంతరమున నీవెంతైన నుండనగుఁగదా! ఇప్పుడు నన్నెడఁబాయుట నీకుధర్మమా!
ఇది కలుషకర్మముగాదా? నినువేఁడెద. నీ పయనము వదలుము.

ఆస్మర్ బేగ్:— చాలు చాలు! నీ బయకారి మాయలసుద్దులు. చచ్చుటకు సిద్ధపడియున్న నిన్నుఁ గాచికొని
యుండు పనియా నేను జేయునది? సరి సరి! మంచిహితము లుపదేశించితివి! ఇట్టి బోధ
నలు నాయందు ఫలించునని చూచితివేమో? ఎన్నటికిని ఫలింపవు. ద్రవ్యమిచ్చినచో
నెవఁడయిన నినుఁ గాచికొని యుండును. నీవు ఇచ్చినచో నెవ్వఁడో యొకఁడు నిన్నిడ్చి
వేయును. ఇంతపనికి నే నేల? ప్రయాణమయ్యెదను. నన్ను నివారింపకుము.

సుల్తాన్:— తనయా! తనయా! అస్మర్! అస్మర్! వలదు వలదు పోవలదు. నన్ను దిగనాడి పోవలదు.
కుమారా!

కం. కుల శీలంబులు దలఁపుమ
కలఁగకుమా చలముఁ బెంచి, కానిపనులనున్
దలఁపకుమా, ముదసలి నను
గలుషంబులు ప్రేలి యిటులఁ గాతెంపకుమా.

తనయా! ఇట్టికఠిన కలుషవాక్కులచే నను గలఁచెదవేల? నా హితము వినకేని యందుల
ఫలమనుభవింతువు. వలదీచలపోరుతనము.

ఆస్మర్ బేగ్:— ఏమీ! నాకు శాపమిచ్చెదవా? ఇట్టి గుడ్డి బెదరింపులకు బెదరువాఁడనా నేను? చాలు చాలు
నీ యేడ్పుహితములు వినువారెవరు? ఎవరిదారి వారిది. నను నివారింపకుము.

(అనుచు నిష్క్రమించును)

సుల్తాను:— అయ్యో! కుమారా! నన్నుఁగాదని వెడలితివియా? ఛీ! చాండాలా! ఎంతదురాత్ముండ వైతివి?... హా! హా! పుడమిలో దుష్పుత్రుఁడు బుట్టుటకంటెను తండ్రి గొడ్డగుట మేలు గదా? అకటకటా?

సీ. పులికి మాంసంబిడి పోషింప నది
తలఁచి రక్తముఁబంపు విధముగాదె?
పాలోసి యిడి పెంచఁబోయని పాముటు
లౌఁగదా! దుష్పుత్రుఁడవని నకట
అనపత్యుఁడగుట మే లవినీత తనయునిఁ
గలుషాపచారునిఁ గనుటకంటె
అట్టిపుత్రుఁడు పుట్టినప్పుడే తండ్రి
పోఁదట్టక తడయుట తప్పు తప్పు

తే॥గీ. ఏమిసేయుదు దైవమా! యెంతకిలిన
కాలమునఁగూడె వృద్ధుఁడై కాలమునను
మానసోపని దుఃఖ మనూనమయ్యె
మనఁగ నోపను నే జరామయుఁడనైతి

అయ్యో! అస్మకా! నీవు పుట్టి నాకెంతయు [illegible] దెప్పితి? [illegible] పోయిన దినముననే నీవును బోయియుండిన దుఃఖము [illegible] కాలమున కూఁబడిల్లు చుంటిని గదా! నీవు జనించి నాపేరు [illegible] కులమునకే యపయశము దెచ్చితివి. అయ్యో! [illegible] పీఁడెంతటి యదృష్ట వంతుఁడగునోయని యుప్పొంగు చుంటినిగదా? [illegible] పెద వారిఁబట్టుట తెలియ నైతివి. ఏమిసేయుదును? చిన్న చెప్పు పెద్దగద్ద యనునది నిజమయ్యె! ఇఁక నీ ప్రపంచంబున నా కెవరున్నారని జీవింతును? హా! ప్రాణంబు వదలుట మేలు. అపని నిచట నేల సేయవలెను? మక్కా-కుంబోయి యా పుణ్యక్షేత్రముననే యసువులు త్యజించెద.

(నిష్క్రమించును)

చతుర్థరంగము.

అస్మకాదే:—నాకుంబట్టిన పీడ నేటికి వదలెను. కాలినంకలిగదా మురసలితోడు! ముందు కర్తవ్యంబెద్ది? ఢిల్లినగరముగదా నేఁ బోఁదలంచిన పట్టణము? గచ్ఛత్పిపీలికా న్యాయమున నాపురిఁ జేరెదను. చేరి యేమిసేయుదును? అది నాకుఁగ్రొత్త. మిత్రులు లేరు:..ఏమీ! ఆలోచన యేల? ఊరుక్రొత్తదైన నోరు క్రొత్తదియా? బుద్ధిక్రొత్తదియా? పోరెదను. జనులలోఁ బరిచయము చేసికొనియెదను!... వెనుకఁ జేయఁదగినపనియేమి? పాదుషా కొమారుని స్నేహ మార్జింపవలెను. అతఁడు పటుదిటగాయకుల మిత్రుఁడఁట. జారశాంతాదిపోషకుఁడఁట. నంత మ్ముఖహాసముల పనులమునగదా? వానిఁ జెంది రాజాశ్వఖరన్యాయ మనుసరించి విచారా

విచారములు మాని వాని దుర్వృత్తులకెల్లఁ దోడయి యే నీచకృత్యములనైన నాచరించి యాదరపోషణకై ధనమార్జించెద నిపుడ సేనాధిపత్యంబు సంపాదించెద. అనంతర మహామ న్యగరు [illegible] స్త్రీల [illegible] మును వర్ణించి యా పురిపై దండెత్తు నటుల [illegible] చేసెద [illegible]. జోరియాను దారగఁజేసికొని [illegible] నాయంతటి ధన్యుఁడు [illegible] మవలుగుఁగదా? అటులేలగు?

గీ. వైరవు దొంగకెను ఫలమబ్బు వెలిప వలదు
మనమ! చెదరక నీవు నెమ్మదినిఁ గనుము
మానమర్యాదలను మాని కానిపనుల
నైనఁ జేయుము నెవ్వని ఐనను యింక.

ఇదియ నా నిర్ధారణము [illegible] మింద్గానిది. ఇంచుక విశ్రమించుకొని ప్రయాణ మర్యాద (పండుకొనియుండును)

(బాష్పాప్ యాగో ప్రవేశము.)

డాగడి:— (స్వగతము) హా హా! పలుగిక బ్రతికితి...... అధికారుల మేర దూరమాయె. వారిఁదడి లేదు. ఇంచుక విశ్రమించికొనియెద. (కూర్చుండి)... మాయాపులనోట మన్నుగొట్టి మరణము తప్పించుకొంటిని నిజము. కపని బ్రతికితినని గంతులు వేయుటయే గాదిది... ఆ శాలోదరి యహమన్నగరు నందున్నదిగదా యిపుడు?... అపురి నేఁజేరుపదెటుల? చేరి యా వారిజనయనను గూడు టెటులి?... (ఆలోచన నభినయించి) సరి. ఆ చోరులంజేరి వారికి గురుడనై మేరీమందిరము ప్రవేశించి దానిఁబరిగ్రహింపవలెను.

ఉ. చోరులసంఘ మేర్పరచి చొక్కడుమందులు గూర్చి రాత్రులఁ
దారులుగాచి నిష్కరుణ ద్రవ్యముదోఁచి యనారతంబు నా
హారవిహారము ల్సలిపి యా యహమన్నగరంబుఁజేరి నా
మేరినిఁబట్టితెచ్చెదను మేనునఁ బ్రాణములుండ నేనియున్.

ఇదియ నా నిర్ధారణంబు.

ఆస్మర:— (లేచి స్వగతము) ఏమీ! డియాగో ధ్వనిగనున్నది (లేచినిలిచికొని) అహో! అతఁడేనే! ఏమి డియాగో! ఏకాంగిగ నిచట నిలిచితివి?

డాగడి:— ఓహో ఆస్మర దేగు! నీవేనా? ఎన్నాళ్ళకెన్నాళ్ళకయా విసువాదినది? కుశలమా!

ఆస్మర:— అయ్యో? కష్టజీవులకుఁ గుశలమెచ్చటిదయా?

డాగడి:— ఆ! మఱచితి. ఇటీవల నీకుఁ దెప్పరమైన యుపద్రవము వచ్చెనని వింటిని. అది యెటుల పరిణ మించె?

ఆస్మర దే:— వివరమేల మృత్యుముఖనోటినుండి క్రక్కబడితిని. నా మిత్రులందఱు దుర్మరణంబునకు గురి యైరి. దుర్భర శరీరంబు ధరించి నేనొకఁడ నిలిచినాడ. దారయని నేఁగోరిన [illegible]

యనెడి నారీమణిని నానుండి వెలిదీసిరి. అయ్యో! ఏదియెట్లైనఁగాని యా మదవతిని గడియని నా బ్రదుకేమి బ్రదుకు? వ్యథ - వ్యథ, నిరంతర వ్యథ.

చ. మనసిఁక నేల నేనిలను? మానినిఁ గానని ప్రాణమేల? యా
వనరుహలోచనన్ గనని వాసి యదేఁ? యరాళకుంతలన్
మనసిజ లీలలం గలసి మన్నన లందనిమాన్యతేఁ? యా
ఘననిభవేణి దారఁగను గాంచని జన్మమదేల? మిత్రమా!

డాండి:— అకటా! మిత్రమా! నాబలె నీకును నిట్టికష్టం బొదివెనే? తరుణినిఁ గామించి విఫలమనోరథుఁడనై యహరహంబు వగచు దురదృష్టుండను నేనొకఁడనేయని తలఁచితి. మనమిరువురిపుడు సమానదుఃఖులమైతిమి.

అస్మర్ బేగు:- నీ వెవతెను వరించితివి? అదియెట్లు పరిణమించె?

డాండి:— మిత్రమా! అదియొక చరిత్రగానున్నది. చెప్పఁజాలను. మేరీయను సుందరిని నా యువదారఁగఁ జేయఁదలంచితి. మితిమించితి. ఆనాతియే, యమదూతయై నను బాధించెను. అధికారులు నిజమెఱిఁగి నన్నుఁ జెఱఁదీయ నాజ్ఞాపించి చెఱనుంచిరి. కారఁగాదువారికిఁ గుండ్లుకొట్టి కడకువెడలి, పలాయనమే ప్రాణమని నిలిచినచోట నిలువక పరుగిడి యిటుఁ జేరితి......అయ్యో! మాయుభయుల తలవ్రాఁత యిట్టులయ్యెనే? అకటా! ఆయంగన సంగమ సుఖానుభవరహితుఁడనే నవని మని యేమిప్రయోజనము?—అకటకటా! జనన భూమికి దూరమైతిమి. బంధువులతో దూఱువడితిమి. రాజదండనకు గుఱియైతిమి. మిత్రులకు శత్రులైతిమి. జనులలో నారడిపాలైతిమి. కడుపునకుఁ గూడులేదయ్యె. పట్ట నొక కొమ్మలేదయ్యె. రమ్మనియొక బలుకుఁ బలుకువారులేరు. మనగతి యిటులయ్యె. ఏమి సేయుదము?

అస్మర్:— మిత్రమా! రండావేణి స్మరణవ్యాయమ్మునఁ జింతించిన నేమిప్రయోజనము? అరణ్యరోదనముగదా? పోనిమ్ము 'యద్గతంతద్గతంగతం'. దుష్టులమని యపయశమునొందిన మనకు మరల మంచిపేరువచ్చునా? చెడినపాలు చక్కనగునా? చెడినపేరు చక్కఁబడునా? ముందు దుర్మార్గవృత్తియె మనకు జీవనవృత్తి. ఇట్టికష్టవృత్తినైనను మనము మనఁగోరుట మనమోహించిన మానినీమణులఁ బొందుటకుఁగదా? దానికై మానవప్రయత్నము సేయవలెను. " నహిసుఖం దుఃఖైర్వినాలభ్యతే " యనునది వినవా?

డాండి:— నిజము నిజము. అదిమాననిచో మనము మననేల? దానికై యేమి యాలోచించితివి?

అస్మర్:— పాదుషా కొమారునివద్ద కొలువు సంపాదింపఁ బ్రయత్నింతము.

డాండి:— సరి సరి. కాలుపెనమునుండి కీలి కీలలలోఁబడిన వెకలు లగుదుము. చేరుతిచ్చి పగ్గము గట్టించికొనువారు గలరే? పాదుషా గోవావారికిఁ బరమమిత్రుఁడు బీజాపూరువారి యరివర్గమునఁ జేరినవాఁడును కాదు. మనపూర్వచరితం బతఁడెఱిఁగెనేని ముల్లుతీసి కొఱ్ఱువెట్టించికొనిన వారితీరి నగుదుము. ఆలోచనచేయుము.

అస్మర్:— ఆలోచన గీలోచనలకిది తఱిగాదు. నాతలఁచినదియె చక్కని మార్గము.

డాండియాగో:- క. ఆలోచన మమృతంబని
యాలోకులు వాడికొనెడి హితముమఱచితే?
యేలా వేగిరపాటది
మేలగునే యేరికైన? మిత్రమ! వినుమా!

డాండి:— మిత్రమా! నాలోదనారహితులమై యిపుడెన్ని యిడుమలఁగుడుచున్నారము యాదితివిగదా?

చ. వెరవఱి కార్యములెన్నె అపి, విక్లిబులైతిమి మున్నె మేము, మీఁ
దరయక రాజదండనల నారడిపాల్పడి నిల్వ నీడయుఁ
దొరకక యిప్పుడీగతిని దొంగలఁబోలి చరించువార మీ
త్వరతరమానె? మిత్రమ! నిదానముఁగాఁచిన నబ్బుసర్వముఁ.

అస్మక్:— అటులైన నీవు దలంచునదేమి?

డాండి:— (ఆలోచన నభినయించి.)

గీ. జారచోరులగుమిఁగూర్చి దారిఁగొట్టి
యుదరపోషణ మొనరించుచుండి పిదప
మనము గోరిన వనితల మందిరములు
దూరి నారుల గొనుటయ దారి మనకు.

ఇటులైన “ నేకక్రియాద్వ్యర్థకరీ ” యనినరీతి మనయిష్టార్థముఫలించు.

అస్మక్:— (నవ్వుచు) సరి సరి. మంచియాలోచనయిది; దారులుగొట్టునపుడు దొరకితిమేనిఁ గారాగృహవాసమేగతి. వలదీ దురాలోచన. పాదుషా శూరుఁడైనను జారుఁడు. విశ్వ ప్రయత్నములుచేసి వానిమైత్రి నార్జించిన మనకార్య సాఫల్యంబగు. కొంతకాలము మనము మానమర్యాదలము మాటలే మఱచిపోవలెను.

శా. న్యాయాన్యాయ విచార మారయక నై చ్యానైచ్యము ల్చూద కే
మాయోపాయమునైన బన్నుచును సన్మానంబులందెంది, యా
దేయంబైన ఫలంబు నందికొని యుద్దిష్టావహోత్సాహునిఁ
జేయఁ శక్తులమైతిమేని మనకుఁ జేకూరు నిష్టార్థముల్.

డాండి:— ఎటులయినను బాదుషాసురుని మైత్రి నార్జించితిమిపో, పిదప మనకార్యమెటు ఫలించు?

అస్మక్:— తెలుప మరచితిని. నాదార యిపుడు సుల్తానాచాందుబీబీతోఁగూడి యహమ్మన్నగరమునం దున్నది.

డాండి:— ఏమి విపరీతములాడెదవయా? సుల్తానాయేడ? అహమ్మన్నగరమేడ?

అస్మక్:— నిజము నిజము. అడుగఁదగినదియ యిది. అహమ్మన్నగరమునఁ గలవాములు పెండ్లై రొకరి కుంచినరాజును మతిరొకరు వధించుచు దేశమంత నరాజకమై జనులకు దినమొక గండ

ముగ నుండెను. రాజవంశమునకు బహదూరను బాలుఁడొకఁడు మిగిలెను. ఆ బాలకుని నిర్మూలింప రాజద్రోహులు యత్నింపఁ బరిజనులందఱు మల్హారాచాందుబీని వేఁడికొని యూసోమారుని పేరున రాజ్యమేలుటకు రప్పించుకొన్నారఁట. జననభూమి దాక్షిణ్యమును బట్టియుఁ బుట్టినయిల్లు నిర్వంశమగునని చింతించియు మనసుల్తాను యీరాజ్య మిపు డేలుచున్నది. అందు నాదారనైతమున్నది. పాదుషాహుకుఁడానగరిపై దండెత్తుగా గొనరించిన సేనైతులైన నాసుండనిఁ జెప్పుకొనిరెదరు.

డాడి:— (తలయూఁచి) నాదారనైతమచట నీ యున్నదంటా! మాయిరువురిగుటి యొకటి యయ్యెను. మనకాపాదుషా కొమారుని స్మృతి స్థిరించు మార్గమొకటి యాలోచనీయముగ నున్నది.

అస్మర్:— పురుషప్రయత్నంబుఁ జేయవలెను.

కం. అన్నృతములాడఁగనోడక
మనమున శంకింపకే యుపాసితకృత్యం
బునునైనఁ జేయఁబూనిన
మనయిష్టార్థము లభించి మనువర్గమగున్.

డాడి:— ఫలించినచో మంచి చెప్పవి. మంచిది. ఇఁకముందు మనస్సాక్షియను విషయమునకే నే సెలవిచ్చెద. మాయోపాయముల కాలవాలమై యుండెద. మానమర్యాదలీ మహిలో లేవని తెలిసెద. ఇఁక నాలస్యమేల త్వరగఁబోవుదము.

(నిష్క్రమింతురు)

పంచమరంగము.

ఢిల్లీ పట్టణము.

అస్మర్ బేగు - డాడియాగో.

అస్మర్:— స్వగతము.

చం. చలమునఁబోరి శాత్రవులఁ జయ్యనఁ గూల్చు రణోర్వి, సైనికా
వళి యిపుడయ్యె నావశము వారక వానినిఁగూడి నేఁడు భూ
తలముఁ జలింపఁజేసెదను దప్పను, ముప్పునఁగూడ సైఁచెదన్
వలచిన యౌవనిన్ గలయ వచ్చెను గాలము సంతసంబయెన్.

హా! హా! నాఁడా చాండాలి చాందుబీ యాస్థానమునందుఁ గల్లుద్రావిన కోఁతులబలెఁ జెలరేఁగి పలువిధములఁ బలువకూఁతలు పలికినవైరి వర్గమునుఁజూచి భీషణ రోషరసావేశ జాజ్వల్యమాన మానసుఁడనై నేనాడిన నుడి దక్కించికొనుతటి తటస్థించెను. మాటవాని గనని మానవజన్మంబుండ నేమి? మంద నేమి? వివిధ మాయోపాయములు నెఱపి మూరాష్ట్ర ధ్వాంతాలీ మిర్జాల వీనులలో సీదుకట్టికొని యవారితామోహావహమున కహామన్నగరు

దండెత్తుటకు బోధించి యుద్ధము సాధించితిని. మా యుపాయములకుఁ జిక్కని మోసగాఁ డెవఁడు? పాదుషాగారు సకలసేనను నావశపఱచిరి. రాజ్యాభివృద్ధి నాశింపనివారెవరు? వైరి రాష్ట్రమును మహామారి ముసఁగినట్లు గలంచి కట్టడి దోపిడులు పాసంగులొనరించి నాఁడా సభలో వీనులవ్రయ్యఁగ పరుషదుశ్శ్రవ దూషణ భాషణములాడిన మానవాధముల నాలుకలు నిశాతతర శాతాసిమాన మగు నా కరవాలధారచేఁ గోసి వైరశుద్ధి నొంది సంతసించెద. అరుల నురులం దవిలించి మదమందని వాఁడెవఁడు? నా కార్యసాఫల్యమునకు సంచకరువుగ నహమన్నగరున సమ్మోహకలహములు సంభవించెనఁట. అంతశ్ఛిద్రములంగదా రాజ్యోపద్రవములు రాష్ట్రక్షయకారణములు? దక్కను సేనానియగు మియాఁ మిర్జా యొక్కఁడివానినో యొక్కబాలుని నహమన్నగర పీఠపదాఖ్యుఁడని పేరిడి దానిసాధించుటకుఁ బాదుషాగారి సాహాయ్యముఁ గోరెనఁట. మార్జాలమునరసిన మూషకము చేరినట్లాయెను. నా యత్నించు పనిలో నాపద స్వల్పము. లాభము హెచ్చు. జయము సిద్ధము. కోరియా లభించుట సిద్ధాంతము. ఇఁక నా లావణ్యలలామను బూవిలుకాని లీలాకేళిలో నేలెద. ఇదికదా గారావనుని పౌరుషము?

చం. పలచిన యింతిని న్వదలి వంతలఁగుందుట పౌరుషమ్మె? భూ
తలమున నట్టి పంద ఘనతన్గను నే సరివారిలోన? నా
కులుకుమిటారినిన్ గవిసి క్రొవ్విన యాబిసుఖానుఁ జంపి పూ
విలుతుని కేళిలో సతిని వేడుక నేలుదు నాత్మసంపదన్.

(డాన్ డియాగో ప్రవేశము.)

ఏమయ్యా! ప్రయాణసిద్ధుఁడవైతివియా?

డాన్ డీ||-- సిద్ధుఁడను గాక యేమి? అహమన్నగరునకుఁ బ్రయాణమనిన నా మూపురములు పొంగుచున్నయవి. ఎపుడెపు డాయాన్మేడా నడుగంటఁ బ్రొక్కుదునో. యెపుడెపుడా సుందరియాను రతిక్రీడలఁ దేల్తునోయని యనవరత ముఉవ్విళ్లూరుచున్నవాఁడను. ఇక్కోరియంబు ఫలించుటకు నెక్కాటియలనైనఁ బడియెద.

శా. మానప్రాణధనంబు లెవ్వఁడిల సన్మానించి లాలించు న
వ్వానిన్ మారుఁడు మానవాధమునిగాఁ బాటించి జీవచ్ఛవున్
గా నెంచు న్మదిఁ గాదె? కావున భువిన్ గాంతారతుం డెత్తతిన్
హీనంబవ్వియటంచు మానసమునం దెంచున్ సుఖాసక్తతన్.

ఆన్మర్:— ఇదికదా పౌరుషము? మిత్రమా! ఇట్టికూరుఁడ వాచార్యవృత్తి నెటుల యవలంబించితివయా?

డాన్ డీ:— సఖా! ఆచార్యాధి కార్యంబనెడి యంగరేఖచేఁ గప్పంబడి కాలనేమిబలె జపము నేయుచు నెన్ని యమానిత కృత్యంబులనైన నొనరింపవచ్చును గదా? వందనీయులు నింకానన్సులని

యుండు కారిదూషణ దోషార్హులయిన జనులు నోటికి బీగము వేసికొందురు. ఆచార్యు లకు శిష్యులౌదువారు. వారే యాచార్యుల విశ్వాసపాత్రులు.

అస్వ్న:— అవునయా! యథార్థము వచించితివి. రాజకీయాధికారంబునకంటె నాచార్యాధికారంబీ విషయంబున హెచ్చు.

గీ. మచ్చువేదాంతములుగాదె మచ్చికంటి
గుమిని లాగెడి గాలపు సమితి భువిని?
దీని నెఱిఁగియుఁగాదె నవీనముగను
యాపనాథ్యులు స్వామిత్వ మరయువారు?

డా॥ది॥:—మాజాతి మీజాతియననేల? అన్నిజాతులలోను గొందఱాచార్యులకి వేకూడు.

అస్వ్నాదే:—నిజము! ఈమాటలిఁకఁజాలు. తలివచ్చినపుడు శరీరముదాఁచితిమో బోటులు మనకు దొరకుట బూటకమగును సుమా.

కం. పౌరుషమె మానవంతము
పౌరుషరహితంబునైన పామరునివిధం
బౌరాతి ప్రతిమయుంబలె
పౌరుషరహితుండు బ్రదికి ఫలమేమి యిలన్?

పౌరుషము ప్రాధాన్యము. కష్టములకేమి? అవిపుట్టుకతోడన వచ్చును. వానిని సరకు సేయక కార్యనిర్వాహక కర్తయగుట కీర్తనీయము. పక్షిరాజునుజూచిన సర్పములఁ బోలె వైరులు తమశిరసులు వంతురు. కష్టంబొనఁగూడని కార్యఫలంబు కూరునకిష్టంబగునే? సంతాపానంతరము గదా సంతసమురుచి?

డా॥ది॥:— చక్కఁగఁబలికితివి. నిజమిది. మనసేనంగూడికొని వెళ్లుదము రమ్ము.

అస్వ్నాదే:—పోదము.

(నిష్క్రమణము.)

శ్రీ

చాందుబీచరిత్రము.

షష్ఠాంకము—ప్రథమరంగము.

అహమ్మదునగరు.

రంగయసెట్టి—శేషప్పసెట్టి.

రంగయసెట్టి.—క. చల్లఁగ నిద్దురపట్టిన యిల్లిఁక
వాకిలియు వదలి యెటులేగుదు? నేఁ
బిల్లలఁ బాపల నిఁకనే కల్లఁ
ద్రోయుదును? కఠినకాలము వచ్చెఁగ.

(ఆలోచన నభినయించి.)

ఆకటా! పిల్లపాపలను దూరదేశంబున కెచ్చటికైనను బంపఁగలను. వారిదొక విశేషవిషయము కాదు. పుట్టించిన విధి బ్రదుకు తెలుపఁ జాలఁడా? వారికేల నేఁ జింతింపవలెను? కడుపుఁగట్టి, పిల్లపాపలనోట గడ్డకొట్టి జనులనందఱిని దిక్కుపట్టులఁ బెట్టి నాప్రాణమునకంటె హెచ్చుగ రక్షించిన ధనము నే నెచటఁ బెట్టుదును? కొల్లకొట్టువారు నాయిల్లు పాతాళము వఱకైనను ద్రవ్వి ధనమును కొల్లగింతురు. దీనికేదైననొక సదుపాయంబు సేయవలెను. పాదుషాసేన జయమొందినచో రెండుదినముల గండము తప్పినదికాదు. దానికి వేఱొం దుపాయము సేయవలెను.

(శేషప్పసెట్టి ప్రవేశము.)

శేషప్ప:— (రంగయసెట్టినిఁ జూచి) ఏమి బావా! బేహారమంతయుఁ దీఱినదియా? చింతసేయుదువేల? నష్టమేమయిన వచ్చినదియా?

రంగయ:— ఇంకెక్కడి వ్యాపారము? అపారమే.

శేషప్ప:— బావా! ఇదేమి? ఇంతటి తెంపుమాటలు! దేహారోగ్యముగదా?

రంగయ:— దేహమునకేమి? ఇపుడు బ్రదికినన్ని దినములిఁక బ్రతికెదను. ఈవ్యసనము నన్నేమి సేయును? అది యాయుర్వృద్ధికారి.

శేషప్ప:— మఱియెందుకు నీవిటు మాటలాడెదవు?

రంగయ:— బావా! వినలేదా నిన్నటిచాటింపు?

శేషప్ప:— లేదు. ఏమి యది?

రంగయ:— ఢిల్లీ పాదుషాగారి కొమారుఁడు గొప్పసేనతో మాపురిపైదండెత్తి వచ్చుచున్నాఁడఁట!

మనతల్లి చాందుబీగారిసేన యత్యల్పముగ నున్నయది. ఆతల్లిగారు తమకేతూరి జయము సందియమని యెన్నికాఁబోలు తమపిల్లలగు నుంచు మమ్ము రక్షింపఁ దలంచి యిష్టానుసారము జనులెచ్చటికైనను బోవగునని తెలిపిరి. ఇదియు నా విచారకారణము.

శేషప్ప:— ఏమీ! ఏమీ! పోయినదయేఁమి సంధి. ఈయేఁమి యుద్ధమా? ఈమిడిసిపాటునకుఁ గారణం బేమి?

రంగయ్య:— తురకలకుఁ గారణమేమి కావలయును? కల్లె కత్తిచేతఁ బట్టుదురు. విప్రులయొక్కయు వైశ్యులయొక్కయు రోషము తురకలయందుంపఁబడినది. తురకలు తమ తాలిమంతయును మాకు దాఁకపోసిరి. రోషము వారి శరీరమంతయు నిండి లో నిలువక కండ్లలోను ముక్కుపైనను బొంగుచుండును.

శేషప్ప:— అది నిజము. బావా నిజము. సంధి వీడుటకుఁ గారణం బేమి?

రంగయ్య:— ఎచ్చటనో పల్లకాతిలో ఢిల్లీసేన సమయుచుండెనట. ఈరాజ్యపుసేనలో నెవరో క్రొవ్వి వారి దానిని నష్టగించిరట అందులకు మరల యీయుద్ధము.

శేషప్ప:— ఇంతటి స్వల్పకారణముండదు. మఱియేదో కారణమున్నది.

రంగయ్య:— అది తెలిసినదేకదా? ఢిల్లీపాదుషాయను బిడాల చక్రవర్తి యహమన్నగరను శుకమునుఁ బట్ట సదా కాచియుండును.

శేషప్ప:— ఇది నిజము. మేషయుద్ధములో నక్క చిక్కినట్లు వీరిరువురి పోట్లాటలో మనప్రాణము పోవును.

రంగయ్య:— ప్రాణముపోయినఁ బోసిమ్ము. అంతకంటెను హెచ్చగుధనము పోవును.

శేషప్ప:— ప్రాణముండిన ధనము సంపాదింపనగును.

రంగయ్య:— ధనముపోయిన మీఁదట ప్రాణమున్నఁ బ్రయోజనం బేమి? అందుకు నేఁ జింతించెద.

శేషప్ప:— చింతయేల? బావా! ఎచ్చటికైనను వెళ్లిపోదము. ఊపిరియుండిన నుప్పమ్ముకొని బ్రతుక వచ్చును. దేశములు మనకేమి? ఎచ్చటనుండిన నచ్చటనే యిల్లు వాకిలి.

క. తలఁకోఁదగు నాలోచన
తెలఁగెఱిఁగినమనుజుఁడిలను దెలివిఁగలాఁడిం
పలు నన్యుఁడుగావున, నీ
తలనిట్టులిలువంగఁ దగదు తగదుర బావా.

బావా లెమ్ము. ఇప్పుడే వెళ్లిపోదము.

రంగయ్య:— నేనురాను నీచెల్లెలను పిల్లలను పిలిచికొని పొమ్ము. ఇల్లువాకిలి ధనము ధాన్యము వదలి ప్రాణముండఁగా వెళ్లిపోవుటకు నేనేమి పిచ్చివాఁడనా? నేనురాను రాను-రాను.

శేషప్ప:— పరసేన కొట్టునప్పుడు నీవిచటనుండిన నిను గనికరించివిడుచునా? హింసించును.

రంగయ్య:— అవాంటికిఁదగిన యాలోచనచేసి యంతటి సమయంబున సైతము ధనము సంపాదింప ప్రయత్నించెదను.

శేషప్ప:— బావా! నీవసాధ్యుఁడవు. నాసోదరిని విలిచికొని నేవెళ్లెద. ఆమెకు గోఁచవు నెలవుల కేమయిన నిచ్చెదవా?

రంగయ్య:— ఏమీ! నాభార్య నీయింటిలోఁ బనులు సేసెనందులకు నీవుదానికిఁ గూడుపెట్టినందులకు సరి పోయెను. నేనొక గవ్వయయిననివ్వను.

శేషప్ప:— ఇఁక నీపిల్లలకెవరు కూడుపెట్టవలెను?

రంగయ్య:— వాపిల్లలు నీమేనకోడండ్రుగాదా? మేనత్తకవు వియ్యంకుఁడవనమునఁ గన్యాశ్రయ మడుగుదునా?

శేషప్ప:— (స్వగతము) వీనికి దుర్బుద్ధినఁట్రానము (ప్రకాశముగా) మంచిది బావా! పోయి వచ్చెదను.

రంగయ్య:— ఇంటివరకు నేనువచ్చెద.

(నిష్క్రమము.)

ద్వి తీ య రం గ ము.

ఆల్మేడా - మేరియ - వైద్యశాల.

మేరియ:— అన్నా! నిన్నటిరాత్రి యాతనిత్యశత్రువాయుండుగఁ బ్రాణంబుఁజూని కోటనుబ్రద్దలుగొట్ట సాహసించెనుగదా? అదియెటుల పరిణమించెను?

ఆల్మేడా:— చెల్లెలా! మనతల్లి చాందుబీ మరలఁ దన తల్లి గర్భంబునఁ బుట్టినట్టయ్యెను. మనవారందఱు మృత్యుదేవతవాత మన్నుమొత్తిరి.

మేరియ:— అదియెటుల?

ఆల్మేడ:- క. అరితతి యురులిడి మము, మా
పురితో హిత మిత్రబంధు పుత్రాదులతో
హరియింపనుండ దైవము
కరుణఁ రక్షించె బ్రదుకుఁ గంటిమి తుదకున్.

రాత్రి మనరాణిగా రెప్పటివలె రెప్పలోరెప్ప వేయక కోటపైనుండి యరికోటి కుటిల చర్యలు కట్టుకావలిగఁ గాచుచుండ నాకస్మికముగ నేనచట వెళ్లితిని. ఆకెల్లాదనటుల విశ్వబ్ధముగ నుండెను. పోర్చుగీసు వారివి పాము చెవులనునవి సార్థకముగఁ గ్రిందిదిక్కున సురంగములో మందునించి దట్టించుధ్వని వింటిని. అవ్వార్త వెంటనే రాణిగారికి విన్నవించి యామెయానతి శిరసావహించి యా యపాయస్థలంబుఁ గనుగొంటిని. అక్కడ నిక్కట్టు కలహంబు సంభవించె. అరిసేన పరాజితమయ్యె. అందనేకులు నేలంబడిగూలిరి. ప్రాణావశిష్టులై గాయములచే గాసియలఁబడు గొందఱు మన యౌషధశాల కిపుడే తేఁబడుదురు. వారిలో నొకఁడు మనదేశీయుఁడుగ నున్నవాఁడు.

మేరియ:— అన్నా! వాఁడా క్రూరుఁడు డాండియాగోగా నుండునా?

ఆ. వే. ఒకలినీడ వెన్నుఁ బడి వచ్చుచందాన
కడలుచేరి లేని కర్మఫలము
వెంటనంటివచ్చు విధమున నాపాపి
యెచటఁజూచి లేని నచటనుండు.

అన్నా! వానిపేరనిన నాశరీరము గడగడ వడఁకుచున్నయది. అకటకటా! చన్నీరాత్మ కొని త్రావు మనపోటివారిని నష్టకష్టములఁ బెట్టెను. వాని భీకరాకారంబు నిరంతరము నాకన్నులఁ గట్టినట్టుండును.

ఆర్మేద:— సోదరీ! నీకాభలుని కలవరమేల? శార్దూలములున్న త్రావు సారంగముచేరునా?

మేరియ:— సోదరా! నన్నువాఁడానాఁడు పలికిన పరిభవము మఱచెదనన్నను మఱపుదట్టదు.

ఆర్మేద:— చెల్లెలా! గతస్య శోచనా నాస్తి యనునది యెఱుఁగవే? దుఃఖమనాఁ డనుభవించిన కారణంబున సుఖము తుదఁ ఫలించె. కర్తవ్య కార్యంబు మిక్కుటముగనున్నది. గాయములఁ గుందువా రనేకు లిపుడు వత్తురు.

(భటులొకని నెత్తికొని వైద్యశాలలోనికి వత్తురు)

భటులారా! ఆ మంచముపై దింపుఁడి. (భటులు మంచముపైఁబరుండఁబెట్టి నిష్క్రమింతురు. ఆర్మేద చన్నీరు మొగముపైఁజల్లి గాయములు చూచుచుండును.)

డాగ్డియాః— నీరు నీరు (అని కలవరించును.)

ఆర్మేదా:— (వానినోటనీరువోసి గాయములకుఁ జికిత్సచేయును)

మేరియః— (వానింజూచి కొంతమనుగులు వెనుకకుంబోయి) అన్నా! వీఁడా యవాచ్యుఁడు కాఁడా? చక్కఁగఁజూడుము.

ఆర్మేద:— చెల్లెలా! వీఁడెవఁడైననేమి? భీతిపడకు. వీనికి సంత్యావస్థ చెంతనున్నయది (మంచమువేయుచుండ డాగ్డియాగో నీరు నీరని యఱచును) మేరియా! నీరందిమ్ము. (మేరియ నీరిచ్చును. ఆర్మేదా త్రావును.)

డియాగో:- (దియాగోలేచి ఆర్మేదానుజూచి తలవంచి మరల తలయెత్తి) సోదరా! ఆర్మేదా! నేనెవఁడని నీవీ యుపచారమ్ములు సేయుచున్నావు? (హా నీరు. నీరుత్రావి) నీకుంబొ తల్లడమై బాధించిన పాపినినేనుగానా? దప్పి దప్పి నీరు నీరు (ఆర్మేదా నీరుత్రావించును మరల కన్నులుతెఱచి) సోదరా! నే నీచేతఁదెచ్చికొనిన ఫలమీచేత ననుభవించుచున్నాఁడను. చనుచేఁతలెన్నియో నీకొనరించితి హా జలము జలము నోరెండుచున్నది. (ఆర్మేదా సారాయి నీరిచ్చును) దప్పియాఱెను. సోదరా! ఏల నాకీమందులు? నాప్రాణము గడియలపై నిలిచినది. శరములు గుంజుచున్నయవి. నీకు నేనొనరించిన యపచారాగ్ని నామనంబు దహించుచున్నయది. మరల నీయుపచారమను చిదుగుఁ జేర్చి దానిం బేర్చుకు? హా! నాకతిపిలేదు నీరిమ్ము (ఆర్మేదా నీరు త్రావించును) సోదరా! వైశమ్మై లేఖన సామగ్రిఁదెప్పింపుము.

ఆల్మేడా:—(మేరియానుజూచి) చెల్లెలా! లేఖనసామగ్రి తెచ్చెదవా?

మేరియా:- మంచిది (సామగ్రి తెచ్చియిచ్చును.)

డియాగో:- ఆల్మేడా! నేఁ జెప్పినరీతి వ్రాయుము.

ఆల్మేడా:-- సోదరా! వ్రాసెదను.

డియాగో:- సూరత్తు ధనభాండాగారాధికారులైన హేమచంద్ ప్రేమచంద్ గారికి. డా॥ డియాగో చేయువందనంబులు. మిత్రులారా! నేను మరణావస్థలో నున్నాఁడను గాన నీమరణశాసనము వ్రాయించినాను. మీవద్దనుండెడి నాసర్వస్వము గోవాయధికారులైన యార్చిబిషప్ గారికి నివ్వవలెను. పీడ్రో డియాజ్ చనిపోయెను కాన వానిధనము నాకుఁ జేరినది. దీనిని విక్రయించి యాధనమునుండి సేవకులవేతనములిచ్చి యందులో నైదువేల రూపాయలు నాసోదరసమానుఁడైన యాల్మేడా గారికిఁ బంపుఁడి. ఈశాసనము నేసంపూర్ణమయిన తెలివితోనుండినపుడు వ్రాయించినాఁడను.

డి. డియాగో డిఫోర్‌శికా.

సోదరా! ఈలేఖను సూరత్తువారికిఁ జేర్చుభారము నీయది. మిత్రమా! నీరిమ్ము! (ఆల్మేడా నీరుద్రావించును) సోదరా! ప్రాణానిలము కంఠగతమైనది. మఱియొక నీయనుగ్రహమునకై జీవము బిగఁబట్టినాఁడను.

ఆల్మేడా:-- సోదరా! అదియేమి సెలవిమ్ము?

డియాగో:- సోదరా! మహోగ్రహానమందు మరుఁడు పాపకుఁడై దహింప నీసోదరినిఁ బెద్దబాధలఁ బెట్టితి. ఆ సుగుణరత్నఖని నన్నుఁగని నిను మన్నించితినని నుడివినచో నేఁ బడుబాధ లన్నియును మఱచి సుఖముగఁ బ్రాణంబులు వదలెద.

ఆల్మేడా:— సోదరా! చింతింపకుము, (మేరియాయని పిలుచును మేరీ దూరమునుండి వచ్చును మేరిం జూచి) చెల్లెలా! ఇటుగనుము. అయ్యో! ఈపాపి నీకుఁ దానొనరించిన పాతకంబునకుఁ బరితపించుచుఁ దప్పుమన్నించితినని నీవు నుడువునంతకుఁ బ్రాణంబులు విడవక బాధ పడుచుండెదనని పలుకుచున్నవాఁడు! క్షమాగుణము నీయాభరణమని నేనమ్మి నినుబిలిచితిని తప్పు మనుజనైజము, క్షమ దైవసహజము.

మేరియా:--(ఇంచుక యాలోచించి జాలి నభినయించి) సోదరా! డియాగో! తలయెత్తుము! పశ్చాత్తాపము మానసపరిశుద్ధికిఁ గారణము, మనోనైర్మల్యము దైవసన్నిధానము, (అనుచు డియాగో కేలందు) అన్నా! నిను మన్నించితి. భీతివలదు.

డియాగో:--ఇఁక సుఖముగఁ బ్రాణమ్ములు విడిచెద. ఆల్మేడా! ఒకగడియ యిచ్చట నిశ్శబ్దముగనుండునటు లొనర్చెదవా?

ఆల్మేడా:—మంచిది అందఱు వెళ్లెదము. ఆ దురిత విదూరుని దైవమును ప్రార్థించుచుఁ బ్రాణంబులు వదలుము (వాకిలిమూయుదురు.)

సీ. రహితగుణత్రయమను రజ్జువుచేఁగట్టి
మానవపశువుల మనుచు నెవఁడు
అంగనాసంగంబు నమరిచి సంసార
సాగరంబునఁ దేల్చి సత్తుఁ జెవఁడు
[illegible]
కర్మలోలుఁ జేసి కాంచు నెవఁడు
స్వస్వరూపస్మృతి స్మారవిహీనులఁ
జేయుచు మాయలోఁ జేర్చు నెవఁడు
ఆ. వె. స్వామిభృత్యభేద సంబంధమునుఁ గూర్చి
షడ్గుణాదికలుష సమితిఁ జేర్చి
అప్రమత్తయోగ మను విద్య తుదకిచ్చి
మోక్షమొసఁగు దైవమునకు నతులు.

(నిష్క్రమము)

తృతీయ రంగము.

డాయిల్ మిర్జా - ఇబ్రహింలోడి - ఖాన్ ఖాన్ - అస్మాన్ బేగు.

మిర్జా:— సేనాధిపతులారా! ఈయూరి సైతము జయము మనకు మేఘపుష్పమగునని తోఁచెడు. చాందుబీ పారవదలిన పాము మాడ్కి రోజుచు మనపై విషము గ్రక్కుచున్నదని చారులచే వింటిని. రణరంగమున నాయమ సాహస మసదృశముగదా!

సీ. నడిరేయి నడఁగుచుఁ బుడమి సురంగము
బడఁ జేసిచూడ నక్కడ నెయుండు
కడిమిని నడరుచుఁ బిడుగులబలె సేన
పడఁజూడ వానినిఁ బడలఁ జేయు
యిడుమలఁబడి కడువడిఁ గోటపైఁ బడఁ
బడఁ ద్రోయు నెల్లరఁ బొడవడంగ
ఉడివోక కుడియెడ మెడ తెగ కడరిన
బెడఁ జూచు భటులకు జడిమ మూడ
తే. గీ. అరులప్రాణానిలము ద్రావు నహి యనంగ
వైరవహ్నినిఁ జల్లార్చు వారియనఁగ
శత్రురూపంబుఁ దుదిమాపు శక్తియనఁగ
కలన నెల్లెడఁ గనిపించు గాంత యసదె?

సేనానులారా! ఈయూరి నవాలోచితంబుగ నెద్దియుం జేయనోప. ఈ విషయంబున మీ యభిప్రాయంబు వినఁగోరెద.

ఇ॥లోడి:— మహాప్రభూ! మనము యుద్ధప్రసక్తిమాని కోటను ముట్టడించి లోనికేవస్తువు నందనటులొనరింతము. దినక్రమమున లోసేన నన్నగిల్లినం బట్టణము మావశమగు.

ఖా॥ఖా:— మహాప్రభూ! అనేకయుద్ధములలో నారితేరిన యిబ్రహీం లోడీగారి యాలోచన యధికానుభవ జనితఫలంబని నే నెన్నెద.

ఆస్మ॥:— మహాప్రభూ! వీరి యాలోచన ననుసరింతుమేని మన కాయుఃపుండుననంతలో ఫలముబ్బునని నాకుందోఁపదు. చాందుబీ సామాన్యురాలుగాదు. ఆహారవస్తువు లెన్నిదినంబులకైన నొప్పునటుఁజేర్చియుంచును. అంతకాలమిచట నింతసేనతో మేముండినఁజాలు మనకగునుగాని వారికిఁగాదు. అట్టికష్టములకు గురిగాక యేనష్టము రానీక రాజ్యము సాధించుట యుక్తమని నాతాత్పర్యము.

మిర్జా:— ఆస్మక్‌బేగు! నీవు మాటలతో మూటలుగట్టఁ జూచుచున్నావే! ఎంతపిచ్చివాఁడవు! నీ పలుకునంత సులభకార్యంబా యిది?

సీ. ఆకటి కడరు పంచాస్యసంతతిగాని
సమద సారంగ సంచయముగాదు
ఆజ్యాహుతిని రోజు హవనాగ్నియదిగాని
చంద్రికోద్భవమగు చలువకాదు
బొబ్బలఁబెంపారు బెబ్బులులవిగాని
తెంపఱు మేఁకల గుంపుగాదు
అంత్యకాలాభ్రనాదార్భటి యగుఁగాని
నారుల మృదువచనమ్ముగాదు

గీ. అమితపటు విక్రమాన్వితు లరులుగాని
గాలములువేయ నాశించు మీలుగాదు
గాలిమాటల మూటలు గట్టనగునె?
మేల యీ రిక్తమాటలు? చాలు వలదు.

ఆస్మక్‌బే:— మహాప్రభూ! నా యాలోచన వింటిరేని నా పలికినంతటికంటెను సులభమున నిప్పని నే నొనరింతును.

మిర్జా.— అదియెటుల?

ఆస్మక్‌బే:— భేదోపాయమున.

మిర్జా:— అదిసాధ్యమా?

ఆస్మక్‌బే:— ద్రవ్యమునకు నెద్ది యసాధ్యము?

మిర్జా:— ఎటుల నీ వీకార్యంబొనరింతువు?

ఆస్మక్‌బే:— మహాప్రభూ! హమ్మిదఖాక్ అను బీజాపూరు సేనాధిపతి వాఁడు నా బాల్యమిత్రుఁడు. ముప్పదిపల్లెలు మూఁడులక్షలదీనారములును వానికివ్వ నమ్మలింతురేని మీకార్య సాఫల్యమునకు నేను బూటగ నుండుదును.

మిర్జా:— (ఆశ్చర్యపడుచు) అస్మక్‌బేగు! నీపలికినటుల కార్యమైన ముప్పదివపల్లెలుగాదు. అరువది పల్లెలిచ్చెదను. మూఁడులక్షల దీనారములుగాదు. ఆఱులక్షలిచ్చెదను.

ఖాన్‌ఖాన్:-మహాప్రభూ! శూరులమై జన్మించి యొకనారిని జయింపలేక ద్రోహమొనరించిరను కళంకము కలకాలము మనలఁగలంచుచుండును.

చం. సరభటకోటి జీవనపుఁబాలిటి మృత్యువు పాదుషాభటో
త్కరమని వన్నె వాసియునుగాంచిన మేమిపు డిట్టిద్రోహముల్
సరియని యొక్కనాతిపయి సల్పఁగఁబూనుదుమయ్య? పాదుషా
దొర మము మెచ్చునే? యశము దూషితకృత్యము దెచ్చునే యిఁకన్?

ఇది నామన మొప్పనిపని.

ఇబ్రాహీం:-(ఖాన్‌ఖాన్‌నుజూచి) మిత్రమా! ఏమి మాటలాడెదవు? భేదోపాయము రాజనీతికి దూరమగునే? ఆతంత్రము జక్కఁగఁబచరించికదా మనమనేకయుద్ధములలో వైరులను సాధించితిమి? ఇఁక నిది యబలతో యుద్ధముగదా నీసందేహము?

తే. గీ. అబలగాదది ప్రబలుర యాయువనెడి
యశనమే భక్షణమ్ముగ నధికపుష్టి
నంది స్త్రీశక్తియని భువి నవతరించు
కాళరాత్రియ సందియమేల? నీకు.

మిర్జా:— (ఖాన్‌ఖాన్‌నుజూచి) సేనానీ! మన యిబ్రాహీంలోడి అస్మక్‌బేగు మాటలయందే దోషములేదు. శత్రువుల నే తంత్రముననైన సాధింపనగు (అస్మక్‌బేగునుజూచి) అస్మక్‌బేగు! ఏదీ నీమిత్రుఁడు? వానినిఁ బిలిచికొని వచ్చెదవా?

అస్మక్:— మహాప్రభూ! చిత్తము. (అనుచుఁబోయి హమ్మీదుఖానును బిలిచికొని ప్రవేశించును.)

హమ్మీదు:-(మిర్జానుజూచి) మహాప్రభూ! వందనమ్ములు.

మిర్జా:— సేనానీ! అస్మక్‌బేగు నిన్నుగుఱించి మాకుసమస్తము దెలిపినాఁడు మాకార్య సాఫల్యం బయ్యెనేని నీకోరినంతకంటెను హెచ్చుబహుమతి నీకగుననుటకు సందియములేదు.

హమ్మీదు:- మహాప్రభూ! కార్యసాఫల్యంబు మీకరగతంబని తెలియుఁడు.

మిర్జా:— సేనానీ! నీవేరీతి నిప్పని నొనరింప యత్నించెదవు?

హమ్మీదు:- మహాప్రభూ! రేపు ప్రాతఃకాలంబున మీరొక రాయబారిని చాందుబీ సభకుఁ బంపవలయును. సేనాసమూహమంతయుఁ దమతమయాయుధములను బాదుషాగారికి నప్పగించినచో నెవరిప్రాణంబునకేయపాయంబు రానటులఁజూచి యహమన్నగరును సామంతరాజధానిగ నొనరించి నెమ్మదిఁగలిగించి పోయెదమని మీరొకజాబు వ్రాయవలెను. మీసేన యంతయుఁ గోటవాకిలివద్దఁ గాచియుండవలెను. గుండెగిరినచప్పుడుకాఁగా వాకిలి తెఱవంబడును. వెంటనే మీసేన లోపలం బ్రవేశింపవలయును. లోపల నేఁ జేయఁదగిన కార్యంబంతయు నొనరించియుండెద.

మిర్జా:— హమ్మదుఖాన్! నీమాటలు విశ్వసించి నీవుచించినభంగిఁ జేయించెద. జాగరూకుఁడవై నీయత్నంబున నీవుండుము. నీకిదు బహుమానంబుఁ గార్యానంతరం బియ్యఁగుదును.

హమ్మదు:—మహాప్రభూ! కార్యంబెట్టులైన సాధించెద. ఇపుడుపోయివచ్చెద. వందనంబులిడెద.

(నిష్క్రమించును.)

అస్మక్ దే:—(హమ్మదువెంబడనంటి) మిత్రమా! నేఁగోరిన కోరిక సఫలంబుచేయునది నినుఁగూడిన భారము.

హమ్మదు:—మిత్రమా! సమయము సమకూడినపిదప కార్యంబు నెరవేర్చికొను భారము నీయది.

అస్మక్ దే:—అట్టిసమయముఁ దటస్థింపఁ జేయునది నీభారము.

హమ్మదు:—మంచిది మిత్రమా! నేఁబోయివచ్చెద. నీవుసెలవిమ్ము.

(నిష్క్రమించును.)

ఖాన్ ఖాన్:—ఇట్టిద్రోహులుండిన రాజ్యమునందెట్టి యిక్కట్టులకు నెగ్గుంతయునుండదు. ఇట్టివారి ముఖావలోకనము చేయరాదు.

మిర్జా:— నీమాటల కేమి? రాజ్యము సాధించుటకిది యువ్యూహమనుటకు సందియంబు లేదు. రేపు రాయబారినిఁ బంపుటకుఁ దినశయోగ్యా లోనరించవలయును. అటులనే జాబువ్రాయించవలెను. ఇపుడు వెళ్లెదము.

(నిష్క్రమింతురు.)

తృతీయరంగము.

సుల్తానాచాందుబీ - జోరియా - అబిస్సుఖాన్ - హమ్మదుఖాన్,

రాయబారి.

సుల్తానా:—ఉ. కీడగుకాలమయ్యె! కలిగెన్మనకున్, సఖులార! విక్రమం
బూడెను వీరశూరులగు యోధులయందు, సమస్త సేనయున్
వాడె ఏనక్రమంబుగను వర్తకులెల్లరు వీడి రీపురం
బాడఁగనేమి? నామదికి నంతయుఁ జేద్వాడినట్టు తోఁచెడిన్.

(చింతనభినయించి) సేనానులారా! అదియేమి కతమునవోగాని నిన్నటిరేయినుండి నా మానసము శోకానలజ్వాలలచే శోషించుచున్నది. నాప్రియజనులను జూచినప్పుడెల్లను నేఁడా శోకంబాజ్యాహుతి ప్రవర్ధమాన దహనాకృతిని వర్ధిల్లుచున్నయది. నాపోషణ ప్రేమణోప లాలనములఁ బెద్దఁబెఱిగినజనులంజూచి యకటా! తల్లి లేనిపిల్లలగుదురే వీరని చింతిల్లు చున్నదానను. యుద్ధమనిన రెండుభుజములు వ్రాల్గుచున్న నేను రణభీరువనైతిని. పుత్ర వియోగమున దుఃఖించుతల్లి మాడ్కిఁగళవళ మొందుచున్నాను. హా! హా! నేఁబట్టిన పట్టికిఁబట్టము నిలుచునో? పరరాజుల పాలగునో?

ఉ. పుట్టినయింటి కీపమిటు పోయెడి కాలము సంభవించె నీ
పట్టికి రాజ్యపట్ట మెటు పట్టుగ నిల్చునొ? యక్కటక్కటా!
కట్టడిదైవ మీగతిని గన్నరఁగూర్చెను క్రూరశత్రువుల్
చెట్టుకు గుట్టకున్గెలచి చేష్టుడఁజేయుదు రేమొ యోసినన్?

జోతియా:--తల్లీ! యుద్ధయత్నంబునం జేసి నిదురలేక శరీరాయాసంబు మితిమీఱి నీరీతిఁ బల్లవిల్లెన దని నాకుఁదోఁచెడి. కొంత విశ్రమించుకొనిన బాగుగనుండును.

కం. మతిచెడును నిదురచెడినన్
ధృతివీడును భీతిమూఁడు ధీరున్కైనన్
జతురతఁజను వినుమా నీ
సుతమాటలు నిద్రఁబొమ్మ సుఖమొనఁగూడున్.

అబీస్సు:—మాతా! అసమాన శౌర్యవిక్రమవంతులై మాబోటివారిందఱు నీపుత్రులుండ నీరీతి దుఃఖబాష్పపూరితాస్యవై శోకింపఁదగునా? శోకము సుఖముచుఱచు, తేజంబునడఁచు, బుద్ధిఁబోకార్చును పెద్దలవాక్యము వినవా?

హమ్మదు:—ఎన్నఁడును వినిరాలుంగని ఖిన్నత నేఁడేల మీకుసంభవించెను? మనసేన స్వల్పముగ నున్నదనియా? సేన స్వల్పమైనను శూరత్వము సన్నగిల్లెనా?

మ. రిపుసేనాంబుధి కుంభజోద్భవులు వైరిప్రాణ కాలాంతకుల్
విపులారాతి వనాటవీశిఖులు విద్వేషాంధ కారారుణుల్
విపరీతారి ఘనాళిమారుతులు గర్వీభూత ప్రత్యర్థి భూ
మిప సర్పాళిఖగేశ్వరుల్ దెలియవా మీయోధులి ధారణిన్?

తల్లీ! మీయోధుల పరాక్రమంబు నీవెఱుంగవా? ఎఱిఁగియు నేలచింతించెదవు? బీజాపూరునుండి మనకేసాహాయ్యము రాదనియా?

క. అరివహ్ని పురినిఁ గాల్పను
సరసన్ గదియంగ దాని సరకుఁగొనక ని
ద్దురపట్టునె? విక్రమ కం
ధరవారినిఁగార్చి యార్చి తనియక యున్నన్.

శూరత్వము ప్రాధాన్యముగాని సహాయసంపద ముఖ్యతగాదు. దానికిం జింతింపవలదు. కార్యఘటంబులు దరినుండుతఱి ద్వారదంబులుపడించి చెలరేఁగుచుండును.

చాందబీబీ:--పుత్రులారా! మీప్రోత్సాహపు మాటలు వినిముదమందితినైనను నేనిప్పటి స్థితి గనుఁడు జక్కఁగ నాలోచించి యుద్ధంబు హితంబుగాదని తలంచితి.

(భటుని ప్రవేశము).

భటుడు:—(వందనంబులిడి) తల్లీ! పాదుషాగారినుండి రాయబారియొకఁడువచ్చి తమదర్శనంబుఁ గోరుచున్నవాఁడు.

చాందుబీ:-- ఏమీ! పాదుషా కొమారునుండి రాయబారివచ్చినాఁడా? సంతోషము (అబిస్సీఖానునిఁ జూచి) అబిస్సు! నీవువెళ్ళి రాయబారినిచ్చటికింబంపి దక్షిణపుదిక్కునఁ గోటపై ఫిరంగులు నెక్కించు పనిముగింపుము. రాయబారి సంధికి వచ్చియుండిన సంతటికి మేలగు.

అబిస్సు:— (నమస్కరించి) తమయానతి శిరసావహించి చేసెద.

(నిష్క్రమించును).

[రాయబారి ప్రవేశము]

రాయబారి:-(చాందబీకి నమస్కరించును)

చాందుబీ.-- రాయబారి గారూ? కూర్చుండుఁడు. మీయేలికకు క్షేమమా?

రాయబారి:-తల్లీ! పెద్దల యమోఘాశీర్వాదఫలంబున మారాజునకును నతని పోష్యవర్గమునకును క్షేమమా?

చాందుబీ:-- రాయబారి! ఇపుడు నీరాకకుఁ గతంబేమి?

రాయబారి:-మాతా! మాప్రభువు మీకందించుమనుటుల యీజాబునిచ్చినాఁడు. (జాబందించును).

చాందుబీ:-- [చాందబీయందికొని జోరియాచేతికిచ్చి] ఏదీ? ఈజాబుజదువుము.

జోరియా:—[జాబువిచ్చిచదువును].

" ఘనతఁ జెందిన సుల్తానా చాందుబీ గారికి "

ఢిల్లీపాదుషా కుమారశేఖరులయిన డానియల్ మిర్జా, మూరాదుగారు చేయువరులు ఇది వఱకు మామీ యుభయ రాజ్యముల మేలునకు మున్నుమనచే నొనరింపంబడిన యొడం బడికలకు వ్యతిరిక్తముగ మీసామంత రాజులు నడచుకొన్నందున మరల నీయుద్ధ ప్రసక్తి కలిగెనని మీకిదివఱకే తెలిపినారముగదా? అట్టి కట్టుబాటులను ధిక్కరించితిరేయని మాభటులు నీపురంబుఁజేరి మీకోటపైఁబడి మదాంధీభూతదుష్టాశయులైన మీభటులను సంహరించి మీరాజ్యలక్ష్మినిఁ జూఱఁగొన యత్నించుచున్నవారు. ఈయుద్యమంబున విఫల మనోరథులమైతిమేని సంవత్సరములకొలఁది గోటనుముట్టడించి మీకేవిధమైన యాహార వస్తువులుఁ జేరనీక లోపలనే మీరెల్లరు సమయులాగొనరింప నిర్ధరించినారు. ఈనిర్ధా రణంబునకు ఘనతకెక్కిన పాదుషాగారు సమ్మతించి లక్షసేన నుపబలముగఁ బంప నున్నారు. ఇంతటి సాహాయ్యసంపద మాకున్నను దరిదండ్రులులేక యనన్యగతికుఁడగు నొకబాలునిపైజాలిచే భూతదయా సమేతలగు మీరిన్నికష్టంబులు పడుచున్నవారేయని కరుణించి యీజాబు వ్రాయించినారము సర్వతోముఖంబగు లోకానుభవజ్ఞానంబుగల మీరిందుల తాత్పర్యంబుఁ జక్కఁగనాలోచించి మీయాయుధములన్నియును మావశపఱచి మాపాదుషాగారికి లోఁబడిన సామంతరాజ్యముగ మీదేశంబు సేయ నొడంబడితిరేని యిపుడే మీబాలుని రాజుగ మేమంగీకరించి యుద్ధయత్నంబుమాని మాపురిఁ జేరుదుము అదికాదంటిరేని నీయుద్ధంబున సంభవించు మారణకృత్యంబునకు, భూలోకదైవమైన పాదుషాగారికినిఁ బరలోకదైవమునకును మీరేయుత్తరవాదులై యుండుదురనుటసత్యము. ఇందులకు బదులుగోరు

డానియల్ మిర్జా, మూరాదు.

చాందుబీ:—(ఇంచుక చింతించి) హా కష్టము! (హమ్మీరుదుఖానునుం జూచి) వింటివే సేనానీ! ఈజాబు నందలి యుదంతము మిర్జాగారు వ్రాసిన దంతయు మనకు హితమ్మేయని నాకుందోంచెడు. (మరలనించుక యాలోచించి) సేనాధిపతీ! ఎంతదూరమాలోచించినను వారువ్రాయించిన హితమే సర్వహితమ్మని నాకుందోంచెడు.

హమ్మీరుడు:—(కినుకతో) ఈ హితమ్ము నాకహితమ్ము.

కం. వెడమాటలాడ నీభటుం
డోడంబడునే! వలదు సంధి; యుద్ధము నాకున్
దోడవుగనుండును జయమును
బడసెద రిపుసేన నడంచి ప్రజలు నుతింపన్.

నాకు యుద్ధమే సమ్మతము.

చాందుబీ:—(రాయబారింజూచి) అయ్యా! మీరిపుడు వెళ్ళుడు. రేపటిదినంబున మీరాజుగారి జాబునకు బదులు బంపెద.

రాయభారి:— చిత్తము (వందనంబులిడి నిష్క్రమించును)

చాందుబీ:— (హమ్మీరుదునుజూచి) సేనానీ!

ఉ. నెమ్మదిఁ జక్కఁగాఁ దలఁచి నీవు వచింపుము మిత్రమా? సమ
స్తమ్ము నెఱింగినట్టి భుజసత్త్వుఁడవీవు నిజమ్ము నీభటుల్
బమ్మెరపోరు పోరునను వాస్తవమిద్దియు నైన సంధి తే
మమ్మని నాకుఁదోఁచెడిఁ గుమారుహితమ్మెదఁ బూని చూచినన్.

మిత్రమా! ఇప్పటికి మన యాయుధములన్నియును బరరాజువశపఱచుట హితమని నాకుందోంచెడి. ఆరీతిని బదులు జాబువ్రాయించెద.

హమ్మీరుడు:—శా. ఏమీ? యెంతటిమాటలాడితివి? తల్లీ? సత్త్వసంపన్నతన్
భూమిన్ ఖ్యాతినిఁ గాంచినట్టి భటుల న్మాభరి ప్రతాపాఢ్యులన్
భామాసంఘముఁబోలెఁ జూడనగునే? ప్రాణంబుకంటె న్గడున్
నేమంబూనుచుఁ జూచు నాయుధతతిన్ నేల్పాలు గావింతునే?

ఇదిరొయొప్పనిపని (అని యటులిటులఁజూచి) వెలుపట చాలగద్దలమగుచున్నది. అదియేమో చూచివచ్చెద.

(నిష్క్రమించును)

చాందుబీ:— (జోరియామఁజూచి) జోరియా! ఈసేనానిచర్య విచిత్రముగనున్నయది. వీఁడేమాకు మృత్యువగునని తోఁచెడి.

(వెలుపట గట్టిగ ఛీల వేసిన శబ్దము వినఁబడును పిమ్మట గుండెగిరిన శబ్దమువచ్చును వెంటనే దీన్ దీన్ యని సేనలోనఁ బ్రవేశించును)

(సేన లోఁ బ్రవేశించి) ఏదీ! యాచాండాలి చాందుబీ? తుంటలు తుంటలుగ నఱికెదము.

ఆయుధముల నాయూవుండనప్పుడు నేలనిడుఁడని యేలాగు గూసెను? (అనుచుఁ దాండు బీని సమీపించి హమ్మీదు బాకుచేఁ బొడుచును)

జోరియా:- ఓరీ! చండాలులారా? నాతల్లినిఁ జంపఁబ్రయత్నించెదరా? అనుచుఁ దనబాకుఁదీసి హమ్మీదుఖాన్‌ను నెదపైఁ బొడువ వాఁడు హాయని నేలపైఁబడెను. అక్కాలంబున వెనుకనుండి యాస్మాన్‌బేగు ప్రవేశించి జోరియానెత్తికొనిపోవును. పాదుషాసేనయు నాబీసీనియన్ సేనయు గృహములు కొల్లగొట్టఁబోవుదురు.

(అబిస్‌ఖాన్ సేనలోఁ బ్రవేశము)

అబిస్సు:— ఏమియిది! ఇంతటిలోనింత యల్లకల్లోలమైనది సుల్తానాచాంద్‌బీ యేది? నా జోరియా కానరాదేల?

(అబిస్సుఖాన్ సేవకుఁడు ప్రవేశించి)

సేవకుఁడు:—తండ్రీ! జోరియా నెవఁడో యెత్తికొని పోవుచున్నవాఁడు.

అబిస్సు:— ఏమీ! జోరియా నెత్తికొని పోవుచున్నవాఁడా? ఎవఁడువాఁడు? పద చూపుము? (నిష్క్రమించి జోరియా నెత్తికొనిపోవుచున్న యాస్మాన్‌బేగునుబట్టి పొడువ వాఁడు నేలపైఁబడును)

జోరియ:—[అబిస్సుఖానునిం జేరి కన్నీరు గార్చుచు] ప్రాణకాంతా! నన్నిక లుచ్చుని బారినుండి రక్షించితివేని పూర్వజన్మమున నేనెన్ని పాతకంబు లొనరించితినో తెలియదు?

అబిస్సు:— [జోరియా కన్నీరుఁ దుడిచి అస్మాన్‌బేగునుఁ జూచి కదలిచ్చి]
ఓరీ! నీవెవఁడవు శార్దూలంబున్న పొదలో సారంగము చొచ్చినరీతి నేల యిచటికి వచ్చితివి?

అస్మాన్‌బే:—అబీసు! నేనస్మాన్‌బేగును నా ప్రాణములు పోవుపోటు పొడిచితివి. నాయొనరించిన ద్రోహఫలం బిప్పుడే ననుభవించెద. దుష్టప్రవర్తనము ప్రాణనష్టమునువది సిద్ధాంతంబయ్యె. అకారణవైరంబు నీపై సాధించితి. ఈతరుణిని నీసతీమణినిఁ గన్నహింసలఁ బెట్టితి. అదియుఁగాక నేసిలితననేల? తనయునిబలె ననుఁ బెంచిన తల్లిసమానుగాలిని జంపంబూనితి నానుండి యహమ్మదునగరు, బీజాపూరులను రెండు రాజ్యములు చెడెను.

జోరియా:—ఏమీ? వీఁడా ఖలుఁ డాస్మాన్‌బేగా? నన్ను నాఁడా యవస్థలం బెట్టిన యవాచ్యుండా?
[అనుచు దూరముజరుగును]

అస్మాన్‌బే:—సతీమణీ! ఆపాపాత్ముఁడనే నేను. ఇప్పుడు నిన్నుం బట్టియాడ్చికొనివచ్చిన దుశ్చరితుండనే నేను.

అబిస్సు:— ఓరీద్రోహీ! నీవు లోపలకెటు ప్రవేశించితివి?

అస్మాన్‌బే:—మీ సేనాధిపతియగు హమ్మిదుఖానును లోఁబఱచికొని పాదుషాసుతుని వద్దకుంగొనిచని వానికి ద్రవ్యాశఁ గల్పించి యొకవిధమైన చవ్వాదు లోనుండి వచ్చినతోడన గోటవాకిలి తెఱచునటు లేర్పాటొనరించితి నేఁడా వాకిలి, గుండుశబ్దము వెంటనే తెఱవంబడెను. పాదుషా సేనంగూడి లోపలికిం బ్రవేశించి జోరియానెత్తికొని పోవుచుంటిని. ఇకమాటలాడనాకుఁ ద్రాణలేదు [అనుచు మూరకుందును]

అబిస్సు:— [జోరియానుఁ జూచి] కాంతా! అంతయు మోసమాయెను నేనతిత్వరంబోయి యెదిరియొటు లఁబోనీ యాహమ్మిదుఖాన్‌నుబట్టి చంపెద.

జోరియా:—~~నాథా! అక్కా~~ర్యం బేనప్పుడే యొనరించినదానను.

అబిస్సు:— ఏలాగున?

జోరియా:—ఆద్రోహి నాతల్లి సుల్తానాచాందుబీని చాకునఁబొడిచెను. దానింజూడనోపక యప్పుడే నే నీ బాకునవానిం బొడిచితి. ఆయమునకుం దవిలి నేలం బడి వాఁడు ప్రాణంబులు విడిచె.

అబీసు:—[విస్మయవ్యసనంబు లభినయించుచు] సతీమణీ! ఆద్రోహి నీచేఁ జంపబడె ననువార్తవిని సంతసించితి. హా హా! మనతల్లి చాందుబీగతి యేమయినదో యని విచారపడుచున్నాఁడను.

జోరియా:—నాకును నద్దియు విచారంబు. ఈపాపిసరప నిలువంబడను వీనిందొలంగి మనతల్లివద్దకుం బోవము.

(నిష్క్రమింతురు.)

ఆ ఱ వ రం గ ము.

అహమ్మన్నగరు.

సుల్తానాచాందుబి మంచముమీద పరుండి యుండును.

అబీసుఖాఁ - జోరియా - బహదూరు - ఆల్మేడ.

అబీసు:—[చాందుబీనిఁజూచి] మాతా! మాటాడవేల? నాయొనర్చిన తప్పేమి? ఏల యీకోపము? పరరాజభటులుక్కుమీఱి లగ్గలకెక్కి వచ్చుచున్నవారు వారిని నీకరవాలమ్మునఁ ద్రుంచక యీరీతి యుపేక్ష చేసెదవేల?

సీ. కరినారివితతికిఁ గంఠపాశముగదా
గణుతింప నీచేతి ఖడ్గలతిక?
కుహకశత్రువ్రాత కటానాగ్ని యగుఁగదా
తల్లిరో నీదుప్రతాపవహ్ని
ప్రతిపక్షపర్వతా పాతవజ్రముగదా
అమ్మ నీ శరనికరమ్ము గాంచ
ప్రత్యర్థిలోకావ మృత్యువయ్యెనుగదా
జనని! నీయెుష భాషణముభువిని

గీ. ఇట్టిధీరవునీవయి యిపుడు కలను
కెక్కివచ్చెడి వైరుల యుక్కడింప
కిట్టుల శయనమ్ముఁ జేరితివేల? మాత!
నన్నుఁగృపఁగని పలుకవే కన్నతల్లి?

తల్లీ! నీవిటుకానమ్ము వహించినచో వీపోవ్యవర్గమునంజేరిన భటవమిత మూలము తెగిన మహీజముఁబోలె నేలఁబడదా? మాతా! నీయావసాన్నిధ్యము లేనికతంబున నెల్లరు సరస్వతి లేని సుఖములరీతి కీర్తిహీనులు గాకయున్నవారు. ఇనదీప్తి లేనిదినము ఘనతకెక్కునా? తల్లీ! ప్రాగవే వావరింపఁబడిన దీపకళికల్లుబలె వాస్త్రిశానికాంతిపిడి వగల్పఁ బొగలుచు నేమిసేయుట జేతులాడక నీసేవకులు నీయాజ్ఞారూపకమగు భ్రూసంజ్ఞకై నెదురుచూచుచు నిలిచియున్నవారు. వారిపై నేలదయరాదు?

జోరియా:—[చాందుబీనిఁజూచి] అమ్మ! నీముద్దులబిడ్డను జోరియానునే సన్నిధికివచ్చినిను సేవింప నిలిచిన నాకును ఏమిసేయుటనానతిచ్చెదవు? (ఇంచుకనిలిచి) తల్లీ! మాటాడవేల?

సీ. స్ఫురుచిరసల్లాప సుఖసుధానిధిముంచి
నింపాదిగాఁ గౌఁగిలింపవేమి?

మధురసధురమగు నధరంబు కదలంగ
నింపుగా ననుఁబల్కరింపవేమి!
రాజకీయవిచార యోజనల్సలుపంగ
నంపుతోడుగ నియమింపవేమి!
శంపారుచులమించి కెంపారుకేఁగంటి
పెంపారు చూడ్కులు నుంపవేమి

గీ. తల్లి యిదియెంత చిత్రంబు! తనయవచ్చి
నీదుసన్నిధి వలవంత నిలిచియుండఁ
జేరఁ రాఁబిల్చి యూఱటఁజెప్పవలదె?
మేల యింతటి కోపంబు బాలపైన?

తల్లీ! అలనాఁడా కలుషాత్ముఁడు దుష్టాశయుఁడై పేరోలగంబున నధలాధంబులాడినతఱిఁ గరుణార్ద్రహృదయమున ననుఁగాపాడినకృపాకటాక్షవీక్షణంబులు నేఁడేల యీదీనురాలి నుండి మరల్చితివి? మాతా! రూపసమృద్ధిచే వివేకబుద్ధిచే చిత్తసంశుద్ధిచే జగత్ప్రసిద్ధికెక్కు సుగుణవృద్ధురాలగు నినుబోలు సుగుణఖనిజనని నాకు నెందేనిదొరకునా? తల్లీ! తావసివాలుఁడు నిప్పటివఁటి మొలక. నీసుగుని మాటలలాలింపవేల? అవాలుఁ డేమినేరము నీకొనరించెను? నీమొగమ్ముపై దృష్టిసారించి కన్నీరుగార్చుచు నీచిరునగవునకు వేచియున్నవాఁడు, వానిని సరసకుఁదీసి సరసాలాపములఁ బుజ్జగింపరాదా?

బహదూరు:-(లేచి సరసకుంజని చాందుబీనంటి) అమ్మా!

శా. తల్లీ! మంతులొనర్చి నే నెఱుఁగ నాతప్పేమియుఁగా లేదుగా!
కల్లల్పల్కను తోడిబాలురకు నే కష్టంబులఁ గూర్పనే
చెల్లాటంబులుసల్ప సేవకుల కేచెడ్డేమియుఁ జేయ నీ
యుల్లంబందున నే మెఱింగితివొ? మేలొప్పంగ శిక్షింపవే.

అమ్మా! నీయానతిమీఱి నిమఁగాదని నాయెనరించిన నేరమేమి! మాటలాడవేల! తల్లీ?

కం. తియ్యనిపలుకుల నిటు రా
వయ్యా బహాదూరటంచు నక్కటికముగన్
నెయ్యము నెఱపుచుఁ బిలువవె
చయ్యన నను గౌఁగిలించి చనువు నలుపవే.

(అనుచు చాందుబీపై వ్రాలును)

చాందుబీ:-(మూర్ఛఁదెలిసి మెత్తగ లేచి) బహద్దూరు! ఇటుగూర్చుండుము, నాయనా బహదూరు! కన్నీరుగార్చెదవేల? ఊరడిల్లుము. ఇఁకనీతలిదండ్రులు ఏలేయనివమ్ముము (అలిమ్ఖానుము, జోరియానుజాపుచు) అలీసు (జోరియానుజూచి) అలీసు! జోరియా! [illegible] వింకమీరే జనవీజనకులు. నాకథమాత్రము కాలము తటస్థించెను. హెచ్చుమాటలాడఁజాల. వీనిని నీతపదస్థునిఁజేయు భారము మీయది మిము తేఁగాపాడినందులకుఁ బ్రతిఫలమీ నాపుట్టింటి మొలకను బెంచి పెద్దఁజేయుఁడి. ఈ నాపుట్టింటి [illegible] లొనరింపుఁడి. ఇది నాకోరిక. [illegible] బల్కియుండిన నను క్షమింపుఁడి (అశ్రుబోసుజూచి) [illegible]

నేనేమి చెప్పంగలను? మీరెటులయినఁ బాదుషా సుతునిసరసకుంజని యుద్ధమునిలిపి బహాదూరుకే పట్టంబుగట్టింప సిద్ధమావచ్చుకి ధారవోయుడు. ఈనాకథకు నీవిషయంబున మీరు సాహాయ్యకర్తలని జగత్ప్రసిద్ధిగనుండి (అబీసుఁజూచి) అబీస్సు! సమస్త దేవాలయములందు నీవినము సర్వమనైక బ్రహ్మముగు బ్రహ్మమును నుతించులాగొనరింపుము. ఈ బాలునిఁ బిలిదికొనిపొమ్ము. (పరుండును)

అబీస్సు:— హా హా! విధిమాయ నెవ రెఱుంగనేరరు?

సీ. దీనజనావనదీక్ష నేమిఅదాయె
నీసాధ్వి తరళితరేక్షణమ్ము
మలినాశయుల శిక్ష మఱవఁజాలని
దాయె నీ మానినీమణి నేమబలము
కల్లనైనఁగల్లలు పలుకనేరనిదాయె
నీలోకమాన్య యహీనజిహ్వ
దుష్టా ఖండనఁ దుష్టిఁజెందనిదాయె
నీనాతి సంశుద్ధమానసంబు

గీ. ఇట్టి సుగుణాలవాలకు నిట్టిశౌర్య
నిధికి సంకటమిట్టుల నివ్వటిల్లె
తుచ్ఛమానవునకుఁ జిక్కితెలఁగెసుగము
సింగ మిల నొక్కనక్కకుఁ జిక్కునటుల.

ఆల్మేద:— అబిస్సుఖాన్! గతమునకు వెతఁజెందుట కూరసమ్మతముగాదు ఈవీరమాత హాయిగ నిద్రించినిమ్ము బ్రదికినచో మనభాగ్యము కానిచో దైవయోగ్యము. మనమిచట నిలిచి ధ్వని సేయుచున్నచో రాణిగారి నెమ్మదికి భంగమగును. అందఱు వెలివెడలి యెల్లవారిని రక్షించు దైవమును బ్రార్థింతము.
(అబిస్సు, జోరియా, బహదూరు, ఆల్మేడా కలివచ్చిదేవ బ్రార్థన సేయుదురు)

సీ. శరణోహ మనియెద సర్వలోకాతీత
శరణముగల మహాకరుణానిధికి
ఆచరించెద నతు లఘువిమోచనకర
లోచనామృత శ్రితసేవకునకు
వందనంబిడెద నావందితవందారు
బృందునకును గుణానందునకును
కరములుమోడ్చెదఁ గమనీయగుణగణా
కరునకు ఖలనాశకరుణ కెలమి

గీ. మ్రొక్కులిడెద నెవఁడు ముజ్జగంబులనేలు
నొక్కమేయిని నొక్కయక్కరమున
మూర్తమముగనునిలిచి స్థూలమై వెలివడు
వాని కిల్లుడు పాపహాని కెల్లుడు. (నిష్క్రమము.)

ప్రకటన.

బళ్లారిలో వకీలుగానుండి కీ. శే. కోలాచలం శ్రీనివాసరావుగారిచే రచియింపబడిన యీక్రింద వివరించిన నాటకములన్నియును విక్రయమునకు సిద్ధముగనున్నయవి.

నాటకముల వివరము.

1. రామరాజు చరిత్రము
2. సుల్తానా చాందుబీ
3. శిలాదిత్య
4. ప్రతాపాగ్నరీయము
5. మైసూరు రాజ్యము
6. చంద్రగిరి అభ్యుదయము
7. సుఖమంజరీపరిణయము
8. సునందనీపరిణయము
9. యుపతీవివాహము
10. సీమంతినీ పరిణయము
11. మదాలసానాటకము
12. రుక్మాంగదనాటకము
13. సత్యహరిశ్చంద్రీయము
14. గిరిజాకల్యాణము
15. కాళిదాసనాటకము
16. మానవపిశాచనాటకము
17. మానాపమానము
18. చంద్రహాసనాటకము
19. ప్రహ్లాదచరిత్రము
20. ద్రౌపదీమానసంరక్షణము
21. కీచకవధ
22. శిరోమణినాటకము
23. బభ్రువాహననాటకము
24. శ్రీరామజననము
25. సీతాకల్యాణము
26. పాదుకాపట్టాభిషేకము
27. లంకాదహనము
28. కుశలవనాటకము

ప్రహసనములు.

1. ఆచారమ్మకథ (కన్నడభాషలో) 2. అన్యాయధర్మపురిమహిమ 3. నాచిపాష్టి

ఆంధ్రీకృతాగస్త్య భారతము (పద్యకావ్యము) సభాపర్వముపఱకు

Dramatic History of the world (in English)

వలయువారు ఈక్రింది చిరునామాకు వ్రాయుటలయు.

కె. శత్రుఘ్నరావు,

సివిల్ లైన్సు, బళ్లారి.